# Āśāvādi prakāśarāo – vivēka puneetha nivēditha sāhitya anuśīlana

A Dissertation Submitted to The University of Hyderabad in Partial Fulfilment

of The Degree of

Master Of Philosophy

In

Telugu


Researcher

**TAMMISETTY PRASAD**

(20HTHL10)

**Supervisor**

**PROF. M. GONA NAIK**

**Department Of Telugu**

**School Of Humanities**

**University Of Hyderabad**

**Hyderabad – 500046**

**Telangana, India**


**August - 2022**

# ఆశావాది ప్రకాశరావు – వివేక పునీత నివేదిత సాహిత్య అనుశీలన

(ఎం.ఫిల్. పట్టాకోసం హైదరాబాదు విశ్వవిద్యాలయానికి సమర్పించిన పరిశోధన వ్యాసం)


**పరిశోధన**

**తమ్మిశెట్టి ప్రసాద్**

(20HTHL10)

**పర్యవేక్షకులు**

**ఆచార్య ఎం. గోనా నాయక్**

తెలుగు శాఖ

మానవీయ శాస్త్రాల విభాగం

హైదరాబాదు విశ్వవిద్యాలయం

హైదరాబాదు – 500046

తెలంగాణ, భారతదేశం



ఆగష్టు – 2022

**CERTIFICATE**

This is to certify that the dissertation entitled **Asavadi Prakasa Rao – Viveka Punitha Niveditha Sahitya Anusilana** submitted by Mr. Tammisetty Prasad bearing Regd. No. 20HTHL10 in partial fulfilment of the requirements of the award of Master of Philosophy in telugu is a bonafide work carried out by him under my supervision and guidance.

The dissertation has not been submitted previously in part of any degree or diploma.

Further the student has passed the following courses towards fulfilment of course work required for M.Phil (Recommended by Doctoral committee) on the basis of the following courses passed during his M.Phil program.

| Course code | Name of the course | Credits | Pass/Fail |
|---|---|---|---|
| HT600 | Research Methodology | 4 | Pass |
| HT601 | History of Telugu Research | 4 | pass |
| HT602 | Research and publication ethics | 4 | pass |
| HT603 | Board field and specialized area | 4 | pass |

Prof. GONA NAIK

Research Supervisor

Head, Department of Telugu

Dean School of Humanities

# DECLARATION

I, **TAMMISETTY PRASAD** hereby declare that this dissertation entitled **"Asavadi Prakasa Rao – Viveka Punitha Niveditha Sahitya Anusilana"** submitted by me under the guidance and supervision of Prof. Gona naik is a bona fide research work, I also declare that it has not been submitted previously in part or in full to this university or any other university or institution for the award of any degree or diploma. I hereby agree that my thesis can be deposited in Shodganga/INFLIBNET.

Signature of the student

Date **Name: TAMMISETTY PRASAD**

Place **Reg. no: 20HTHL10**

# విషయసూచిక


| | పుటలు |
|---|---|
| కృతజ్ఞతలు | i |
| సంకేత పద వివరణ | ii |
| **ప్రవేశిక** | (iii – v) |
| 1. పరిశోధనాంశ వివరణ | iii |
| 2. పరిశోధనావశ్యకత | iii |
| 3. పరిశోధన పరిధి | iv |
| 4. క్షేత్ర పర్యటన/గ్రంథ సేకరణ | iv |
| 5. పరిశోధన గ్రంథ రచనా పద్ధతి | iv |
| 6. పరిశోధన లక్ష్యం – ప్రయోజనాలు | v |

మొదటి అధ్యాయం

| | |
|---|---|
| **ఆశావాది ప్రకాశరావు జీవిత చిత్రణ** | (1 – 27) |
| 1.0. పరిచయం | 1 |
| 1.1. జననం | 1 |
| 1.2. విద్య, ఉద్యోగ జీవితం | 1 |
| 1.3. సాహితీ సాంస్కృతిక సేవ | 2 |
| 1.4. ఆశావాది రచనలు | 6 |
| 1.4.1. కవితా సంపుటాలు | 6 |
| 1.4.2. అవధాన సంపుటాలు | 8 |

1.4.3. సాహిత్య వ్యాస సంపుటాలు 10

1.4.4. అనువాదాలు 12

1.4.5. సిద్ధాంత గ్రంథం 12

1.4.6. గ్రంథ సమీక్షా సంపుటాలు 13

1.4.7. జీవిత చిత్రణలు 13

1.4.8. పరిష్కరణలు 13

1.4.9. వ్యాఖ్య రచనలు 14

1.4.10. సంకలనాలు 14

1.4.11. ఇతరములు 15

1.5. ఆశావాది ప్రకాశరావుపై వెలువడిన రచనలు 15

1.6. ఆశావాది అంకితంగొన్న గ్రంథాలు 18

1.7. ఆశావాది ప్రకాశరావుపై పూర్వపరిశోధనలు 19

1.8. బిరుదులు 19

1.9. పురస్కారాలు, సన్మానాలు 20

రెండవ అధ్యాయం

**వివేక పునీత నివేదిత ఇతివృత్తం** (28 – 58)

2.0. కృతి ప్రదానం 28

2.1. అవతారిక 29

2.1.1. అర్చన 29

2.1.2. శారదాస్వరూపం 30

| | |
|---|---|
| 2.1.3. గురుభక్తి | 31 |
| 2.1.4. కృపాభిక్ష | 33 |
| 2.1.5. ఆకాంక్ష | 33 |
| 2.1.6. మాతృదేశ ఖ్యాతి | 34 |
| 2.2. ప్రథమాశ్వాసము | 35 |
| 2.2.1. మార్గరెట్ జననం | 35 |
| 2.2.2. తండ్రి వారసత్వము | 35 |
| 2.2.3. విద్యాభ్యాసము | 36 |
| 2.2.4. వృత్తి నిర్వాహణ | 36 |
| 2.2.5. ప్రణయ వైఫల్యం | 38 |
| 2.2.6. పాఠశాల స్థాపన | 38 |
| 2.3. ద్వితీయాశ్వాసము | 40 |
| 2.3.1. చికాగో సర్వమత సభలు – వివేకానందుడి ప్రసంగం | 40 |
| 2.3.2. మార్గసన్ గృహగోష్ఠి | 40 |
| 2.3.3. స్వామి ప్రసంగము | 41 |
| 2.3.4. మార్గరెట్ నిర్లిప్తత పునర్విమర్శ | 42 |
| 2.3.5. వివేకానందుని సందేశాలు | 42 |
| 2.3.6. ఆహ్వానము | 44 |
| 2.4. తృతీయాశ్వాసము | 44 |
| 2.4.1. భారతదేశంలో మార్గరెట్ | 44 |
| 2.4.2. వివేకానందుని శిష్యురాలైన పిదప నివేదిత | 45 |

2.4.3. భారతదేశంలో నివేదిత 46

2.4.4. భారతదేశంలో వివిధ ప్రాంతాలలో నివేదిత పర్యటన 47

2.4.5. సంస్కృతి రక్షణ 47

2.4.6. సుబ్రహ్మణ్య భారతికి చురక 48

2.4.7. అమరనాథ దర్శన కాంక్ష 50

2.4.8. పాఠశాల నిర్వహణ 50

2.4.9. శారదామాత సందేశం 51

2.4.10. నివేదిత ధైర్య ప్రత్యేక కార్యములు 52

2.4.11. భారతవనితా దృష్టి 52

2.4.12. వివేకానందుని చరమదశ 52

2.5. చతుర్థాశ్వాసము 53

2.5.1. అంతరంగావిష్కరణ 53

2.5.2. గోపాలేర్ మా సేవలో 54

2.5.3. జగదీశ్ చంద్రబోసు సేవలో 54

2.5.4. చిత్రలేఖన పరిశీలన 54

2.5.5. పాశ్చాత్య నిరసన 55

2.5.6. మాతకు నివేదిత వ్రాసిన అంతిమలేఖ 56

2.5.7. క్షేత్రాల పునః పర్యటన 57

2.5.8. నివేదిత తుదిదశ 58

మూడవ అధ్యాయము

**వివేక పునీత నివేదిత కావ్యం – సాహిత్యాంశాలు** (59 – 82)


| | |
|---|---|
| 3.0. నిర్వచనాలు | 59 |
| 3.1. అనుకరణలు | 64 |
| 3.2. అలంకారాలు | 72 |
| 3.2.1. శబ్దాలంకారాలు | 72 |
| 3.2.1.1. లాటానుప్రాస | 72 |
| 3.2.2. అర్థాలంకారాలు | 72 |
| 3.2.2.1. స్వభావోక్తి అలంకారం | 73 |
| 3.2.2.2. రూపకాలంకారం | 73 |
| 3.2.2.3. అర్థాంతరన్యాసాలంకారం | 74 |
| 3.2.2.4. ఉపమాలంకారం | 75 |
| 3.3. నిఘంటు సహాయకపదాలు | 76 |
| 3.4. ఛందస్సు | 78 |
| 3.4.1. సీసం | 78 |
| 3.4.2. ఆటవెలది | 79 |
| 3.4.3. కందం | 79 |
| 3.4.4. ఉత్పలమాల | 80 |
| 3.4.5. చంపకమాల | 80 |
| 3.4.6. శార్దూలం | 81 |

3.4.7. మత్తేభం 81

3.5. పద్య నిర్మాణ శైలి 82

నాల్గవ అధ్యాయం

**వివేక పునీత నివేదిత కావ్యం – సామాజికాంశాలు** (83 – 90)

4.1. తొలిదశలో నివేదిత ఇబ్బందులు 83

4.2. నివేదిత విజయాలు 85

4.3. దేశభక్తుల సేవలో నివేదిత 85

4.4. రవీంద్రనాథ్ ఠాగూర్ సన్నిధి 86

4.5. స్త్రీ పురుష సమైక్యతా సందేశం 87

4.6. భారతీయతా వినిర్మాణకాంక్ష 87

4.7. జాతీయ స్వాతంత్రోద్యమం 88

**I. ముగింపు** (91 – 92)

**II. ఉపయుక్త గ్రంథసూచి** (93 – 94)

**III. అనుబంధం 1** (95 – 98)

**IV. అనుబంధం 2** (99)

# కృతజ్ఞతలు

నాకు జన్మనిచ్చి నన్ను ఇంతటి వాడిని చేసిన నా తల్లితండ్రులు మా నాన్న తమ్మిశెట్టి తిరుపాలు, మా అమ్మ తమ్మిశెట్టి ఆదిలక్ష్మమ్మకు నమస్కారాలు.

పరిశోధనారంగంలో నన్ను ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తూ, నా వెన్నంటే ఉండి నన్ను ముందుకు నడిపించిన మా పర్యవేక్షకులు ఆచార్య గోనా నాయక్ గారికి నా నమస్కారాలు. ప్రస్తుతం తెలుగుశాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు గారికి, నాకు ఎం.ఏ నుండి పాఠాలు బోధించిన ఆచార్య అరుణ కుమారి గారికి, కొద్ది కాలం క్రితమే పదవీ విరమణ చేసిన ఆచార్య రేమిల్ల వెంకట రామకృష్ణ శాస్త్రి గారికి, ఆచార్య శరత్ జ్యోత్స్నారాణి గారికి, బదిలీలో ద్రావిడ విశ్వవిద్యాలయం ఉపకులపతి గా వెళ్ళిన ఆచార్య తుమ్మల రామకృష్ణ గారికి, ఆచార్య పిల్లలమర్రి రాములు గారికి, సాహితీ లోకంలో మమ్మల్ని ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తూ, మాకు మార్గదర్శకులుగా ఉండి తిరిగిరాని లోకాలకు వెళ్ళిన, తన కవిత్వంతో జీవం పోసుకుని మమ్మల్ని నడిపిస్తున్న ఆచార్య ఎండ్లూరి సుధాకర్ గారికి, ఆచార్య పమ్మి పవన్ కుమార్ గారికి, ఆచార్య విజయలక్ష్మి గారికి, డా. భుజంగరెడ్డి గారికి, డా. విజయ కుమారి గారికి, నూతనంగా తెలుగు శాఖలో అడుగు పెట్టిన డా. భూక్యా తిరుపతి గారికి నమస్కారాలు.

అంతే కాకుండా నేను డిగ్రీ చదువుతున్నప్పటి నుండి నా వెన్నంటే ఉంటూ, నాకు మనోధైర్యాన్ని, మానసిక ప్రశాంతతని కల్పించి నన్ను ఎప్పుడూ ప్రోత్సహిస్తూ నా వెన్నంటే ఉండి నడిపించిన నా మిత్రుడు రమావత్ లక్ష్మణ్ నాయక్ కు, నాకు సోదర సమానుడు మార్గదర్శి మంచి మనసున్న వ్యక్తి, నిస్వార్థపరుడు కుళ్లాయి నాయక్ అన్నకు, గుంటి రోహిత్ కుమార్ కి, కాకినాడ వాస్తవ్యులు, నాకు గురుసమానులు వాసంశెట్టి వీరభద్రరావు, వీరి సతీమణి వాసంశెట్టి వరలక్ష్మి గారికి నా కృతజ్ఞతలు.

**తమ్మిశెట్టి ప్రసాద్**

## సంకేత పద వివరణ

| | |
|---|---|
| వి. ని. | — వివేక పునీత నివేదిత |
| అవ. | — అవతారిక |
| ప్ర. | — ప్రథమాశ్వాసము |
| ద్వి. | — ద్వితీయాశ్వాసము |
| తృ. | — తృతీయాశ్వాసము |
| చ. | — చతుర్థాశ్వాసము |
| పో. | — పోతన |
| భాగ. | — భాగవతము |
| రు.క. | — రుక్మిణీ కళ్యాణం |
| భర్తృ. | — భర్తృహరి |
| సు. | — సుభాషితం |

# ప్రవేశిక

## 1. పరిశోధనాంశ వివరణ

తెలుగు సాహిత్యంలోని ఆధునిక ప్రక్రియలైన కథ, నవల, నాటకం, తప్ప మిగిలిన అన్ని ప్రక్రియలలో రచనలు చేసి, గొప్ప గుర్తింపు పొందినవారు ఆశావాది ప్రకాశరావు. అంతేగాక ఆశావాది ప్రకాశరావు గారు కవిగా, గ్రంథ పరిష్కర్తగా, అధ్యాపకునిగా, అష్టావధానిగా ప్రసిద్ధులు.

ఆశావాది దాదాపు 13 పద్య కృతులను రచించారు. అవి: 1. పుష్పాంజలి, 2. లోకలీలా సూక్తము, 3.మెరుపు తీగలు, 4. దీవన సేసలు, 5. రామ కథాకలశము, 6. పార్వతీ శతకము, 7. ఆత్మతత్వ ప్రబోధము, 8. వాత్సల్య మానసము, 9. ప్రశాంత సదనము, 10. జయ శ్రుతులు, 11. వివేక పునీత నివేదిత, 12. సామయికం. 13. పక్షిర కులాయం.

పై రచనల్లో ఏకైక పద్య కావ్యం **'వివేక పునీత నివేదిత',** మిగిలినవన్నీ ముక్తకాలు, చాటు సదృశాలు, ఖండికలు, అనువాదాలు, సాహితీ జగత్తు ఆశావాది నుండి ఒక కావ్యాన్ని ఆశిస్తున్న తరుణంలో ఏక వస్తూన్మేశంగా వెలువడిన వివేక పునీత నివేదిత పద్యకావ్యం పరిశోధన చేయడానికి అర్హమైనదిగా భావించి **'ఆశావాది ప్రకాశరావు – వివేక పునీత నివేదిత సాహిత్య అనుశీలన'** అనే పరిశోధన అంశాన్ని ఎంచుకున్నాను.

## 2. పరిశోధనావశ్యకత

పద్యం తెరమరుగు అవుతున్న దశలో పద్యాన్ని మరల తెరమీద నిలబెట్టాలంటే కాలానుగుణమైన ఇతివృత్తాన్ని ఎంపిక చేసుకోవటం, జిజ్ఞాసువుల ఆసక్తిని కాపాడే భాషను వినియోగించటం, సృజనాత్మకతలోని విలువలతో కావ్యాన్ని నిర్మించటం ఎంతైనా అవసరం. అవధానాల ద్వారా, భువన విజయాల ద్వారా, పద్య సమ్మేళనాల ద్వారా పద్యాన్ని ప్రజల మధ్యకు తీసుకొనిపోవడంలో ఆశావాది పాత్ర అవిస్మరణీయమైనది.

ఆశావాది ప్రకాశరావు రచించిన వివేక పునీత నివేదిత పద్యకావ్యంలో నివేదిత ఒక ఆంగ్ల మహిళ. వివేకానందుని ప్రసంగాలతో భారతదేశం వచ్చి ఈ దేశ అభ్యున్నతి కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప మానవతామూర్తి. అటువంటి నివేదితను వస్తువుగా చేసుకుని ఆశావాది

పద్యకావ్యంగా మలిచాడు. ఈ పద్య కావ్యంలో **'ఆశావాది ప్రకాశరావు – వివేక పునీత నివేదిత సాహిత్య అనుశీలన'** అనే అంశాన్ని పరిశోధన చేయడానికి ఆవశ్యకమైనదిగా ఎన్నుకోవడం జరిగింది.

## 3. పరిశోధన పరిధి

ఆశావాది రచించిన పద్య కావ్యం వివేక పునీత నివేదిత. ఇందులో మొత్తం 432 పద్యాలున్నాయి. ప్రస్తుతం నా ఎం.ఫిల్ కాలపరిమితిని దృష్టిలో ఉంచుకుని, మా పర్యవేక్షకుల సలహామేరకు ఈ పద్యకావ్యాన్ని అధ్యయనం చేసి, పరిశోధన చేశాను.

## 4. క్షేత్ర పర్యటన/గ్రంథ సేకరణ

పరిశోధన కాలపరిమితిని దృష్టిలో ఉంచుకుని నేను మా పర్యవేక్షకుల సలహామేరకు అవసరమైన సమాచారాన్ని సేకరించే నిమిత్తం కేంద్రీయ విశ్వవిద్యాలయంలోని ఇందిరా గాంధీ మెమోరియల్ లైబ్రరీ, శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని గ్రంథాలయం, శ్రీ రామకృష్ణ మిషన్ తిరుపతి, తదితర ప్రాంతాల్లోని పుస్తక ప్రదర్శనలు, మొదలైన వాటిని సందర్శించి, గ్రంథాలను సేకరించాను. అవే కాకుండా ఆన్‌లైన్ వెబ్‌సైట్ Shodhganga నుంచి కొన్ని గ్రంథాలను డౌన్‌లోడ్ చేసుకున్నాను.

## 5. పరిశోధన గ్రంథ రచనా పద్ధతి

మా పర్యవేక్షకుల సూచన మేరకు **'ఆశావాది ప్రకాశరావు–వివేకపు పునీత నివేదిత సాహిత్య అనుశీలన'** అనే నా పరిశోధన అంశాన్ని నాలుగు అధ్యాయాలుగా విభజించడం జరిగింది. అవి :

అధ్యాయం–1 ఆశావాది ప్రకాశరావు జీవిత చిత్రణ.

అధ్యాయం –2 వివేక పునీత నివేదిత ఇతివృత్తం.

అధ్యాయం–3 వివేక పునీత నివేదిత కావ్యం – సాహిత్యాంశాలు.

అధ్యాయం –4 వివేక పునీత నివేదిత కావ్యం – సామాజికాంశాలు.

పైన పేర్కొన్న అధ్యాయ విభజనలో భాగంగా మొదటి అధ్యాయంలో ఆశావాది జీవిత విశేషాలలో ఆశావాది జననం, విద్య, ఉద్యోగజీవితం, సాహితీ సాంస్కృతిక సేవ, రచనలు, ఆశావాదిపై వెలువడిన గ్రంథాలు, ఆశావాది ప్రకాశరావుపై వివిధ విశ్వవిద్యాలయాల్లో జరిగిన పరిశోధనలు, ఆయన పొందిన అనేక బిరుదులు, పురస్కారాలు, సన్మానాలు, మొదలైన అనేక అంశాలను ఈ అధ్యాయంలో పొందుపరచడం జరిగింది. ఇక రెండవ అధ్యాయంలో వివేక పునీత నివేదిత కావ్యంలోని ఇతివృత్తంలో భాగంగా కృతి ప్రధానం, అవతారికలోని విషయాలను, ఈ కావ్యంలోని నాలుగు ఆశ్వాసాలలో నివేదిత జీవిత విశేషాలలోని అనేక అంశాలను ఈ అధ్యాయంలో వివరించడం జరిగింది. మూడవ అధ్యాయంలో సాహిత్యాంశాలలోని నిర్వచనాలు, అనుకరణలు, అలంకారాలు, నిఘంటు సహాయకపదాలు, మొదలగు అంశాలను ఇందులో వివరించాను. నాలుగవ అధ్యాయంలో సామాజికాంశాలలో భాగంగా భారత దేశానికి వచ్చిన తొలిదశలో నివేదిత పడిన ఇబ్బందులు, నివేదిత విజయాలు, దేశ భక్తులతో కలిసి భారతదేశ స్వాతంత్ర్యం కోసం నివేదిత చేసిన కృషిని ఇందులో ప్రస్తావించాను.

## 6. పరిశోధన లక్ష్యం – ప్రయోజనాలు

ఇంతవరకు తెలుగు సాహితీ జగత్తులో ఎవరూ నివేదితను గూర్చి ఒక పద్యం కూడా రాయలేదు. వివేకానందుని బోధనలచే ప్రభావితురాలై భౌతిక బంధాలను, సంపదలన్నింటిని విసర్జించి, భారతదేశం వచ్చి, ఇక్కడి వారి సేవలో తరించిన నివేదిత గూర్చి ఆశావాది 432 పద్యాలతో కావ్యం రాయటం విశేషంగా భావించవచ్చు. ఆ కావ్య కల్పనలో ఉన్న సందేశాన్ని భారతీయులకు తెలియజేయడం ఈ పరిశోధన ప్రధాన లక్ష్యం.

దీని వలన తెలుగు సాహిత్యంలో నివేదిత పై పరిశోధనలు జరగలేదు అనే లోటు ఈ పరిశోధన ద్వారా భర్తీ అవుతుంది.

# అధ్యాయం-1

# ఆశావాది ప్రకాశరావు జీవిత చిత్రణ

## 1.0. పరిచయం

ఆశావాది ప్రకాశరావు అసలు పేరు ఆసాది ప్రకాశరావు. ఒకసారి ప్రకాశరావు గారు అవధానం లో చెప్పిన పద్యాలు విని వీరి గురువులు, ప్రఖ్యాత పండితులు, కవులైన డా. నండూరి రామకృష్ణమాచార్యులు ఆ పద్యాలకు ముగ్ధులై సభానంతరం **"నీవు ఆసాదివి కాదు ఆశావాదివి"** అని అన్నారు. ఆనాటి నుండి ఆసాది ప్రకాశరావు ఆశావాది ప్రకాశరావు పేరుతో ప్రసిద్ధి పొందారు.

### 1.1.జననం

ఆశావాది ప్రకాశరావు శ్రీమతి కుళ్లాయమ్మ, శ్రీ పక్కీరప్ప దంపతులకు 1944 ఆగష్టు 2 తేదీన అనంతపురం జిల్లా, సింగనమల మండలం కొరవి పల్లె గ్రామం వాళ్ళ అమ్మమ్మ వారి ఇంట్లో జన్మించారు.

### 1.2. విద్య, ఉద్యోగ జీవితం

ఆశావాది ప్రకాశరావు తండ్రి ప్రాథమిక పాఠశాల ఉపధ్యాయుడిగా పనిచేశారు. ఆశావాది ప్రాథమిక విద్యాభ్యాసం తల్లిదండ్రుల పర్యవేక్షణలో జరిగింది. వీరి నాన్న తో పాటు వీరి పిన్నమ్మ కూడా ఉపాధ్యాయురాలు. ఆనాటి పిల్లలతో ఆయన **మహర్నవమి పాటలు, జనర్దనాష్టకం, కృష్ణ, సుమతి, వేమన శతకాలు పెద్ద బాలశిక్ష లోని చమత్కార పద్యాలు** చెప్తూ చదివిస్తూ ఉండేవారు. ఇదే ప్రకాశరావు లో సాహిత్య అభిరుచి కలగడానికి కారణం అయ్యింది. ఆ తర్వాత కాలంలో ప్రకాశరావు ఒక పద్యంలో **"అమ్మానాన్నల వలనె కమ్మగ పలుకాడనేర్చి కవినైతిన్"** అని చెప్పుకున్నారు. (ఆశావాది ప్రకాశరావు సాహిత్యానుశీలనం – డా. మంకాల రామచంద్రుడు. పుట: 11,12)

బెగుళప్ప, శీరిపి గ్రామంలో సోషియల్ వెల్ఫేర్ స్కూల్స్ (1949-53) ఎలిమెంటరీ విద్యాభ్యాసం, అనంతపురంలో శ్రీ పొట్టి శ్రీరాములు మునిసిపల్ బాయిస్ మిడిల్ స్కూల్ (1953-56) శ్రీ రాజేంద్ర మునిసిపల్ హైస్కూల్ (1956-59), యస్.యస్.యల్.సి., లెక్కల పరీక్ష తప్పటంతో, మళ్ళీ పై పాఠశాలలోనే చదువుతూ దక్షిణభారత హిందీ ప్రచారసభలో మధ్యమ పరీక్ష ఉత్తీర్ణత (1959-60) సాధించాడు. అనంతపురం గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజీలో పి.యు.సి. (1960-61) పరీక్ష ఆంగ్లంలో తప్పటంతో (1961-62) సంవత్సరంలో అనంతపురంలోని డిస్ట్రిక్ట్ షెల్టర్ హోమ్ లో ఆశ్రయం పొంది టైపు, షార్ట్ హ్యాండ్ శిక్షణ, పి.యు.సి. తో పాటు ఆంగ్లం

టైపు లోయర్ ఉత్తీర్ణత సాధించాడు. గవర్నమెంటు ఆర్ట్స్ కాలేజి, బి.ఏ., స్పెషల్ తెలుగు (1962–65)లో పూర్తిచేసాడు.
ఎ.పి. పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్ 4 పరీక్ష నెగ్గి, ఎంపిక కాబడి ఫ్లడ్స్ అండ్ కంట్రోల్ సర్కిల్ (పి.డబ్ల్యు.డి.) ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లలో లోయర్ డివిజన్ గుమస్తాగా చేరి, దానిని ప్రగతికి అవరోధంగా భావించి వదలటం.

డిగ్రీ పరీక్షలో అడిషనల్ హిందీలో తప్పిపోయి (1965–68) దాకా వెంకటాద్రిపల్లె, వై. రామాపురం, కణేకల్, కుర్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో తెలుగు పండితుడిగా పనిచేయడం జరిగింది. శ్రీ వెంకటేశ్వరా విశ్వవిద్యాలయం, పి.జి. సెంటర్, అనంతపురంలో ఎం.ఏ., తెలుగు భాషా సాహిత్య అంశాలను (1968 – 70) అభ్యాసించారు. రాయదుర్గం గవర్నమెంట్ జూనియర్ కాలేజిలో మూడు నెలలు 1970 తెలుగు శాఖలో బోధకులుగా ఉన్నారు. 1970 నవంబర్ నుండి 2002 ఆగస్టు దాకా రాష్ట్ర ఉన్నత విద్యాశాఖలోని అనంతపురం, గుంతకల్లు, నగరి, పుంగనూరు, పెనుకొండలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఆంధ్ర భాషోపన్యాసకులుగా కొంత కాలం పనిచేసారు. ఈ మద్యకాలంలోనే పూర్తి అదనపు పదవీ బాధ్యతలతో ఆరేండ్లు ప్రిన్సిపాల్, ఆపై పదవీ విరమణ చేశారు. (ఆశావాది సాహితీ స్వర్ణోత్సవ సమగ్ర సంచిక – హిరణ్మయి. పుట: 258,259)

## 1.3. సాహితీ సాంస్కృతిక సేవ

- **కేశవ విద్యా నికేతన్** (హరిజన బాలుర వసతి గృహం) అనంతపురం – సాంస్కృతిక కార్యదర్శి(1957–59).
- **ప్రభుత్వ డిగ్రీ కళాశాల,** అనంతపురం – స్క్రిప్చర్ స్టడీ గ్రూపు సభ్యులు (1962–63).
- **ప్రభుత్వ డిగ్రీ కళాశాల**, అనంతపురం – ఆంధ్ర సారస్వత సంఘం – కార్యదర్శి (1963 – 64).
- **సాంఘిక సంక్షేమ కళాశాల విద్యార్థులు వసతి గృహము** – విద్యార్థి సంఘ ప్రధాన కార్యదర్శి(1968 –70).
- **రాయల కళాగోష్ఠి**, అనంతపురం – వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి – ఒకటిన్నర దశాబ్ది (1972–87).

- **రాయలసీమ రచయిత్రీ రచయితృ మహాసభ**, అనంతపురం – సాహిత్య విభాగ కార్యదర్శి –మూడేండ్లు (1975–77).
- **భువన విజయ శారదా పీఠము**, గుంతకల్లు – వ్యవస్థాపక అధ్యక్షులు – మూడేండ్లు (1978 –80).
- **కవితా కిరీటి కలుగోట్ల విజయాత్రేయ సాహితీ రజతోత్సవ సారథ్య సంఘము** – సభ్యులు (1980).
- **ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ**, హైదరాబాద్ – కార్యవర్గసభ్యులు – ఐదేండ్లు. (1978–83).
- **జిల్లా సాంస్కృతిక మండలి**, అనంతపురం – సలహామండలి సభ్యులు – పదేండ్లు (1979–84).
- **ఆథర్స్ గిల్డ్ అఫ్ ఇండియా**, న్యూఢిల్లీ – సభ్యులు – నాలుగేండ్లు(1982–86)
- W.G.C. Workshop on Telugu Teaching Methods By S.K University (September,1983).
- **దక్షిణ మధ్య రైల్వే డివిజన్ నాటికల పోటీలు**, గుంతకల్లు – న్యాయ నిర్ణేతల సంఘ సభ్యులు (1984).
- Seminar On Emerging Policies In Higher Education By Government., City Science College, Hyderabad (May,1985).
- **ఆకాశవాణి**, కడప – (Junior Announcer's Selection Committee Member) – రెండు మారులు.(1986 & 87)
- **పొట్టి శ్రీ రాములు తెలుగు విశ్వవిద్యాలయం** – పురస్కారాల నిమిత్తమై ఉత్తమ పద్య గ్రంథాల తుది ఎంపిక సంఘ సభ్యులు – ఐదు మారులు. (1987, 1991, 1998, 2004, 2012, 2014)
- **దక్షిణమధ్య రైల్వే డివిజన్, నాటక పోటీలు** – గుత్తి – న్యాయ నిర్ణేతల సంఘ సభ్యులు(1988)
- **National level programme** at Delhi, on 'Planning & Management of colleges' – Member, September 1990.

- **నాగార్జున విశ్వవిద్యాలయం,** గుంటూరు – బి.ఏ, తెలుగు మూడవ సంవత్సరం – ఆంధ్ర సాహిత్య చరిత్ర – సంస్కృతి ప్రశ్నపత్రం తయారీ. రెండు మారులు (1990-91)
- **Lecturer Warden –** Government Degree College, Penukonda – 1990 Dec to 91 May.
- **Laison Officer,** to Coordinate With The Director Of Higher Education (A.P), - Government Degree College, Penukonda 1991 – 92 Academic Year.
- **లలిత కళా పరిషత్ - రాష్ట్రస్థాయి పద్య నాటక పోటీలు** – అనంతపురం, న్యాయ నిర్ణేతల సంఘ సభ్యులు(1992)
- **ఘనగిరి సాంస్కృతిక మండలి**, పెనుకొండ – కార్యదర్శి - ఐదేండ్లు(1992 -1997) ఈ సమయంలోనే శ్రీ కృష్ణదేవరాయ విగ్రహ ప్రతిష్టాపన జరిగింది.
- **అనంతపురం జిల్లా రచయితల సంఘం**, అనంతపురం - సలహామండలి సభ్యులు – ఐదేండ్లు (1992-1996).
- **ఆంధ్ర పద్యకవితా సదస్సు**, అనంతపురం జిల్లా శాఖ - అధ్యక్షులు – నాలుగేండ్లు(1993-1996)
- **సంపూర్ణ అక్షరాస్యతా ఉద్యమం**, అనంతపురం జిల్లా శాఖ సభ్యులు(1994)
- **College Planning & Development Committee**-President – Government Degree College Penukonda - 1994
- **తిరుమల తిరుపతి దేవస్థానములు**, తిరుపతి - గ్రంథనిపుణుల మండలి సభ్యులు – రెండేండ్ల పాటు (1994 & 95) ఆపై (2008-2015) ఎనిమిదేండ్లు.
- **శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం**, అనంతపురం – Executive Council Member & Academic Senate Member & College Development Council Member ఆరేండ్లు - (1996 -2002)
- **ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్**, పెనుకొండ డివిజన్ – High Power Squard Member (1997)
- **శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, అనంతపురం** Inspection committee for M.B.A /M.C.A. Courses Member (1997).

- **ఆంధ్ర పద్యకవితా సదస్సు** – రాయలసీమ ప్రాంత కార్యదర్శి – ఆరేండ్లు (1997-2003)
- **శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం**, అనంతపురం( inter collegiate cultural festival- team manager)., 1998.
- **శ్రీ ఖాద్రీ లక్ష్మీనృసింహ భారతి**, కదిరి – పద్యాల తోరణము – అనుసందాత, గురుపూజోత్సవ సందర్భము, (1998)వేలూరిపాటి అనంతరామయ్య గారితో పాటు.
- **ఆచార్య కొలకలూరి ఇనాక్ షష్టిపూర్తి సంఘము**, హైదరాబాద్ - కార్యవర్గ సభ్యుడు (1999)
- **దోమా వేకటస్వామి గుప్త సాహిత్య పీఠం**, కడప – పద్య శిక్షణా తరగతుల భోధనానిపుణులు – (నవంబర్ 1999)
- **ఆం.ప్ర. రాష్ట్ర సాంస్కృతిక మండలి**, హైదరాబాద్ – పద్యశిక్షణాతరగతుల భోధనానిపుణులు (మార్చి 2000).
- **Committee On Suspected Cases Of Malpractices**, Member – S.K University, Anantapur -2001
- **అధికారభాష సమీక్షాసంఘం**, అనంతపురం జిల్లా – సభ్యులు – 2001 నుండి 2003 దాకా, 2008 నుండి 2012 దాకా.
- **Committee to Enquire Into Allegations & Irregularities** In Centre For Distance Education, Member – S.K. University Anantapur – 2001
- **Chairman For 3 Men Committee** On The Allegation Against A Lecturer – S.V.A. C&S College, Changalamarri, Kurnool Dist,, 2001.
- **United Children Movement**., New Delhi – Member -2002
- **సాహితీ గగన్ మహల్**, పెనుకొండ – సలహా మండలి సభ్యులు – మూడేండ్లు (2003-06)
- **ఆంధ్ర పద్యకవితా సదస్సు, యలమంచిలి** - రాష్ట్ర శాఖ అధ్యక్షులు - రెండేండ్లు (2004-06)

- **సి.వి.సుబ్బన్న శతావధాని కళాపీఠం** ప్రొద్దుటూరు ప్రధాన కార్యదర్శి రెండేండ్లు (2004 – 06)
- **సామజిక సమరసతా వేదిక** (ఆం.ప్ర), హైదరాబాద్ – ప్రాంత ఉపాధ్యక్షులు – ఆరేండ్లు (2006 –12).
- **తెలుగు భాషా వికాస ఉద్యమం** (ఆం.ప్ర), కర్నూలు – సలహాసంఘ సభ్యులు – మూడేండ్లు (2008 – 10).
- **శ్రీ కృష్ణ దేవరాయ పంచ శతాబ్ది ఉత్సవాలు**, అనంతపురం – జిల్లా కార్య నిర్వాహక సభ్యులు – మూడేండ్లు (2010 –12)
- **యువభారతి**, హైదరాబాదు – ఆజీవ సభ్యులు(2010)
- **ఆం.ప్ర. ప్రభుత్వ కళాశాల విశ్రాంత అధ్యాపకుల సంఘం. హైదరాబాదు** – ఆజీవ సభ్యులు(2010)
- **తెలుగు భాష సంరక్షణ సమితి**, ఆంధ్రప్రదేశ్ హైదరాబాదు ఉపాధ్యక్షులు, రెండేండ్లు (2010–11)
- **ప్రాచీన తెలుగు – అధ్యయన కేంద్రం, యునివర్సిటీ అఫ్ హైదరాబాద్** – సలహామండలి సభ్యులు, నాలుగేండ్లు (2010–13)
- **ఆంధ్ర సారస్వత సమితి,** మచిలీపట్నం – ఆజీవ విశిష్ట సభ్యులు – (2014)
- **ప్రజాకవి వేమన సాహితీ సమాలోచన రాష్ట్ర సదస్సు**, అనంతపురం గౌరవ సలహాదారు – ఆశావాది సాహితీ కుటుంబం పక్షాన పాఠశాల విద్యార్థులకు వేమన పద్యపఠన పోటీల నిర్వహణ – బహుమతుల ప్రదాన బాధ్యతా స్వీకరణ –(2017) (ఆశావాది వాఙ్మయసూచిక, బోలుగద్దె అనిల్ కుమార్ (సంపా). పుట:14 –16)

## 1.4 ఆశావాది రచనలు

### 1.4.1. కవితా సంపుటాలు

- **పుష్పాంజలి:** 30 పద్యాలలో వెలువడిన ఈ పుస్తకంలో డా. సి.వి. సుబ్బన్న శతావధాని వెంట అవధాన సభలకు వెళ్ళినప్పుడు తన గురువు కవిత వైభవాన్ని గురించి ఆశావాది ప్రకాశరావు ఆశువుగా చెప్పిన పద్యాలు ఉన్నాయి.

- **లోకలీలా సూక్తము:** 1969 లో ఈ రచన వరదరాజ శతకంగా ప్రథమ ముద్రణ పొందింది. ఈ గ్రంథం 1990 లో లోకలీలాసూక్తంగా, మకుటరహితంగా రూపంతరితమొందింది. గ్రంథం చివర కృతిపతిస్తవంలో మాత్రం మకుటం అట్లే ఉంది. ఇది కంచి అధిష్ఠాన దైవం శ్రీ వరదరాజ స్వామికి అంకితం చేయబడింది. 2005 లో పునర్ముద్రణకు నోచుకునింది. అయితే ఇది 1967 నాటికే వ్రాతప్రతిగా సిద్ధమైంది. ఆశావాది తెలుగుపండితునిగా పనిచేసిన ఊళ్లలోని విద్యార్థులకు, అభిమానులకు ఇందులోని పద్యాలు బాగా పరిచయమయ్యాయి.
- **మెరుపు తీగలు**: ఇందులో 431 పద్యాలు ఉన్నాయి.ఈ రచన తొలి ముద్రణ 1976లో జరిగింది. 2006 లో పరివర్ధిత ముద్రణ చెందింది. ఇందులో వైతాళికం, అలోకనం, ప్రదీపనం, కీర్తిశేషులు, స్మరనీయులు, సహవ్రతులు, ఉపకారులు, చిరంజీవులు, అనే ఎనిమిది ప్రధాన శీర్షికలున్నాయి. వీటన్నింటిలోని ఉపశీర్షికలు దాదాపు 66 దాకా సాహితీసుహృత్తులు సంస్తుతులు, ఎనిమిది సాంస్కృతిక సంస్థల అభినందనలు ఉన్నాయి. ఒక ఖండికలో సూక్తులను **"సత్యసాయి విభూతి గీత"** పేర అనువాద పద్యాలు ఉన్నాయి.
- **అంతరంగ తరంగాలు**: ఈ వచన కవితా సంపుటి 52 ఖండికలతో 1990 లో తొలిముద్రణ అయ్యింది. 2005 లో పునర్ముద్రణ. ఇందులో 15 దీర్ఘకవితలు, ఇరవై సాధారణ కవితలు, పదహారు ఆలాపనాయోగ్య కవితలు, ఇరవై మినీ కవితలు, ఇరవై ప్రకాశ వచనాలు ఉన్నాయి.
- **దీవన సేసలు**: దీని ప్రథమ ముద్రణ 1992, పునర్ముద్రణ 2006 లో జరిగింది. జీవితంలో స్థిరపడే నూతన దంపతులకు సందేశాత్మక శుభాకాంక్షలు ఇందులో ఉన్నాయి.
- **రామకథా కలశము**: ముప్పై ఐదు ఆశూక్త పద్యాలు గల దీని ప్రథమ ముద్రణ 1993, ఇందులో సంక్షిప్తంగా రామగాథ ఉంది. 1993 లో 'అవధాన చాటువులు' లో అనుబంధంగా చేర్చబడింది.
- **పార్వతీ శతకము**: ఇందులో 108 తేటగీతి పద్యాలు ఉన్నాయి.2003లో ఈ గ్రంథం ముద్రితమైంది. ఇందులో కేవల భక్తి, అనన్య శరణాగతి ప్రకటితమైంది.
- **ఆత్మతత్త్వ ప్రభోధము**: శ్రీ శ్రీ శ్రీ రామకోటి కృష్ణానందస్వామి వారి భావాలకు పద్య రూపం. 2007 శ్రీ పురక్షేత్రం, ఈదుల బల్లాపురం అనంతపురం జిల్లా వారు ప్రచురణ చేశారు.
- **వాత్సల్య మానసం**: 392 పద్యాలూ గల ఇది 2011 లో ముద్రింపబడింది. ఇందులో వాణీ కింకిణులు సప్తపద మంజీరాలు , అవధాన స్వరాలు, పుణ్యరోచనలు, సచ్చింతనులు, కృతి

దీపకులు, చెలిమి కొలనులు అనే ప్రధాన శీర్షికలు ఉన్నాయి. ఈ అన్నింటిలోని ఉపశీర్షికలు యాభై తొమ్మిది ఉన్నాయి.

- **ప్రశాంత సదనం**: 2015 లో ముద్రణ అయ్యింది. 160 పద్యాలు ఉన్నాయి. దీనిలో సమర్పణం, అర్చన, దివ్యస్పర్శ, తెలిసికొమ్ము, వలతివేని, ఒర్పు, రుజువర్తనం, ఆత్మశుద్ధి, ఉషోదయం, ఎవరికి సాధ్యం, సత్యవిజయం, సాగరతీరం, ప్రేమసన్నిధి, నిరీక్షాఫలం, విముక్తపక్షి, విజయపథం, మనోంతరం, హితసూచి, గురుసన్నిధి, ఉత్తిష్ఠ – అనే ఇరవై శీర్షికలు ఉన్నాయి.
- **జయ శ్రుతులు**: ఇందులో ప్రధానంగా (1) సంస్కృతీ కీర్తనము (2) కవిత్వా క్వణనము, (3) మాంగల్యారావము, (4) మైత్రీ స్వనము (5) ప్రస్తావికస్వరము అనే ఐదు శీర్షికలున్నాయి. ప్రతి శీర్షికలోను గ్రంథమంతటా చోటుచేసుకున్న ఉప శీర్షికలు 78. మొత్తము పద్యాల సంఖ్య 300. దీనికి సాభిప్రాయ ముఖచిత్రం తప్ప ఏవిధమైన పీఠిక ఆశావాది రాయలేదు.
- **వివేక పునీత నివేదిత:** ఆశావాది ప్రకాశరావు రచించిన పద్యకావ్యం. ఇందులో 432 పద్యాలు ఉన్నాయి. ఇందులో వివేకానందుని శిష్యురాలైన నివేదిత ఇతివృత్తం గురించి చెప్పారు.

పైన పేర్కొనినవే కాకుండా సామయికం, పక్షీరకులాయం రచనలు కూడా ఉన్నాయి.

## 1.4.2. అవధాన సంపుటాలు

- **అవధాన చాటువులు** – ఈ గ్రంథంలో కడప, చిత్తూరు జిల్లాలో చేసిన 24 అవధానాలు ఉన్నాయి. దీని ప్రథమ ముద్రణ 1993, పునర్ముద్రణ 2006. ఇందులో 153 పద్యాలు ఉన్నాయి. ప్రథమ ముద్రణావ్యయాన్ని శ్రీ కొనకండ్ల సురేశ్ (అనంతపురం)., శ్రీ.డి. వరప్రసాద్, శ్రీ శ్యాం సుందర్(నగరి), పునర్ముద్రణావ్యయాన్ని శ్రీ గౌతరాజు హనుమంతరావు భరించారు. కడపజిల్లా విభాగాన్ని డా. కేతు బుచ్చిరెడ్డి గారికి, చిత్తూరు జిల్లా విభాగాన్ని శ్రీ దోర్నాదుల చిన్న వరదరాజులు శ్రేష్టి గారికి అంకితం చేశారు. శ్రీ గాడేపల్లి కుక్కుటేశ్వర రావు ఈ గ్రంథానికి మున్నుడి వ్రాశారు. విద్వాన్ శ్రీ కోడిపల్లి తిమ్మయ్య రెడ్డి సమీక్షా వ్యాసం వ్రాశారు.
- **అవధాన దీపిక** – ఈ గ్రంథంలో అనంతపురం నగరంలో చేసిన 21 అవధానాలు ఉన్నాయి. దీని ప్రథమ ముద్రణ 1998. పునర్ముద్రణ 2007. ఇందులో 142 పద్యాలు ఉన్నాయి. దీని ప్రథమ ముద్రణావ్యయాన్ని శ్రీ బి. నారాయణ రెడ్డి (మాజీ శాసన సభ్యులు, అనంతపురం వారు) అందించారు. ద్వితీయ ముద్రణావ్యయాన్ని శ్రీ మల్లగొండ గంగాధర్ (శ్రీవాణి హై స్కూల్,

తాడిపత్రి నిర్వాహకులు) భరించారు. దీనిని డా. ఆశావాది తన తల్లిదండ్రులకు అంకితం చేశారు. శ్రీ బులుసు రామలింగేశ్వర శర్మ దీనిని 'సాహితీ కౌముది' పత్రికలో సమీక్షించారు. శ్రీ మాచిరాజు శివరామరాజు, శ్రీ ఏలూరు యంగన్న మున్నుడి వ్రాశారు. శ్రీ కోడిపల్లి తిమ్మారెడ్డి విశ్లేషణా వ్యాసం వ్రాశారు.

- **అవధాన కౌముది** – ఆశావాది ప్రకాశరావు ఈ గ్రంథంలో కోస్తా ఆంధ్ర, తెలంగాణా, కర్ణాటక, తమిళనాడు, న్యూ ఢిల్లీలలో చేసిన ముప్పై మూడు అవధానాలను పేర్కొన్నాడు. దీని ప్రథమ ముద్రణ 2000, పునర్ముద్రణ 2008 జరిగింది. ఇందులో 259 పద్యాలు ఉన్నాయి. దీని ప్రథమ ముద్రణా వ్యయాన్ని శ్రీ బండారి రమేశ్ (షాద్ నగర్) గారు, ద్వితీయ ముద్రణా వ్యయాన్ని శ్రీ అప్పన్నగారి అక్కమ్మ రామప్ప ఎడ్యుకేషన్ ట్రస్ట్, కొత్తచెరువు (అనంతపురం) వారు భరించారు. కీ.శే. బండారు రాజయ్య, లక్ష్మమ్మ దంపతులకు ఈ గ్రంథం అంకితం చేయబడింది. ఈ గ్రంథానికి డా. పులికొండ సుబ్బాచారి మున్నుడి వ్రాశారు. శతావధాని శ్రీ కట్టమూరి చంద్రశేఖరం గారు 'సాహితీ కౌముది' పత్రికలో దీనిని సమీక్షించారు.
- **అవధాన వసంతము** – ఈ గ్రంథంలో కర్నూలు జిల్లాలో చేసిన 28 అవధానాలు ఉన్నాయి. ప్రథమ ముద్రణ 2001, పునర్ముద్రణ 2007. ఇందులో 195 పద్యాలు పేర్కొనబడ్డాయి. దీని ప్రథమ ముద్రణా వ్యయాన్ని సాహితీ మిత్రులు కొందరు భరించారు. ద్వితీయ ముద్రణ సమయంలో శ్రీ నగరి శ్రీనివాసరావు(నంద్యాల) వారు కొంత చేయూతనిచ్చారు. ఇది కమలాకలానికేతన్ (పత్తికొండ) సంస్థకు అంకితమీయబడింది. దీనికి శ్రీపతి వేనుగోపాలశర్మ గారు 'సాహితీ కౌముది' పత్రికలో సమీక్షించారు.
- **అవధాన కలాతోరణము**. – ఈ రచనలో అనంతపుర నగరం తప్ప జిల్లా అంతట చేసిన 65 అవధానాలు ఉన్నాయి. 448 పద్యాలున్న ఈ గ్రంథం 2004లో ప్రథమ ముద్రణ పొందింది. ఆశావాది ప్రకాశరావు ఈ గ్రంథాన్ని రాయల కళాగోష్ఠి (అనంతపురం) సంస్థకు అంకితం చేశారు. దీనికి డా. రాపాక ఏకంబరాచార్యులు మున్నుడి వ్రాశారు. శ్రీపతి వేణుగోపాల శర్మ 'సాహితీ కౌముది' లో, డా. పల్లేరు వీరాస్వామి 'ప్రసారిక' లో సమీక్షించారు.

### 1.4.3. సాహిత్య వ్యాస సంపుటాలు

- **శ్రీ రాప్తాటి పరిచయ పారిజాతము** – (దీర్ఘ వ్యాసం) – 1986 లో 'రాప్తాటి హరికథ సంపుటి' లో ముద్రితమై 2007 లో డా. ఆశావాది 'సమారాధన'లో చేరింది.
- **సహోయాచారి సాహితీ సాహచర్యము** (దీర్ఘ వ్యాసం) - 1986లో "సాయిలీగుచ్ఛము (కావ్యము)" లో ముద్రితమై 2007 లో డా. ఆశావాది సమారాధన లో చేరింది.
- **దోమావధాని సాహితీకుంజర మూర్తిమత్వము** (దీర్ఘవ్యాసం)1998 లో వైశ్యప్రభోధిని ప్రచురణలు, కడప చే ముద్రితమై 2007 లో డా. ఆశావాది 'సమారాదన' లో చేరింది. ఈ కృతి శ్రీ పాలాది లక్ష్మీకాంతంశ్రేష్టి, శ్రీమతి పి. శివలక్ష్మమ్మ దంపతులకు అంకితం చేయబడింది
- **ప్రత్యూష పవనాలు (ఆకాశవాణి సూక్తి ముక్తావళులు)** 2006 – ఇందలి శీర్షికలు : 1. మాతృప్రేమ , 2. గురువు, 3. అక్షర ప్రపంచం. 4. ధర్మం 5. అర్ధం 6. అన్నం 7. నిద్ర 8. పండిత లక్షణం 9. సంస్కారం. వీరి రియ శిష్యుడు శ్రీ ఇనుగుర్తి మనోహర్, (యల్.ఐ.సి.డి.ఓ ., మడకశిర) అచ్చు వేయించారు.
- **ప్రసార కిరణాలు** (ఆకాశవాణి ప్రసంగాలు) 2007 లో వెలువడింది. – ఇందులో వ్యాసాలు: 1.ప్రబంధ సాహిత్యం 2. మనుచరిత్ర కవితా శిల్పం 3. ఛందోబద్ద కవితా వైశిష్ట్యం 4. వాల్మీకి తీర్చిన సీత 5. శ్రీమద్భాగవత వైశిష్ట్యం 6. ఆంధ్ర మహా భాగవతం – పోతన వ్యక్తిత్వం 7.అవధానాల్లో సమస్యా పూరణ 8. స్వాతంత్ర్యానంతర తెలుగు కవిత 9. తెలుగు వారి సంక్రాంతి 10. యువకులు - సాహిత్యాభిరుచి 11. రావిగాంచినచో కవిగాంచును 12. ఉద్యమాల ద్వారా సాహిత్యం సాధించిన చైతన్యం 13. బోయి భీమన్న తాత్విక దర్శనం 14 భారతాత్మ – ఏసుక్రీస్తు 15. భారత రాజ్యాంగ నిర్మాత – డా. బి.ఆర్. అంబేద్కర్. శ్రీ పోలేపల్లి వెంకటరెడ్డి (కరీంనగర్) గారు దీనిని అంకితం తీసికుని ముద్రణలోనికి తెచ్చారు.
- **సమారాధన** (సాహితీమూర్తుల పరిచయాలు) 2007 లో వెలుగు చూసింది. – ఇందలి వ్యాసాలు: 1. మతసామరస్య ప్రభోధక యక్షగానకర్త – తాళ్ళపాక అన్నయ 2. చిత్రకవితా వతంసులు – రాప్తాటి ఓబిరెడ్డి 3. సరస కవితా విశారదులు – యన్. యం. సహోయాచారి 4. శతావధాన సాహితీకుంజరులు – దోమా వేంకట స్వామి గుప్త. 5. సహృదయ విమర్శక చక్రవర్తి – డా. నందూరి రామకృష్ణమాచార్య. దీనిని శ్రీ పల్లె సీను(వరంగల్లు) వారు అంకితం తీసికొని అచ్చు వేయించారు.

- **భాగవత సౌరభము** (వ్యాస సంపుటి) 2008 లో ప్రకాశితమైంది. – ఇందలి శీర్షికలు: శ్రీమద్భాగవత వైశిష్ట్యం 2. ఆంధ్ర మహా భాగవతం – పోతన వ్యక్తిత్వం 3. వదాన్యులకాదర్శం – వామనావతార ఘట్టం 4. అనన్య శరణాగతి – గజేంద్రు వినతి 5. జీవేశ్వర సంబంధం – రుక్మిణీ కళ్యాణం 6. ప్రహ్లాద జనని 7. సాదు సద్గుణ పక్ష – భారత మహిళ 8. భాగవత పురుషార్థాలు 9. దశావతారములు 10. చేత వెన్నముద్దతో ఒక పూట 11.ఆళ్వారుల సమదర్శనం. దీనిని మాజీ మంత్రివర్యులు శ్రీ కొత్తపల్లి జయరాం (అనంతపురం) అంకితం తీసుకుని ముద్రించారు.
- **సువర్ణ గోపురము**. (వివిధ సదస్సులకు సమర్పించిన వ్యాసాలు) 2008 లో ప్రకటించబడింది. – ఇందలి వ్యాసాలు: 1. ప్రాచీనాంధ్ర కవి పండిత పోషణ 2. అనంతపుర మండల సాహిత్య వికాసము 3. సి.వి. సుబ్బన్న అవధాన వైదుష్యము 4. అష్టావధాన పరిచయము 5. హాస్య వల్లరి 6. రాయలకాలం నాటి చాటువులు 7. వినదగు మాట (మాతృప్రేమ, గురుభక్తి, తృప్తిగా జీవించడం) 8. ప్రజాకవి తాళ్లపాక అన్నమయ్య 9. నాద బ్రహ్మోపాసకుడు త్యాగరాజు 10. ప్రణయ గీతాల సమాహారమే 'మధుగీత' 11. పల్లెల్లో పరిమళిస్తున్న పద్యం 12. కొప్పరపు సోదరకవుల దత్తపది శిల్పం. ఈ గ్రంథ ముద్రణా వ్యయం శ్రీ కె. జగన్నాథరావు (అడిషనల్ రైల్వే మేనేజర్, హైదరాబాదు) భరించారు. వీరి అభ్యర్థన మేరకు దీనిని తమ బావ కీ.శే. డోకుబుర్ర ప్రకాశరావు గారికి అంకితం చేశారు.
- **తన్మయ సాహితీరశ్మి** (వివిధ సందర్భాలలో చేసిన ప్రసంగాలు) 2011 లో ముద్రణ అయ్యింది. ఇందులో శీర్షికలు: 1. పంగిడి గూడెం సంపూర్ణ శతావధానం 2. ఆశు కవనము 3. దాక్షిణాత్య భాషల్లో కవి పండిత పోషణ 4. విమర్శనా ప్రస్థానం 5. వాల్మీక రామాయణ యుద్ధకాండ 6. వైవిధ్యాల పుట్ట డా. పుట్టపర్తి 7. దుర్గారాధనా ప్రాశస్త్యం 8. వేదాధ్యయనాధికారం 9. కందువ మాటల రామాయణమ్మ. ఆశావాది సాహితీ కుటుంబం దీని ముద్రణా వ్యయం భరించింది. డా. టి. శ్రీరంగస్వామి (వరంగల్లు) వారికి ఇది అంకితం చేయబడింది.
- **తెలుగు పద్యకవితా ప్రస్థానము** – 2012 (4వ ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా తెలుగు అకాడమి, హైదరాబాదు వారు ప్రచురించారు) ఇందులో 1. ఉద్దీపనం 2. పద్యప్రభావం పద్యం–ఛందం 4. ప్రాచీన పద్యం 5. శతక పద్యం 6. చాటు పద్యం 7. చిత్ర పద్యం 8. ఆధునిక పద్యం 9. నాటక పద్యం 10. ఉపసంహారం – అనే శీర్షికలు ఉన్నాయి.

- **అవధాన సాధన (వ్యాస సంకలనం)** – 2015 (డా. గంగవరప్పు గారి చెన్నయ్యకు అంకితంగా, ఆశావాది సాహితీ కుటుంబం ప్రచురించింది) ఇందు 1. అనంతపురం – అవధాన 'కళా'వరం 2. తెలంగాణా అవధాన వికాసము 3. తెలుగులో అవధాన ప్రక్రియ రేపటి అవసరాలు 4. అష్టావధాన పరిచయం 5. డా. సి.వి. సుబ్బన్న అవధాన వైదుష్యము 6. కొప్పరపు కవుల దత్తపది శిల్పము 7. ఛందోబద్ధ కవితా వైశిష్ట్యము 8. అవధానాల్లో సమస్యాపూరణ 9. ఆశుకవనము 10. కొప్పరపు సోదరకవుల పంగిడిగూడెం శతావధానము 11. డా. దివాకర్ల వారి అవధానాలు 12. అవధాన సప్తాహము – అధ్యక్ష ప్రసంగము 13. హాస్య వల్లరి – అనేవ్యాసాలు ఉన్నాయి.
- **సంప్రదాయ కవితా రీతి (వ్యాస సంపుటి)** – 2016 – ఇందులో 1. నన్నయ్య కవిత వ్యక్తిత్వం 2. తిక్కన తెలుగుదనం 3. ప్రాచీనకవుల పద్యనిర్మాణం అనే మూడు వ్యాసాలు. ఇవి క్రమంగా రాజమండ్రి, నెల్లూరు, తిరుపతి పట్టణాల్లోని సాహిత్యసభలకు సమర్పించిన సుదీర్ఘ వ్యాసాలు.

## 1.4.4. అనువాదాలు

- **పోతన భాగవతము** – తృతీయ స్కంధము – (సరళ గద్యానువాదము) తిరుమల తిరుపతి దేవస్థాన ప్రచురణ ప్రథమ ముద్రణ – 1986. ఆపై 1992, 1998, 2004, 2007, 2011 సం.లలో పునర్ముద్రణ.
- **జ్యోతిస్సుప్రభాతం** (ఆంధ్ర వచనానువాదము) 1989 – తమిళనాడు తిరుత్తణి జ్యోతి ఆశ్రమ ప్రచురణ.
- **జాషువా గబ్బిలం**(వచనానుసృజన) 2011. నవయుగ కవి చక్రవర్తి గుఱ్ఱం జాషువా కు ఈ గ్రంథం అంకితం. దీని ముద్రణావ్యయాన్ని పశుసంవర్ధక శాఖలో పనిచేస్తున్న శ్రీ యం.సి. నారాయణ, డా. నీరుగంటి శుభదాసు (పెనుకొండ వాస్తవ్యులు) భరించారు.

## 1.4.5. సిద్ధాంత గ్రంథం

**"ప్రహ్లాద చరిత్ర – ఎఱ్ఱన, పోతనల తులనాత్మక పరిశీలన"** (సిద్ధాంత గ్రంథము)– 1989 లో ఎఱ్ఱన పీటము, ఒంగోలు వారిచే ప్రథమ ప్రచురణ అయ్యింది. 2002లో పునర్ముద్రణ. దీనికి ఉత్తమ సిద్ధాంత గ్రంథ రచనా పురస్కారము లభించింది. డా. వి.వి.యల్. నరసింహారావు దీనికి పీఠిక వ్రాశారు. డా. కె.యస్. రామచంద్రమూర్తి 'సాహితీ కౌముది'(మాస పత్రిక) లో సమీక్షించారు. దీనిని

సంస్కృత విద్వాంసులు అనంతపుర వాస్తవ్యులు దివంగత కలచవీడు శ్రీనివాసాచార్యుల వారికి అంకితం చేశారు. వారి కుమారులు దీని ముద్రణా వ్యయం భరించారు.

## 1.4.6. గ్రంథ సమీక్షా సంపుటాలు

- **సమీక్ష స్రవంతి** – దీనిలో 58మంది కవులు వ్రాసిన 86 గ్రంథాలకు ముందు మాటలు ఉన్నాయి. 2008 లో ప్రచురింపబడింది.
- **అమోదవీచి** – ఇందులో 37 మంది రచయితల 40 గ్రంథాలకు ముందుమాటలున్నాయి – 2014 లో ప్రచురించబడింది.

## 1.4.7. జీవిత చిత్రణలు

- **విద్యా విభూషణ** – శ్రీ భోగిశెట్టి జూగప్ప జీవితచరిత్ర (గద్యం). శ్రీ జూగప్ప మనుమడు శ్రీ కరణం తిప్పేస్వామి (కళ్యాణ దుర్గం) వారు దీని ముద్రణావ్యయం భరించారు.
- శ్రీమతి లీలారాజేంద్ర ప్రసాద్ గారు కన్నడ భాషలోనికి అనువదించారు. 1973.
- (2009 లో శ్రీ ధూపం బసవనాగయ్య తన 'శివమహిమాదర్పణము' లో చేర్చి పునర్ముద్రించారు)
- **మాలదాసరి** (కథ – విశ్లేషణ) 2014 లో తిరుమల తిరుపతి దేవస్థానం వారు బ్రహ్మమొక్కటే! శీర్షిక క్రింద వ్రాయించి ప్రచురించి కృష్ణాపుష్కరాలలో ఆవిష్కరించినారు.
- ఇందులో ప్రథమ భాగం 'కథ'. 1. ప్రవేశిక. 2 వరాహపురాణ కథ 3. ఆముక్తమాల్యద కథ వివరింపబడింది. ద్వితీయభాగం "విశ్లేషణ". 1. కథా ప్రాశస్త్యం 2. శీర్షిక నామౌచిత్యం 3. దాసరి ఆధ్యాత్మిక ప్రసంగం 4. చాతుర్వర్ణ్య వ్యవస్థ 5. దాసరి ఒక కులం కాదు 6. దేవాలయ ప్రవేశం 7. ఆళ్వారుల ఆదర్శం అనే అంశాలు చర్చింపబడుతాయి.

## 1.4.8. పరిష్కరణలు

- **"వెలుగుబాట"** (కీ.శే . శ్రీ గట్టు వెంకటరమణప్ప జీవిత చరిత్ర) – శ్రీ యం. మునిస్వామి (రిటైర్డ్ పోస్ట్ మాస్టర్, అనంతపురం) వారి రచన – 1978.
- **"చెళ్ళపిళ్ళ రాయ చరిత్రము"** (బీబీ నాంచారు కళ్యాణ గాధ) యక్షగానము – తాళ్ళపాక అన్నయ కృతము – 1982 (2009లో పునర్ముద్రణ) తిరుమల తిరుపతి దేవస్థానము వారి

ఆర్థిక సహాయముతో ప్రచురణ – శ్రీ శివలెంక ప్రకాశరావు 1984 జూన్ భారతి మాసపత్రికలో సమీక్షించారు.

- **ఇతిహాస పురాణాలు ఎందుకు చదవాలి?** – మాజీ మంత్రివర్యులు కీ.శే. కొత్తపల్లి జయరాం (అనంతపురం) గారి రచన –2012.

## 1.4.9. వ్యాఖ్య రచనలు

- **నిరోష్ఠ్య కృష్ణశతకము** (శ్రీ రాప్తాటి ఒబిరెడ్డి రచనకు లఘుటీక – 1972). విద్వాన్ శ్రీ గోల్లాపిన్ని రామకృష్ణ శాస్త్రి, దీని ఆముఖంలో ఆశావాది కృషిని అభినందించారు.
- **భర్తృహరి వైరాగ్య శతి** – శ్రీ చెప్యాల రామకృష్ణారావు(కరీంనగర్ జిల్లా) పద్యానువాదమునకు తాత్పర్య వ్యాఖ్యారచన, 2014. దీనిని శ్రీ రామకృష్ణ పరమహంసకు అంకితం చేశారు. ఆచార్య రవ్వా శ్రీహరి దీనికి మున్నుడి వ్రాసారు. డా. టి. శ్రీరంగాస్వామి తమ 'ప్రసారిక' పత్రికలో (మే, 2015) సమీక్షించారు.

## 1.4.10. సంకలనాలు

- **ఆర్కెస్ట్రా** (వచన కవిత) – 1979. రాయల కళాగోష్ఠి పక్షాన 1979 లో ఆశావాది సంపాదకత్వంలో ఈ సంకలనం వెలువడింది. ఇందులో కవులు డా. కేతు బుచ్చిరెడ్డి, శ్రీ తూములూరు కార్తికేయ శర్మ, శ్రీ భూషి కృష్ణదాసు, శ్రీ బులుసు వెంకట కామేశ్వరరావు, యం,సి.నాగన్న, శ్రీ శ్రీ సప్తతి పూర్తి సందర్భాన ఆయనకిది అంకితం చేశారు. అప్పటి విశాలాంధ్ర, ఆంధ్రజ్యోతి, చంద్రకాంతి, ఆంధ్రపత్రికలు, దీనిని సమీక్షించాయి. ఆశావాది మున్నుడిలోని అభిప్రాయాలతో ఆ పత్రికలు ఏకీభవించాయి.
- **శ్రీ హనుమత్ స్తోత్ర మంజరి** – 1989 – శ్రీ దోర్నాదుల చిన్నవరదరాజులు శ్రేష్ఠి గారి అభిమతం మేరకు ఆశావాది దీనిని సంకలనం చేశారు. ఇందులో చివర 'సర్వజనగేయ! దళిత రక్షోనికాయ! అవనిజాసహాయా! శ్రీమదాంజనేయ!' అనే మకుటంతో ఆశావాది హనుమత్ స్తుతి చేస్తూ వ్రాసిన ఐదు సీస పద్యాలు ఉన్నాయి.
- **శ్రీ సుబ్రహ్మణ్య స్తోత్ర కదంబము** – 1990. – ఇది కూడా శ్రీ డి.సి. వరదరాజులు గారి ప్రేరణతో ఆశావాది సంకలనం చేసింది. ఈ రెండు గ్రంథాలు భక్తులకు ఉచితంగా పంచిపెట్టారు.

- **నడిచే పద్యం నండూరి** – 2006. – వీరి కవిత గురువులు డా. నండూరి రామకృష్ణమాచార్య. వారి ప్రగతిగీత, తారాతోరణము, ఆలోచనము మున్నగు రచనలనుండి ధారణకు ఒదిగివచ్చే భావసౌందర్యం గల 154 పద్యాలను ఎంపికచేసి 'నడిచేపద్యం నండూరి' పేర సిద్ధంచేశారు ఆశావాది ప్రకాశరావు గారు. నండూరి వారి రెండవకుమారుడు శ్రీమాన్. శోభనాద్రి దీనిని ముద్రించి ప్రచురించిరారు.
- **అవధాన సూర్యప్రభలు** (పద్యం) – 2013. ఆంధ్ర ప్రదేశ్ సంస్కృతిక మండలి – 2012 ప్రపంచ తెలుగు మహాసభల నాటికి 'వెయ్యేండ్ల పద్యానికి వందనం' అనే పేరుతో వివిధ పద్య ప్రక్రియలనుండి, ప్రాచీన కవులనుండి వంద చొప్పున ఎంపిక చేయబడిన వేయిపద్యాల సంకలనాన్ని తాత్పర్య సహితంగా తేవాలని సంకల్పించింది. ఆ బాధ్యతను వర్తమాన సాహితీవేత్తలకు అప్పగించింది. కొందరు సహకరించని కారణంగా ఆ గ్రంథం వెలికిరాలేదు. కానీ ఆశావాది తాను చేసినపని వృథా కానీక, స్వయంగా దీనిని ప్రకటించారు.

### 1.4.11. ఇతరములు

- **సుభోదిని వ్యాకరణం** – 2003 (సహ రచయిత విద్వాన్ శ్రీ సి. సుబ్బన్న, ఉరవకొండ).ఈ గ్రంథ వినిర్మాణాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం, శ్రీ వేంకటేశ్వర వేదాంత వర్ధినీ కళాశాల, సికింద్రాబాదు ప్రధానాచార్యులు డా. యన్. విద్యారణ్య అభినందించారు, ఇది వివిధ పరీక్షల తెలుగు విద్యార్థులకు కరదీపికగా ఉపకరిస్తుందన్నారు.
- **అవధాన వినోదము – సరస ప్రసంగము** – డా. ఆశావాది ప్రకాశరావు 171 అష్టావధానాలు చేశారు. దానికి సంకేతముగా అప్రస్తుత ప్రసంగ ప్రశ్నలు 171 కి తాను చెప్పిన సమాధానాలను ఈ గ్రంథంలో పొందుపరచారు. దీనిని తన సహధ్యాయుడు శ్రీ పోలేపల్లె సత్యనారాయణ శెట్టి (విశ్రాంత ఆంధ్ర భాషోపన్యాసకులు, నంద్యాల) అంకితం తీసికొని ప్రచురించారు. దీనికి మరో సహధ్యాయుడు శ్రీ యస్.డి. విజయకుమార్ (విశ్రాంత ఆంధ్రభాషోపన్యాసకులు, కడప) ముందుమాటలు వ్రాశారు.

## 1.5. ఆశావాది ప్రకాశరావు పై వెలువడిన రచనలు

- **కళ్యాణవాణి (సంకలనం)**: ఈ గ్రంథం ఆశావాది వివాహ సందర్భమున విద్వాన్ శ్రీ శాంతి నారాయణ చే కూర్చబడినది. ప్రచురణ సంవత్సరం (1970) 47 మంది కవిపండితుల,

పెద్దల పద్య గద్యాలు, రచనలో పరిశ్రమిస్తున్న శిష్యుల ఆశీర్వచనములున్నాయి. ఇది శకుంతలా ప్రచురణ, పెరవలి అనంతపురం జిల్లా నుండి వెలువడింది.

- **అక్షర కిరీటి ఆశావాది(సంకలనం)** – శ్రీ సి. రామసుబ్బారెడ్డి, అనంతపురం సంకలనం చేశారు. 2005 లో డా. ఆశావాది గారికి 62 సం. వయస్సు ముగిసిన సందర్భంగా వెలువడింది. దీనిని శ్రీ ఉషోదయ కరుణశ్రీ సాహితీ సమితి, లింగారెడ్డిపల్లె, కొత్తచెరువు మండలం వారు ప్రచురించారు.
- **అవధానచర్య ఆశావాది (సచిత్ర సంక్షిప్త పరిచయము)** – రచయిత శ్రీ మఢభూషి అనంతాచార్యులు, వెన్నెల తేజస్విని సంస్థ, హైదరాబాదు వారు 2006లో ప్రచురించారు.
- **ఆశావాది కవితాంతరంగం** – రచయిత్రి: డా. యన్. శాంతమ్మ, ఇది కర్నూలు జిల్లా రచయితల సంఘం ప్రచురణ 2008 లో వెలువడింది. ఇది కర్నూలు జిల్లా రచయితల సంఘ ప్రచురణ. ఇందులో శీర్షికలు: 1. ఆశావాది మహిళాదర్శనము. 2. ఆశావాది హృదయ సంవేదన 3. ఆశావాది సాంప్రదాయికత, 4. ఆశావాది సామాజిక స్పృహ 5. ఆశావాది దేశీయ చిత్రణ 6. ఆశావాది కులం కలకలం 7. ఆశావాది శారదార్చన 8. ఆశావాది పద్యపల్లవ ఖాది.
- **ఆశావాది రచనా దృక్పథం.** – ఆశావాది గ్రంథాలపై వెలువడిన 14 పరిశోధనా వ్యాసాల సంకలనం – దీని కూర్చినది డా. యన్. శాంతమ్మ, ఇది కర్నూలు పూర్ణచంద్రోదయ సంస్థ ప్రచురణగా 2008 లో వెలువడింది.
- **ఆశావాది గ్రంథావలోకనం(సంకలనం)** - ఆశావాది గ్రంథాలకు వ్రాసిన ముందుమాటలు, పత్రికలలో వాటిని సమీక్షించిన 56 మంది కవిపండితుల అభిప్రాయాలు ఇందులో ఉన్నాయి. దీనిని సంగ్రథనం చేసిన వారు శ్రీ ఆర్. రంగస్వామి గౌడు. ఇది కర్నూలు సుగుణాలయ సంస్థ ప్రచురణగా 2008లో వెలువడింది.
- **హిరణ్మయి** – ఇది ఆశావాది సాహితీ స్వర్ణోత్సవాల విశేషసంచికల సంపుటి. దీని సంపాదకులు డా. రాపాక ఎకంబరాచార్యులు, శ్రీ మాడభూషి అనంతాచార్యులు దీని ప్రచురణ 2009, దీని ముద్రణా వ్యయదాతలు శ్రీ కళ్ళేపు జస్వంతరావు, హైదరాబాదు. 2008లో ఆశావాదిగారికి 64వ యేట గండపెండేర సన్మానం జరిగింది. ఈ సందర్భంగా వచ్చిన కవితలు, వ్యాసాలు ఇందులో ఉన్నాయి. దీనిలో శారదాప్రస్థానం, అనంతధామం, ప్రకాశపథం అనే మూడు విభాగాలు ఉన్నాయి.

- **శారదా ప్రస్థానం**: దీని సంపాదకులు డా. మంకాల రామచంద్రుడు, ఆశావాది సుధామవంశీ దీని ముద్రణకు పయనీర్ బిల్డర్స్ లిమిటెడ్, హైదరాబాదు., ప్రతిభా కన్స్ట్రక్షన్, ప్రొద్దుటూరు., ఎ.పి.ఆర్. కన్స్ట్రక్షన్స్, ప్రొద్దుటూరు., విశ్రాంత ఆచార్య డా. ఎం.పి.ఎం. రెడ్డి, కర్నూలు., డా. ఎన్. శాంతమ్మ, శ్రీ సిగ్రా పూర్ణచంద్ దంపతులు ఆర్థిక సహాయం చేశారు.
- **అనంతధామం**: దీని సంపాదకులు డా.టి. శ్రీ రంగస్వామి, శ్రీ జాబిలి జయచంద్ర. దీని ముద్రణకు శ్రీ యాడికి నాగరాజు, ఆచార్య యు. రాజేశ్వరరావు, శ్రీ నల్లపాటి రామకృష్ణ చేయూతనందించారు.
- **ప్రకాశపథం**: దీని సంపాదకులు డా. చింతలపూడి వేంకటేశ్వర్లు, శ్రీ ఆముదాల మురళి ఈ గ్రంథ ముద్రణకు శ్రీ పుట్టపాగ శ్రీనివాస్, మహబూబ్ నగర్., హైదరాబాదు షామీర్ పేట లోని శాంతినికేతన్ రెసిడెన్షియల్ హైస్కూల్ యాజమాన్యం., అవని టెక్నాలజీ సొల్యూషన్స్, రోచెస్టర్, న్యూయార్క్ నిర్వాహకులు శ్రీ పెనకపాటి సమీర్ విరాళమిచ్చారు.
- **గండపెండేరము**: ఆశావాది చతుష్షష్టిపూర్తి సన్మానం ఇతివృత్తంగా వెల్వడిన పద్యకావ్యం – రచయిత: శ్రీ పి. హుస్సేన్ సాహెబ్, వనపర్తి(2010). శ్రీ కళామంజరి, షాద్ నగర్ వారి ప్రచురణ. ఈ గ్రంథ ముద్రణకు కర్ణాటక కొప్పల్ వాసులు శ్రీ చిలుకూరి కృష్ణమూర్తి తన భార్య కీ.శే. శశిరేఖ స్మృత్యర్థం అందజేశారు.
- **లలితా సందర్శనము** (డా. ఆశావాది పార్వతీశతకం ఆధారముగా విశ్లేషణ) – రచయిత: శ్రీ బేతపూడి రాజశేఖరరావు, గుంటూరు (2013). కర్నూలు జిల్లా ఆమదగుంట్లలోని శ్రీ లలితాంబికా ప్రచురణలు అనే సంస్థ దీనిని ప్రచురించింది.
- **నా ఆలోచనా లోచనంలో అనంత సాహితీమూర్తి ఆశావాది**: డా.పి. రమేశ్ నారాయణ, అనంతపురం(2013). దీని ముద్రణ బాధ్యత హైదరాబాదు – క్షీరసాగర సాహితీ సమితి వహించింది.
- **ప్రియంవద(సంకలనం)** – శ్రీ బోలుగద్దె అనిల్ కుమార్ – ఇదుపులపాయ (2015) (వివిధ సందర్భాలలో డా. ఆశావాది గారికి 86 మంది కవులు అందించిన కవితా కైవారాలు 9 సంస్థలు సమర్పించిన సన్మానపత్రాలు ఉన్నాయి). దీనిని కూడ కర్నూలు జిల్లా అమడ గుండ్ల లోని శ్రీ లలితాంబికా ప్రచురణలు అనే సంస్థ ప్రచురించింది.
- **లోకలీలావలోకనము**: 104 పుటల ఈ గ్రంథాన్ని నంద్యాల సూరన సాహిత్యసంఘం 2016 లో ప్రచురించింది. దీని కర్త విశ్రాంత ఆంధ్రభాషోపన్యాసకులు శ్రీ పోలెపల్లె

సత్యనారాయనశెట్టి. ఆశావాది గారి బాల్య రచనయైన లోకలీలాసూక్తములోని 120 పద్యాలకు వ్యాఖ్య రాసినారు.

- **కనకాభిషేకము –** ఒంటెద్దు రామలింగారెడ్డి గారిచే విరచితమై 2016 లో ప్రకటింపబడిన ఈ గ్రంథంలో ఆశావాదివారి కనకాభిషేక కథనము ఇతివృత్తంగా కలదు.
- **ప్రకాశ ప్రదీపనము**. (డా. ఆశావాది సప్తతి దర్పణము) – 2017, 70 మంది వ్రాసిన సాహితీ విశ్లేషణా వ్యాసాలు, గ్రంథసమీక్షలు, కవితలు ఇందులో ఉన్నాయి.
- **అభ్యుదయ భావుకుడు ఆశావాది –** 2017 లో డా. చిట్యాల దేవేంద్రప్ప గారు వ్రాసిన ఈ గ్రంథం ఆశావాది వారి అంతరంగాతరంగాల ఆధారంగా రచించబడింది.
- **డా. ఆశావాది వాఙ్మయ సూచిక –** 2017 లో బోలుగద్దె అనిల్ కుమార్ వ్రాసిన ఈ గ్రంథంలో ఆశావాది వారి విద్యాత్మిక ప్రస్థానాన్ని వివరించటం జరిగింది
- **డా. ఆశావాది ప్రకాశరావు గారి సారస్వత సమ్యగ్వీక్షణం**: 2017 లో ఆశావాది ప్రకాశరావు పై జరిగిన జాతీయ సదస్సులో పరిశోధకులు సమర్పించిన పరిశోధన పత్రాల సంకలనం.

## 1.6. ఆశావాది అంకితంగొన్న గ్రంథాలు

- **భావవీధి** (పద్యకవిత) – శ్రీ యన్. యం. సహాయాచారి, రాజమండ్రి – 1982.
- **కోడి కూతేసింది** (వచనకవిత)– శ్రీ బెల్లూరి శ్రీనివాసమూర్తి, కుంటిమద్ది – 1983.
- **చంద్రహా** (నాటకం) – శ్రీ రాప్తాటి ఓబిరెడ్డి, కల్లమడి – 1985.
- **హృదయనాదం** (వచనకవిత) – కమలా కళానికేతన్, పత్తికొండ –1986
- **కడలి కెరటం** (వచన కవిత) – శ్రీ సవ్వప్ప గారి ఈరన్న, పత్తికొండ – 1987
- **తెలుగు రవలు** (పద్యకవిత) – శ్రీ దాదన చిన్నయ్య, గుంతకల్లు–1993.
- **ప్రసవ వేదన** (పద్యకవిత) – శ్రీ మేడికుర్తి పుల్లయ్య, పెనుకచర్ల – 2003 .
- **ముకుందభావన** (పద్య కవిత) – శ్రీ యం.పెద్దన్న ముకుందాపురం – 2006.
- **బంగారు బాటలు** (వచనకవిత) – శ్రీ ఎక్కలూరు బాలయ్య, అనంతపురం – 2007.
- **లోకం పోకడ** – 2 (పద్య కవిత) – శ్రీ సవ్వప్ప గారి ఈరన్న, పత్తికొండ – 2007
- **భావగీతి**(పద్యకవిత) – శ్రీ యం.పి. జానుకవి, గుంటూరు – 2008.
- **సర్వధారి** (వచనకవిత) – శ్రీ లేఖ సాహితి, వరంగల్లు – 2008.
- **శ్రీ కృష్ణ విరహగీతి** (పద్యకవిత) – శ్రీ చెప్యాల రామకృష్ణారావు, హైదరాబాదు.–2009

- **రాచబాట**( పద్యకవిత) – శ్రీ ఈశ్వరప్ప రాయల్, అనంతపురం – 2016

## 1.7. ఆశావాది ప్రకాశరావు పై పూర్వ పరిశోధనలు

- **ఆశావాది ప్రకాశరావు సాహిత్యం – అనుశీలన** (2004 దాకా) 2009 – డా. మంకాల రామచంద్రుడు, పి.హెచ్.డి., పరిశోధన సిద్ధాంత గ్రంథము (ముద్రితము).
- వీరు సేకరించి పరిష్కరించి ప్రప్రథమంగా ప్రచురించిన **'తాళ్ళపాక అన్నమయ్య – చెల్లపిళ్లరాయ చరిత్రము (బీబీ నాంచారు కళ్యాణ గాథ)** పై శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో శ్రీ కే.రామాంజనేయులు 1990 లో ఎం.ఫిల్., కై పరిశోధన చేశారు.
- ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పంలో **'ఆశావాది సాహితీ వరివస్య'** అనే అంశంపై ఆచార్య బూదాటి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో శ్రీమతి యం. నాగరత్నమ్మ (తెలుగు ఉపన్యాసకులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, పలమనేరు) పి.హెచ్.డి., పరిశోధనకు 2016 లో పేరు నమోదు చేసికొన్నారు.

## 1.8. బిరుదులు

- **అవధాన కిశోర** : 1965 శ్రీ కృష్ణదేవరాయ గ్రంథమాల, హిందూపురం "కవితిలక" శ్రీ కల్లూరు అహోబళ రావు గారిచే 1965లో సత్కరించబడ్డారు.
- **అవధాన కోకిల** : చైతన్య కళాభారతి, రాయదుర్గం "ఉభయభాషా భాస్కర" శ్రీ కలుగోడు అశ్వత్థరావు చేతుల మీదుగా 1970లో సన్మానించబడ్డారు.
- **పండిత మిత్ర** : శ్రీశైల జగద్గురు పీఠము, గుంతకల్లు "విద్యావిభూషణ" శ్రీ భోగిసెట్టి జూగుప్ప I.A.S. గారిచే 1978 లో బిరుదు అంకితంగొన్నారు
- **అభినవ సాహితీ సోమయాజి** : నందూరి శిష్య సమితి, అనంతపురం డా. నందూరి రామకృష్ణమాచార్య గారిచేత 1981లో సత్కరించబడ్డారు.
- **కళా తపస్వి** : జై భారత్ కళానికేతన్, పత్తికొండ మండల పరిషదధ్యక్షులు – శ్రీ. పి. అయ్యపురెడ్డి గారిచేత బిరుదును1988లో అంది పుచ్చుకున్నారు.
- **శారదా తనయ** : ఆంధ్ర సంఘం, తిరుత్తణి, తమిళనాడు "ప్రముఖ న్యాయవాది" శ్రీ పుణ్యం శివపార్థ సారథి గారిచేత 1988లో సన్మానింపబడ్డారు.

- **అవధానాచార్య :** బద్దెన కళాపీఠము, బద్వేలు సంస్కృత విద్వాంసులు శ్రీ అయలావజ్ఝల రామకృష్ణ శర్మ గారిచేత 1996లో సత్కారం పొందారు.
- **వాణీ వరపుత్ర** : భాగ్యలక్ష్మి ఫౌండేషన్, బద్వేలు మాన్యమంత్రి శ్రీ బిజివేముల వేమారెడ్డి గారిచేత 2001లో ఈ బిరుదును పొందారు.
- **అపర జాషువా** : జిల్లా రచయితల సంఘం, కడప శ్రీ 'సత్యాగ్ని' షేక్ హుస్సేన్ గారిచేత 2001లో సన్మానంతో గౌరవించబడ్డారు.
- **మధుర కవి** : యస్సీ రైల్వే పోస్టల్ ఉద్యోగుల సంఘం, గుంతకల్లు శ్రీ బేతపూడి రాజశేఖరరావు గారిచేత 2001లో సత్కరించబడ్డారు.
- **సాహితీ రత్న** : తెలుగు కళాస్రవంతి సంఘము, కర్నూలు ఆచార్య యం.పి. ముద్దులేటిరెడ్డి గారిచే 2010లో బిరుదాంకితులయ్యారు.
- **సారస్వత సమ్రాట్** : కమలా కళానికేతన్, పత్తికొండ విద్వాన్ దాదాన చిన్నయ్య గారిచే 2010లో బిరుదు పొందారు.
- **సహస్ర సభా సౌరభ** : పెండ్యాల నృత్యభారతి, హైదరాబాదు డా. కె.వి. రమణాచారి, ఐ.ఎ.ఎస్, గారిచే 2011లో సన్మానం పొందారు.

## 1.9. పురస్కారాలు, సన్మానాలు

- **రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ గారిచే బాలకవిగా ఆశీర్వాద స్వీకారము**(1962).
- **శ్రీ అమిలినేని కొండప్ప రజతోత్సవ స్మారక మతసామరస్య ధర్మనిధి పురస్కారము**, ప్రభుత్వ కళాశాల, అనంతపురం(1964).
- **శ్రీమతి ఎన్.వి. మీనాక్షి సుందరం స్మారక పోతన ధర్మనిధి పురస్కారము,** ప్రభుత్వ కళాశాల, అనంతపురం(1965).
- **ప్రభుత్వ సాంఘీక సంక్షేమ కళాశాల విద్యార్థుల వసతిగృహ ఆదర్శ విద్యార్థి పురస్కాము** – మాన్యశ్రీ ఫాథర్ విన్సెంట్ ఫెరర్ చే(1968).
- **వర్ణాంతర వివాహ సమస్యను 'ఆనందజ్యోతి' పేరుతో నాటకంగా రూపొందించి, ప్రదర్శింప చేసినందుకు జిల్లా కలెక్టర్ చే సత్కారం** (1969).
- **కందుకూరి వీరేశలింగం శతజయంతి సన్మానము –** భారతీ సాహితీ సమితి, గుంతకల్లు, పద్మభూషణ్ డా.బోయి భీమన్నగారిచే (1974).

- **శ్రీ కృష్ణదేవరాయల పట్టాభిషేక ఉత్సవ సన్మానము –** ఆంధ్ర సాంస్కృతిక సమితి, హోసురు, తమిళనాడు (1981).
- **'తెలుగు వెలుగు'పురస్కారము** – ఆం. ప్ర. హరిజన మహాసభలు, సంఘీక సంక్షేమ శాఖ అధ్వర్యం, హైదరాబాదు. కేంద్రమంత్రి శ్రీ బాబూ జగజ్జీవన్ రాం & ఆం.ప్ర. రాష్ట్రమంత్రి **శ్రీ భాట్టం శ్రీరామమూర్తి** గార్లచే (1976).
- **ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ రజతోత్సవ సత్కారం**, హైదరాబాదు. అకాడమి అధ్యక్షులు, **మాజీ గవర్నర్ డా. బెజవాడ గోపాలరెడ్డి గారిచే**(1982).
- **శత జయంతి కవుల స్మారక పురస్కారము –** కళా కౌముది కళా సంస్థ, రాజంపేట, కడప జిల్లా(1984).
- **ఆర్.కె. గుప్తా అవార్డు –** తెలుగు కళా సమితి, మడకశిర, అనంతపురం జిల్లా (1985).
- **రాష్ట్రకవి సత్కారం**, తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాదు **– ముఖ్యమంత్రి శ్రీ నందమూరి తారక రామారావు గారిచే(1986).**
- **ఉత్తమ సిద్దాంత గ్రంథ రచనా పురస్కారము –** ఎఱ్ఱన పీఠం, ఒంగోలు**, ప్రకాశం జిల్లా కలెక్టర్ డా. జయప్రకాశ్ నారాయణ గారిచే (1987).**
- **మండలమాణిక్యాలు పురస్కారము –** లలితా కళా పరిషత్, అనంతపురం జిల్లా **జాయింట్ కలెక్టర్ శ్రీ కాడ్మియాల్ గారిచే.(1991).**
- **శ్రీ శీరిపి ఆంజనేయులు స్మారక 'సాహిత్య సరస్వతి' పురస్కారము –** కళాజ్యోతి, ధర్మవరం. అనంతపురం **జాయింట్ కలెక్టర్ శ్రీ రోశయ్య** గారెచే (1992).
- **విశిష్ట అధ్యాపక పురస్కారము –** ఆం.ప్ర. ప్రభుత్వ **ఉన్నత విద్యాశాఖ మంత్రి శ్రీ నేదురుమల్లి జనార్ధన రెడ్డి** గారిచే(1992).
- **'కళాబంధు' విశిష్ట సాహితీ పురస్కారము –** డా.టి. సుబ్బరామరెడ్డి., ఆల్ ఇండియా ఫ్యాన్స్ అసోసియేషన్ ఫెడరేషన్ – విజయవాడ(1993).
- **'ఉగాది పురస్కారము' –** రాష్ట్ర సాంస్కృతిక శాఖ, హైదరాబాదు **– ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి** గారెచే (1994).
- **శతావధాని కార్యంపూడి రాజమన్నారు ధర్మనిధి ప్రతిభా పురస్కారము –** తెలుగు విశ్వవిద్యాలయము, హైదరాబాదు **యుగకవి డా. గుంటూరు శేషేంద్ర శార్మ** గారిచే (1995).

- **పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు శత జయంత్యుత్సవ విశిష్ట సన్మానము**, లలితకళా పరిషత్, అనంతపురం జిల్లా, **ఆచార్య విశ్వనాథ అరుణాచలం, విశ్వవిద్యాలయ ఉపకులపతి** గారిచే (1996).
- **శ్రీ కోట పున్నయ్య ధర్మనిధి పురస్కారము** – బెంగుళూరు విశ్వవిద్యాలయం – (తెలుగు భాష విభాగం), **ఆచార్య తంగిరాల సుబ్బారావు** గారిచే(1996).
- **మాదిగ సాహిత్య వేదిక పురస్కారము**, సెంట్రల్ యునివర్సిటీ విద్యార్థి సంఘము, హైదరాబాదు, **శ్రీమతి ప్రతిభా భారతి** గారిచే(1997).
- **'కవిరత్న' పాలాది లక్ష్మీకాంతం శ్రేష్టి షష్టిపూర్తి పురస్కారము** – రాష్ట్ర ఆర్యవైశ్య సంఘ సమాఖ్య – కడప.(1998)
- **శ్రీ చింతకుంట వేంకటసుబ్బయ్య స్మారక పురస్కారము** – సి.వి.యస్. గ్రూప్ అఫ్ కంపనీస్, ప్రొద్దుటూరు. **డా.సి.వి. సుబ్బన్న శతావధాని** గారిచే(1998).
- **శాతావధానుల పురస్కారము** – శ్రీ దోమా వేంకటస్వామిగుప్త సాహిత్యపీఠం, కడప. ప్రొద్దుటూరు పురపాలక సంఘ మాజీ అధ్యక్షులు, శ్రీ కామిసెట్టి సుబ్బరవుచే.(1998)
- **'సాహితీ సుత్రామ' శ్రీ రాపాక ఏకంబరాచార్య ఆత్మీయ సత్కారము**, పదవీ విరమణ సందర్భము, హైదారాబాద్.(1998)
- **సంక్రాంతి పురస్కారము** - జ్పుష్పగిరి సంస్థానం ట్రస్ట్, కడప. **ప్రముఖ చలనచిత్ర నడులు శ్రీ జే.వి. రమణమూర్తి** గారెచే.(1999)
- **అనంత ఆణిముత్యాలు పురస్కారము** – సాహితీ గగన్ మహల్, పెనుకొండ.(2000)
- **ఉత్తమ సాహితీ సేవా పురస్కారము** – సర్దార్జీ ఫ్రెండ్స్ ఆర్ట్స్, ప్రొద్దుటూరు. **ప్రముఖ చలన చిత్ర నటులు శ్రీ సుమన్ సమక్షం లో** (2000).
- **విద్యారంగ సేవా పురస్కారము**. ఆర్.డి.వో. కార్యాలయం, పెనుకొండ – (2000).
- **గౌరవ డాక్టరేట్ (అవధాన రంగము)** – పొట్టి శ్రీ రాములు తెలుగు విశ్వవిద్యాలయం, **గవర్నర్ డా. సి.రంగరాజన్** గారిచే, **జ్ఞానపీఠ పురస్కార గ్రహీత ఆచార్య యు.ఆర్. అనంతమూర్తి** గారి సమక్షంలో(2000).
- **ఉత్తమ అవధాని పురస్కారము** – తెనుగు భారతీ సాహిత్యపరిషత్, ఉయ్యూరు. **కృష్ణాజిల్లా కలెక్టర్ మీనా గారిచేత (2001).**

- **స్వర్ణ భారతి పురస్కారము** – స్వర్ణ భారతి సాహిత్య వేదిక (బాలాజీ విద్యావిహార్) – హిందూ పురం(2001).
- **విశిష్ట సాహిత్య సేవా పురస్కారము (వాణీ వరపుత్ర బిరుద ప్రదానము)** – భాగ్యలక్ష్మీ ఫౌండేషన్, బద్వేల్. **దైవజ్ఞ శ్రీ అయిలావజ్ఝల రామకృష్ణశాస్త్రి** సమక్షంలో(2001).
- **శతజయంతి పురస్కారము** – శ్రీ రాజరాజనరేంద్ర ఆంధ్ర భాష నిలయం – హన్మకొండ (2001).
- **భాషాభిజ్ఞ పురస్కారము** – ఆం.ప్ర. అధికార భాషాసంఘం – రాష్ట్రస్థాయి సభలు, **ముఖ్యమంత్రి శ్రీ నార చంద్రబాబు నాయుడు** గారిచేత(2001).
- **విశిష్ట కవి సన్మానం** – ఆ.ప్ర. అధికార భాష సంఘం – జిల్లా స్థాయి సభలు అం.ప్ర.అ.భా. సంఘ సభ్యులు **డా.టి.యల్.గురప్ప చౌదరి** గారిచేత(2003).
- **ధూర్జటి కలాపీఠము & శారదా కళాసమితి ఆత్మీయ పురస్కారము** – శతావధాని దోమా వెంకటస్వామి గుప్త స్మారకము – విజయవాడ.(2002).
- **నండూరి రామకృష్ణమాచార్య సాహిత్య పీఠ ప్రథమ సత్కారము,** హైదరాబాదు. శ్రీ పి.వి.ఆర్.కె. ప్రసాద్, ఐ.ఎ.యస్. గారిచేత.(2004).
- **శ్రీమతి సుభద్రాకుమారీ చౌహాన్ శతజయంతి పురస్కారము**, పానిపట్(2004).
- **తిరుమల తిరుపతి దేవస్థాన విశిష్ట సన్మానము** – అన్నమాచార్య జయంతి ఉత్సవాలు, అనంతపురం శాఖ(2004).
- **గాంధేయ కవి పురస్కారము**. హరిజన సేవక్ సంఘ్ (ఆం.ప్ర.) విజయవాడ సభలో **రాష్ట్ర గవర్నర్ సుశీల్ కుమార్ షిండే** గారిచేత – ఆ సందర్భంగా విడుదలైన "Gandhism need of the hour" (Souvenir) లో ఆశావాది గారి ప్రస్తావన కలదు.(2005).
- **'కవిత్వవేది'** పురస్కారము – **శ్రీ కల్లూరు వేంకటనారాయణరావు స్మారకము – అనంత కళాపీఠము, లిటిల్ ఫ్లవర్ ఎడ్యుకేషనల్ సొసైటి – అనంతపురం**. శ్రీ సాయిబాబా జాతీయ విద్యాసంస్థల సంచాలకులు శ్రీ పి.యల్.యన్ .రెడ్డి గారిచే(2005).
- **శ్రీ గౌతరాజు సాహితీ పురస్కారము,** ('అవధాన చాటువులు' గ్రంథ ముద్రణా రూపముగా) మల్కాజ్ గిరి, హైదరాబాదు.(2006).
- **సమగ్ర జీవిత సాఫల్య పురస్కారము** – ఆరాధనా & ప్లానో గ్రాఫర్స్, హైదరాబాదు. **జస్టిస్ బి.ఎన్.స్వామి** గారిచే.(2006).

- **అవధాన శిరోమణుల పురస్కారము** – లోక్ నాయక ఫౌండేషన్, విశాఖపట్నం, సద్గురు **శ్రీ శ్రీ శ్రీ శివానంద మూర్తి** గారి సమక్షంలో(2007).
- **దగ్గుపాటి వేంకటేశ్వరరావు గారి ఆత్మీయ పురస్కారము**, విశాఖపట్నం (డా. మేడసాని గండపెండేర సన్మాన సందర్భం) రాజ్యసభ సభ్యులు **పద్మశ్రీ డా. యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ గారి**చే. (2007).
- **స్వర్ణ గండపెండేర సన్మానము.** – కీ.శే.కుంచం బదరీనారాయణ, లలితమ్మ దంపతుల స్మారకం – వారి కుమారుడు శ్రీ కుంచం అశ్వత్థయ్య గారిచేత, **డా. సి.వి.సుబ్బన్న శతావధాని, ఆచార్య యస్. గంగప్ప** గారి సమక్షంలో.(2008).
- **ఆచార్య అక్కిరాజు రమాపతిరావు గారి జన్మదిన హార్దిక పురస్కారము**, హైదరాబాదు.(2008).
- **శ్రీమతి రామాపురం నరసమ్మ (డోన్) స్మారక రాంకవ పురస్కారము** – వారి కుమారుడు శ్రీ ఆర్. రంగస్వామి గౌడ్ గారిచే. ఆశావాది చతుష్షష్టిపూర్తి సందర్భము.(2008).
- **మురళీ కృష్ణ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ హార్దిక పురస్కారము** – అమీర్పేట్, హైదరాబాదు, శ్రీ కల్లెపు జశ్వంతరావు గారిచే.(2009).
- **క్షీరసాగర సాహితీ సమితి, ఆత్మీయ పురస్కారము**, శ్రీ లక్ష్మీ ఇంజనీరింగ్ కంపెనీ, సోమాజిగూడ, హైదరాబాదు చే.(2009).
- **రజత హస్త కంకణ ప్రదానము** – 'అనంత అన్నమయ్య' శ్రీ ఘట్టమరాజు మారుతీరావు కుటుంబము – హిందూపురం వారిచే.(2010).
- **'సృజన' సాహితీ పురస్కారము** – కీ.శే.గాడేపల్లి కుక్కుటేశ్వర రావు స్మారకం, అద్దంకి, ప్రకాశం జిల్లా. సాహితీవేత్త శ్రీ సన్నిధానం నరసింహశర్మ & ప్రసిద్ధ కవి శ్రీ గాడేపల్లి సీతారామయ్య గారలచే(2010).
- **భారతీయ జీవన సాఫల్య పురస్కారము** (వాచస్పతి పార్వెళ్ళ గోపాలకృష్ణ అవధాని స్మారకం) – సర్వ వైదిక సంస్థానము వరాహక్షేత్రం – కరీంనగర్. **ప్రముఖ సంస్కృత విద్వాంసులు డా. భాష్యం విజయసారథి** గారిచే (2010).
- **శతావధాని డా. భూతపురి సుబ్రహ్మణ్య శర్మ స్మారక పురస్కారము** – అల్లసాని పెద్దన సాహిత్యపీఠము – కడప, శ్రీ కరణం బాలసుబ్రహ్మణ్యం పిళ్ళై గార్లచే (2010).

* **కీ.శే. డా. శనగవరపు రవిశంకర హృషీకేశశర్మ పురస్కారము**, నార్త్ లాలాగూడ, హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ **ప్రిన్సిపల్ సెక్రటరి, డా.కె.వి. రమణాచారి** గారిచే.(2011).
* **"అభినవ పోతన" వానమామలై వరదాచార్య శతజయంతి పురస్కారము**, తిరుపతి, **టిటిడి. కార్య నిర్వాహణాధికారి శ్రీ. ఇ.వి. సుబ్రహ్మణ్యం** గారిచే.(2011).
* **"మహావక్త" డా. దివాకర్ల వెంకటావధాని శతజయంతి పురస్కారము**, అనంతపురం, **డా. రొద్దం ప్రభాకర రావు, రిటైర్డ్ డి.జి.పి.** గారిచే.(2011).
* **'కళారత్న' (హంస) – 2011 పురస్కారము (అవధాన రంగము)** – ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక మండలి, హైదరాబాదు, **ముఖ్యమంత్రి శ్రీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి & మంత్రి శ్రీ వట్టి వసంత్ కుమార్** గారల చే.(2012).
* **మహావధాని సమ్మేళన పురస్కారము** – ప్రపంచ తెలుగుమహాసభలు, తిరుపతి, **ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక శాఖ సంచాలకులు డా. రాళ్ళబండి కవితా ప్రసాద్** గారిచే.(2012).
* **ద్వాదశ వసంతోత్సవ సాహిత్య విశిష్ట పురస్కారము** – మల్లవరపు జాన్ మధురకవితా భారతి, ఒంగోలు, **ప్రసిద్ధ నాట్యావధాని డా. ధారా రామనాథ శర్మ** గారి సమక్షంలో.(2013).
* **వాగీశ్వరీ వార్షికోత్సవ సత్కారము** – శ్రీ. సరస్వతీ క్షేత్రము, అనంతసాగర్, మెదక్ జిల్లా, శ్రీ అష్టకాల లక్ష్మీ నరసింహశర్మ గారిచే.(2013).
* **శ్రీ రామనవమి ప్రతిభా పురస్కారము** – సనాతనధర్మ ఛారిటబుల్ ట్రస్ట్, సికింద్రాబాదు, **జస్టిస్ చంద్ర కుమార్** గారిచే, సద్గురువు శ్రీ కందుకూరి శివానందమూర్తి గారి ఆశీస్సులతో.(2013).
* **కీ.శే. 'కవి పాదుషా' పువ్వాడ శేషగిరి రావు స్మారక సాహిత్య పురస్కారము** (పద్య కవిత)– ఆంధ్ర సారస్వత సమితి, మచిలీపట్నము, శ్రీ పువ్వాడ తిక్కనసోమయాజి గారిచేత, **మాన్య మంత్రివర్యులు శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ గారి సమక్షంలో**.(2013).
* **ఆంధ్ర సారస్వత పరిషత్ సప్తతి సమాపనోత్సవ విశిష్ట సన్మానము** – జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, మాజీ రాజ్యసభ సభ్యులు డా. సి. నారాయణరెడ్డి గారిచేత. పద్మశ్రీ ఆచార్య పుల్లెల శ్రీ రామచంద్రుడు, శ్రీ కపిలవాయి లింగమూర్తి గారలతో పాటు.(2013).
* **జాషువా ఉత్తమ పద్యకవితా పురస్కారము (లక్ష రూపాయల నగదు)**– పద్మభూషణ్ డా. గుఱ్ఱంజాషువా పరిశోధన కేంద్రం, తెలుగు అకాడమి, హైదరాబాదు. (2013)– **ఆం.ప్ర. ఉపముఖ్యమంత్రి శ్రీ దామోదర రాజనర్సింహ గారిచే.**(118 వ జాషువా జయంతి సందర్భం)

- **తెలుగు భాషోద్యమకారుల ప్రతిభా పురస్కారము** (మచిలీపట్నం) – **గిడుగు రామమూర్తి పంతులు స్మారకం** పట్టాభి కలాపీఠం. విజయవాడ, గిడుగు మనుమరాలు శ్రీమతి మాలతి దంపతులుచే.(2013).
- **తెలుగు వాఙ్మయ ప్రగతి రత్నాలు పురస్కారము** – తెలుగు భాష పరిరక్షణ సమితి – పుంగనూరు (చిత్తూరు జిల్లా), తెలుగు అకాడమి సంచాలకులు ఆచార్య కె. యాదగిరి సమక్షంలో.(2014).
- **'కవిచకోర చంద్రోదయ' కళా ప్రపూర్ణ డా. పైడి లక్ష్మయ్య స్మారక సాహిత్య పురస్కారము** – రసమయి సంస్థ ఆధ్వర్యము, హైదరాబాదు, **ఆం.ప్ర. ఉపముఖ్యమంత్రి శ్రీ కె.యి. కృష్ణమూర్తి & పార్లమెంటు సభ్యులు మాన్యశ్రీ బండారు దత్తాత్రేయ** గారిచే.(2014).
- **అత్యుత్తమ ప్రతిభావంతులుగా గుర్తింపు** – జెన్నె మాణిక్యమ్మ పబ్లికేషన్స్, అక్షర న్యూస్ మాసపత్రిక, అనంతపురం వారిచే, (2014).
- **కనకాభిషేక సత్కారము** – క్షీరసాగర సాహితీ సమితి, సోమాజిగూడ, హైదరాబాదు వారిచే, **మాజీమంత్రి శ్రీ తక్కళ్ళపల్లి పురుషోత్తమరావు** గారి సమక్షంలో, కళ్ళేపుత్రయం, శ్రీ సాగరరావు, శ్రీ జశ్వంతరావు, శ్రీ రామారావు గారిచే.(2014).
- **జీవిత సాఫల్య పురస్కారం** – లలిత కళాభిరామ పించము, హైదరాబాదు (2015).
- **కళాసేవ విశిష్ట సన్మానము** – డ్రీం చిల్డ్రన్ ఆర్ట్స్ అకాడమి, విజయవాడ – తృతీయ అఖిలభారత బాల, యువకుల కళాప్రదర్శన – 2015 మార్చి
- **ఆశావాది సప్తతి సమాపన విశిష్ట సన్మానము** – శ్రీ వాణీ విద్యాలయ సంస్థ, తాడిపత్రి (2015).
- **కీ.శే. డి.ఎ.ఎల్.ఎన్.మూర్తి కవి పురస్కారము** – శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషనిలయము, హైదరాబాదు. **ఆంధ్రప్రదేశ్ అధికార భాషాసంఘం అధ్యక్షులు బృహత్ ద్విసహస్రావధాని డా. మాడుగుల నాగఫణి శర్మ** గారిచే.(2015).
- **జీవిత సాఫల్య పురస్కారము** – బేతపూడి సాహితీసుధ, గోరంట్ల, గుంటూరు జిల్లా (2016).
- **శ్రీ తాటిమాను నారయణరెడ్డి స్మారక ఉత్తమ పద్యకవి పురస్కారము** – సూరన సాహిత్య సంఘము, నంద్యాల, కర్నూలు జిల్లా (2016).
- **విశిష్ట అవధాని సన్మానము** – శ్రీ రామానుజ సహస్రాబ్ది మహోత్సవముల సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్నజీయర్ స్వామి వారి కరకమలముల మీదుగా జీయర్ ఇంటిగ్రేటెడ్ వేదిక్ అకాడమి, ముచింతల్ రోడ్, హైదరాబాదు.(2016).

- **ఆశావాది గ్రంథాల ఆవిష్కరణ బృహత్ సన్మానము** – పూర్వ విద్యార్థులు గురువందన కార్యక్రమము, గుంతకల్.(2017).
- **రజతకిరీటధారణ సన్మానం** – డా. చిట్యాల దేవేంద్రప్ప మరియు కొమ్మి విజయలక్ష్మి చే – కర్నూలు పట్టణం.(2017).
- **గడియారం వెంకట శేషశాస్త్రి స్మారక పురస్కారం** – సాహిత్య వేదిక, కడప(2019).
- **స్వర్గీయ శ్రీ స్వర్ణ నరసింహం – శ్రీమతి సుబ్బమ్మ గార్ల స్మారక ఉత్తమ కావ్య రచనా పురస్కారం** – స్వర్ణ సాహితీ సమితి సింగరాయకొండ, ప్రకాశం జిల్లా (2020).
- **భారత ప్రభుత్వం నుండి పద్మశ్రీ పురస్కారం** పొందారు. (2021).

ఆశావాది ప్రకాశరావు విమర్శకుడిగా, పరిశోధకుడిగా, తాళపత్ర గ్రంథాల పరిష్కర్తగా, ఎన్నో గ్రంథాల సమీక్షకుడిగా, సంపాదకుడిగా, వక్తగా, వ్యాసకర్తగా తెలుగుభాషా మతల్లికి ఎనలేని సేవచేశాడు. ఎన్నో సాహితీ సంస్థలు స్థాపించి నిర్వహించినాడు. ఎందరో శిష్యులను ప్రోత్సహించి, చేరదీసి అవధానులుగా, కవులుగా తీర్చిదిద్దాడు. వేయికిపైగా సభలకు అధ్యక్షత వహించి "సహస్ర సభా సౌరభుడు" గా ప్రశంసలు అందుకున్నాడు. ఆకాశవాణీ కార్యక్రమ ప్రసంగాల ద్వారా తన వాక్పరిమళాలను ఆంధ్ర దేశపు శ్రోతలచే ఆస్వాదింప చేశాడు. మరుగున పడి ఉన్న గ్రంథాలను, అజ్ఞాత రచయితల గ్రంథాలను తమ సంస్థ ద్వారా ప్రచురించి వెలుగులోనికి తీసుకొని వచ్చాడు. వీరు చేసిన కృషికి ఫలితంగా ఉభయ తెలుగు రాష్ట్రాలలో ప్రసిద్ధులైనటువంటి ప్రతి పండితుడి పేరు మీద స్థాపించబడిన పురస్కారాలు వీరిని వరించాయి.

# అధ్యాయం – 2
# వివేక పునీత నివేదిత ఇతివృత్తం

ఆశావాది ప్రకాశరావు సోదరి నివేదిత మీద రాసిన కావ్యం వివేక పునీత నివేదిత. తెలుగు సాహిత్యంలో ఇప్పటివరకూ నివేదిత మీద ఎవరు ఒక పద్యం కూడా రాయలేదు. నివేదిత కథ అందరికీ తెలిసినదే అయినా మొట్టమొదటి కవిగా ప్రకాశరావు నిలిచిపోతారు. ఆశావాది తన కావ్యానికి వివేక పునీత నివేదిత అని పేరు పెట్టడంలో అంతరార్థం లేకపోలేదు. ఇక్కడ వివేక అంటే వివేకానందుని బోధనల వలన పునీత అంటే పవిత్రమైన భావాలు గల వనితగా రూపొందిన నివేదిత అనే అర్థం గోచరమవుతుంది.

నివేదిత అసలు పేరు మార్గరెట్ ఎలిజబెత్ నోబెల్. ఈమె ఒకసారి చికాగో సర్వమత మహాసభలకు భారత దేశం నుండి రాయభారిగా వెళ్లి, భారతదేశ ఔన్నత్యం గూర్చి అందులోని అద్యాత్మ జ్ఞానాన్ని, వేద సౌరభాన్ని, పురాణాల సారాన్ని, విశ్వవేదిక మీద ఆవిష్కరింపజేసిన వివేకానందుని సందేశాలను విని, అంతరార్థాన్ని గ్రహించి ఆయనకు శిష్యురాలిగా మారింది. స్వామీజీ ద్వారా భారతదేశ గొప్పతనాన్ని తెలుసుకుని ఇక్కడి ప్రజలకు సేవచేయాలని సదుద్దేశంతో వివేకానందుని పిలుపు మేర భారతదేశానికి వచ్చి తన జీవితాన్ని ఈ దేశ సేవకు అంకితం చేసి ఈ దేశ స్వాతంత్రోద్యమంలో పాల్గొని ఈ జాతి మూసలో ఒదిగిపోయింది.

## 2.0 కృతి ప్రదానం

వివేక పునీత నివేదిత పద్యకావ్యాన్ని ఆశావాది ప్రకాశరావు గౌతరాజు హనుమంతరావుకు అంకితం ఇచ్చారు. ఇందులో కృతిస్వీకర్త గుణగణాలను గూర్చి ప్రస్తావించారు.

తే.గీ.     సర్వమత సహనమ్మున సాగినావు
భాష లెన్నియో తుదముట్ట పుట్టినావు
స్నేహశీలత నెల్లర చెలగినావు
దాన మిడితివి ధనమును దాచుకొనక (వి.ని.కృతి.5)

పై పద్యంలో ఆశావాది గౌతరాజు హనుమంతరావులోని పరమతసహనాన్ని, బహుభాషాపరిజ్ఞానాన్ని, స్నేహశీలతను వివరిస్తూ 'దాన మిడితివి ధనమును దాచుకొనక' అనే పద్య

పాదంలో కావ్యాన్ని సర్వ సంపదగా భావించడంలో అంతరార్థం లేకపోలేదు. అది ఏమిటనగా కవులకు వారి రచనలే సర్వస్వమనే నిగూఢతను ఇందులో కవి వ్యక్తపరుస్తున్నాడు.

## 2.1. అవతారిక

అవతారిక అంటే దైవమైన హృదయకేంద్రం నుండి పొంగి పొరలే సుధామయోక్తులు జాల్వారటానికి అది మొదటి తూము. (ప్రబంధ విద్య – తుమ్మపూడి కోటేశ్వరరావు. పుట: 46). సాధారణంగా కవులు కృత్యాదిలో ఇష్టదేవతా ప్రార్థనా, గణపతిస్తవం, సరస్వతీ స్తుతి చేయడం అనాదిగా వస్తున్నా సంప్రదాయం. కవికుల గురువు కాళిదాసు తన కుమారసంభవ కావ్యారంభంలో "వాగర్థావివ సంపృక్తౌ వాగర్థ ప్రతిపత్తయే" అంటూ వాక్కు అర్థముల వలె ఏకమై యున్నట్టి పార్వతీ పరమేశ్వరులను వాగర్థముల కొరకు ప్రార్థిస్తాడు. "నీవు నా యల్లంబందున నిల్చి జ్రుంభనముగా నుక్తుల్ సుశబ్దంబు శోభిల్లం బల్కుము నాదు వాక్కునను" అని పోతన సరస్వతీ దేవిని ప్రార్థించినట్లు చాటువున్నది. "భావాంబరవీధి విశ్రుత విహార! ననుం దయజూడు" – అని భారతిని ఎఱ్ఱన అభ్యర్థిస్తాడు. ఇలా ఎందరో కవులు వాగ్దేవిని ప్రార్థించారు. ఇందులో భాగంగానే ఆశావాది తన అవతారికలో శ్రీమన్నారాయణుని, శారదాదేవిని వివేక పునీత నివేదిత కావ్యంలో హృద్యమైన పద్య ప్రసూనాలతో పూజించాడు.

### 2.1.1. అర్చన

ప్రస్తుత పద్యకావ్యమైన వివేకపునీత నివేదితలో ఆశావాది ప్రకాశరావు అవతారిక ప్రారంభంలో దైవప్రార్థనతో పద్యం ఆరంభించారు. ఇందులో శ్రీమన్నారాయణుని కీర్తిస్తూ పద్యాన్ని ఆరంభించడంలో అంతరార్థం లేకపోలేదు. ఒకసారి ఆశావాది ప్రకాశరావు తన సహచరులతో కలిసి యోగావిద్యను అభ్యసించడం ప్రారంభించారు. అందరికీ ఏకాగ్రతను, ఆనందాన్ని కూర్చిన ఈ యోగా విద్య ప్రకాశరావు విషయంలో మాత్రం వికటించి ప్రతికూల ఫలితాలను చూపింది. ఈ దయనీయ స్థితిని గమనించి, నండూరి వారు, జూగప్ప గారు వీరిని రక్షించడానికి అత్యంత శ్రద్ధ తీసుకునగా మూడు నెలల వైద్యం తర్వాత ఒకపాటి స్థితి ఏర్పడింది, నండూరి వారు "యోగభ్రష్టో కవిశ్రేష్ట" అనే మాటను ఉటంకిస్తూ నీకిక హరినామస్మరణమే శరణ్యం అని తన ఇంటిలో ఆశావాదికి, శ్రీమన్నారాయణ మంత్రోపదేశం చేశారు. నేటికీ తనను అన్ని ఆపదల నుండి గట్టెక్కించేది ఆ నామ స్మరణమే అని ప్రకాశరావు విశ్వసిస్తూ ఈ నమ్మకంతోనే ప్రతి అవధాన ప్రార్థనా

పద్యాలలో ఈ పద్యాన్ని తప్పక చెబుతూ ఉంటారు. (ఆశావాది ప్రకాశరావు సాహిత్యానుశీలనం – డా. మంకాల రామచంద్రుడు. పుట: 18,19).

మ. అలలై పొంగెడు పాలసంద్రమున నుద్యత్ శేషశయ్యాంతర
స్థలి యోగాంచితనిష్ఠ భక్తజనతా సంరక్ష దీక్షన్ ప్రవ
ర్తిలు శ్రీనాథుడు దుదారచిత్తుడు ననున్ ధృత్యున్నతోత్సాహ స
ద్విలసన్మంజుల కావ్యనిర్మితి సదా వెల్గింపగా వేడెదన్ (వి.ని.అవ.1)

పై పద్యాన్ని బాగా పరికించి చూడగా భాగవతంలోని గజేంద్రమోక్ష ఘట్టం గుర్తుకువస్తుంది. గజేంద్రుడు మొసలి భారిన పడి ప్రాణ భయంతో విష్ణుమూర్తిని ప్రార్థిస్తూ "అలవైకుంఠ పురంబులో నగరిలో ...." అని కీర్తిస్తాడు. ఇక్కడ ఆశావాది కూడా తన కావ్య నిర్మాణానికి ఎటువంటి అవరోధాలు లేకుండా రక్షించు అనే భావనతో విశ్నుమూర్తిపై శరణాగతి చేస్తున్నాడు అన్న భావం ఇందులో స్ఫురిమ్పజేస్తుంది. పైన పేర్కొన్న పద్యం అవతారికలోని తొలి పద్యం. ఈ పద్యం మత్తేభ వృత్తం మత్తేభానికి ఘీంకారం కాకుండా మంజుస్వనాలందించిన వైనం. ఆశావాది గారు ఏ వృత్తాన్ని ఐనా ఇలాగే నడిపిస్తారు అనడానికి నిదర్శనం. అయితే ఇక్కడ గమనింపదగిన మరొక విషయం ఏమిటంటే ఆశావాది ప్రకాశరావు రాసిన వివేక పునీత నివేదిత కావ్యంలో మొత్తం 432 పద్యాలు ఉంటే అందులో కేవలం 11 మాత్రమే వృత్తాలు. అవీ ఉత్పలమాల, చంపక, శార్దూల, మత్తేభాలు. సీసపద్యాలు ఇరవై ఉన్నాయి. మిగిలినవన్నింటిలో తేటగీతులు ఎక్కువగా ఉన్నాయి. దాని తర్వాత కందము, ఆటవెలది ఉన్నాయి.

### 2.1.2. శారదా స్వరూపం

అవతారికలోని దైవప్రార్థనలో భాగంగా ఇక్కడ శారదాదేవి స్వరూపం గురించి ఆమెమీద తనకున్న భక్తి ప్రపత్తులను గురించి క్రింది పద్యంలో పేర్కొనడం విశేషం.

సీ. అవధానరచనా మహాశక్తి కల్పించు
జపమాల నొకకేల చక్కబట్టి
మధురమంజుల వచోమంజరుల వెలార్చు

కీరమ్ము నొకకేల గీలుకొల్పి
సద్యశః చంద్రికా సౌరభ్యమును జల్లు
కల్హార మొకకేల కలయబూని
విషయవిజ్ఞానమ్ము వివరింప జాలెడు
పుస్తక మొకకేల కుస్తరించి

తే.గీ. క్షీరనీరమ్ములను వేరుచేయగల్గు
హంసవాహన మెక్కి అత్యలఘుదీప్తి
వల్లకీతంత్రికలు మీటు వనజపాణి
వాణి అజురాణి నాయాత్మ వరలుగాత! (వి.ని.అవ. 3)

ఆశావాది శారదాదేవి గురించి వర్ణిస్తూ, ఆనంద భిక్షులను సాహిత్యవీచికా సౌరభములతో అలరించేది అయిన వాగ్దేవి తన హృదయ కమలంలో నెలకొని వాక్చమత్కృతిని ప్రసాదించాలనీ, భావతరంగ విహంగం చేయగలుగు పాండిత్యాదులు ప్రసాదించాలనీ, భవ్య కవిత లాలసుడైన తన ఆత్మలో ఆ తల్లి సంచరించాలని కావ్య సృష్టితో ఆ శారదామాత స్వరూపాన్ని ఆవిష్కరించారు.

### 2.1.3. గురుభక్తి

ఆశావాది తన కవితా గురువులైన నందూరి రామకృష్ణమాచార్యను ప్రశంసిస్తూ చెప్పిన పద్యం.

మ. నను మేల్పాదున బెట్టి దోహదములన్ గావించి నీర్వోసి పూ
చిన కన్గొంచు ప్రమోదమంది విమలాశీర్వాదముల్ గూర్చు ప్రా
జ్ఞునకున్ కోసి శరీర మిచ్చినను హెచ్చుంగాదు మత్పద్య గు
చ్ఛనికాయంబున రామకృష్ణ కవితాచార్యున్ ప్రశంసించెదన్ (వి.ని.అవ. 5)

ఆశావాది ప్రకాశరావు పేద దళిత కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి. ఏంటో కష్టపడి చదువుకున్నాడు. కళాశాలలో చదివే రోజుల్లో తన గురువర్యులు డా. నందూరి రామకృష్ణమాచార్యుల అవ్యాజ కరుణతో, వాత్సల్య ప్రభావంతో తెలుగు సాహిత్యంలోని రామాయణ భారత భాగవతాది ఇతిహాస గ్రంథాలను తెలుగు సాహిత్యంలోని పంచకావ్యాలను, ఇతర సుప్రసిద్ధ కావ్యాలను అధ్యయనం చేసి అవగాన చేసుకున్నాడు. పై పద్యంలో మూడవ పాదంలో "ప్రాజ్ఞునకున్ కోసి

శరీరమిచ్చినను హెచ్చుంగాదు" అని గురువుకోసం తన శరీరాన్ని సైతం కోసి ఇస్తాను అనడంలో కవికి తన గురువుపట్ల ఉన్న భక్తీ ప్రపత్తులు, ఆయన మీద తనకున్న గౌరవం పై పద్యం ద్వారా విశదమవుతుంది.

ఆశావాది అవధాన గురువు శతావధాని శ్రీ.పి.వి. సుబ్బన్న గారిని గూర్చి పలికిన పలుకులలో గురువుపై తనకున్న గౌరవాన్ని ఇనుమడింపచేస్తుంది.

శా. సీవీ సుబ్బన్న మద్గురున్ దలతు ప్రస్ఫీతాచ్ఛ వాగ్ధారకై
భావౌన్నత్యమునన్ వధానజలధిన్ భాసించు లక్ష్మీప్రియున్
ధీవైశద్యమునన్ ప్రభాకరుగతిన్ దీపించు విద్యానిధిన్
ప్రావీణ్యంబున శిష్యవత్సముల సంరక్షించు గోపాలకున్ (వి.ని.అవ.6)

అవధాన పితామహుడిగా కీర్తి గడించిన సి.వి. సుబ్బన్న శతావధాని ఆశావాదికి అవధాన గురువు. ప్రకాశరావు తనకు అవధాన విద్యలో అంతగా రాణించడానికి కారణం తన గురువుగారి ఆశీస్సులతో విశిష్ట వ్యక్తిత్వం, ఆశుకవిగా విన్యాసం క్రమంగా అలవరచుకుని అజేయంగా ముందుకు సాగారని వినయంగా చెప్పుకుంటారు. పై పద్యంలో తన గురువుగారి లోని శబ్దశక్తిని, అపారజ్ఞాన సంపదను, ఆయన ప్రావీణ్యమును, శిష్యులకు ఆయనకు గల అపార కరుణను గురించి ప్రస్తావిస్తూ గురువుపై రణకు గల ప్రేమాభిమానాల గురించి కవి తన గురువుని "శిష్యవత్సముల సంరక్షించు గోపాలకున్" గా పలికిన పలుకులు సాభిప్రాయంగా శోభిల్లుతున్నాయి.

ప్రకాశరావు ఈ అవతారికలో తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రుల గూర్చి చెప్పుతూ అమ్మకు ఈ సృష్టిలో ఎంతటి గొప్ప స్థానముందో తెలియజేసే విధానం పాఠకుల హృదయాన్ని కదిలించివేస్తుంది.

కం. అమ్మయె నా తొలిభోజన
మమ్మయె నా తీపిపాట ఆటయు సైతం
బమ్మన్ గల సాత్త్వికతన్
నెమ్మనమున నిల్పి దలతు నిత్యార్చనలన్ (వి.ని.అవ.11)

ఈ సృష్టిలో అమ్మకు ఎంతో మహత్తర స్థానం ఉంది. జలజల ప్రవహించే సెలయేటి పాటలోని వీనుల విందుగా ఉండే వింతతనం కలకల నవ్వే కమలాల కొలనులోని ఘ్రాణంబుల కమ్మదనం, పిలపిల పారెడు పిట్టల వరుసలో కళ్ళకు కనువిందు చేసే నిండుదనము, మెల్లగా చల్లని వాయువులోని మేటిదనం, ప్రకృతి మొత్తంలో సౌందర్య గుణం అన్ని అమ్మలోనే దాగి ఉన్నాయా అన్నట్లు అమ్మే నా తొలి భోజనం, అమ్మే నా ఆట, నాలోని సాత్వికతకు, నెమ్మదనానికి కారణమయిన మా అమ్మకు నిత్యార్చనలను చేస్తున్నాను అనడంలో కవికి తన తల్లి పై గల అనిర్వచనీయమైన ప్రేమ ఇందు వ్యక్తమౌతుంది.

## 2.1.4. కృపాభిక్ష

తే.గీ. 'ప్రబలవిశ్వాస మున్నచో వసుధ యెల్ల
నీదు పాదాల చెంతనే నిల్చు'నంటి
వైన సామర్థ్యమేదియు లేని నాకు
కేవలము నమ్మక మ్మెట్లు గెలుపు నిచ్చు (వి.ని అవ.13)

కేవలం నమ్మకం, ఆకాంక్ష ఉన్నంత మాత్రాన అనుకున్నది సాదింపజాలము. వాటితో పాటు సామర్థ్యం కూడా ఉండాలి అని అంటారు కవిగారు. అన్ని విధాల తనకు సామర్థ్యం ఉన్నప్పటికి ఏంటో వినయంతో తనకా సామర్థ్యం లేదని చెప్పడంలో "ఉద్దతులు గారు బుధులు సమృద్ధి చేత" అన్న భర్తృహరి వాక్యానికి నిదర్శనంగా నిలిచారు ప్రకాశరావుగారు. ఎదిగే కొద్ది ఒదిగే గుణం ఎంతో ఉన్నతమైంది. ప్రశంసనీయమైనది. అని కవి పై తేటగీతి పద్యం ద్వారా ఇందులోని భావుకతని సరళ సుందరంగా ఉండేటట్లు పాఠకులకు అర్థమయ్యే విధంగా చెప్పడం జరిగింది.

## 2.1.5. ఆకాంక్ష

ఆ.వె. ఒంటివాడ నిప్పు దునికి సాహిత్యమ్ము
తొల్లి కలదు సృజన తొలగె నేడు
అక్షరాత్ములైన నందరు నావారె
సుజనపథము తవిలి చొక్కుచుందు (వి.ని.అవ.18)

పైన పేర్కొన్న పద్యంలో కవి ఈర్ష్య, అసూయ, రాగద్వేషాలకు తావు లేకుండా అందరిని ప్రేమించేవారని, గౌరవించేవారని తన వ్యక్తిత్వాన్ని సుందరంగా చెబుతూ మూడవ పాదంలో

"అక్షరాత్ములైన నందరు నావారె" వారు వీరు అనే భేదం లేకుండా సాహిత్యాభిమానులందరూ తనకు కావాల్సినవారేనని కవి తనలోని నిరహంకారాన్ని, నిరాడంబరాన్ని, సాత్వికతను చెప్పకనే చెబుతున్నాడు.

## 2.1.6. మాతృదేశ ఖ్యాతి

మాతృదేశ ఔన్నత్యం గురించి దేశ గౌరవాన్ని, సర్వమత సామరస్యాన్ని, భిన్నత్వంలో ఏకత్వంను ఎంతో అద్భుతంగా తేటగీతి పద్యాలలో ఇమిడ్చిన తీరు చెప్పుకోదగినది.

తే.గీ. వేదసౌరభవీచికా విమలభూమి
కామితఫలప్రదానంద కావ్యభూమి
కర్మయోగాంచితాద్భుత వర్మభూమి
భవ్యమును దివ్యమై వెల్గు భరతభూమి (వి.ని.అవ.28)

తే.గీ. సర్వమతసామరస్యము చాటు తల్లి
భిన్నతల నేకతను గూర్చుచున్న సాధ్వి
యవనికే శీర్షమాణిక్యమైన ధాత్రి
ఉన్నదాన తృప్తిగను సంపన్నసురభి (వి.ని.అవ.35)

భారతదేశం మొదటినుంచి ఆధ్యాత్మిక భూమిగా కీర్తించిన విషయం అందరికీ తెలిసినదే. వేద సౌరభములతో, భావ్యమై వెలిగే దివ్యభూమి అనడంలో కవికి దేశం పట్ల తనకున్న అద్యాత్మ భావన ఇందులో వ్యక్తమౌతుంది. ఎంతోమంది యోగులకు ఆవాస స్థానమై, శౌర్యవంతులకు నిత్య యాగాలు చేసే యాత్రా స్థలమని చెప్పవచ్చు. భారతీయుల మనస్సు గోమాతకి సేవ చేయడంలో, గీతాధ్యాయనములో, గోవిందుని పూజించడంలో అతిథి అభ్యాగతిలో అగ్రగామిగా పేరు కాంచినది. ఆది కావ్యంగా పేరు పొందిన రామాయణము, భారత భాగవతము, ఉపనిషత్తుల, పారలౌకిక జ్ఞానంతో, సర్వమతాల సామరస్యంతో, భిన్నత్వంలో ఏకత్వంగా ఉంది. ధ్యాన, యోగనిష్ఠల, అద్వేషణమతులచే ఆరాధించబడుతుందని, భారతదేశఖ్యాతిని, ఔన్నత్యాన్ని వర్ణించారు.

## 2.2. ప్రథమాశ్వాసము

### 2.2.1. మార్గరెట్ జననం

మార్గరెట్ తండ్రి అయిన శ్యాముల్ లండన్ నివాసి, ఇతను మాతృసేవలో అనురక్తి కలిగిన వ్యక్తి. దేశభక్తి, స్వాతంత్ర్య దీక్ష, వినయవిధేయతలు కలిగినవాడు. అతని భార్య మేరీ హెల్టన్. ఈమె కూడా భర్త భావాలకు అనుగుణంగా మసలుకునేది. వీరికి తొలిచూలుగా మార్గరెట్ పుట్టింది.

### 2.2.2. తండ్రి వారసత్వము

తే.గీ. తండ్రి క్రైస్తవధర్మశాస్త్రప్రవీణు
డతని దృష్టిలో దీనుల నాదుకొనుట
మనసు పరిశుద్ధముగ నుంట మాట మనంగ
ఆ సదాలోచనే ఆమె నంటివచ్చె (వి.ని.ప్ర.5)

మార్గరెట్ తండ్రి క్రైస్తవ ధర్మాన్ని బోధించే బోధకుడు. ఆయన దృష్టిలో మతం అంటే దీనులను ఆదుకోవడం, మనస్సుని పరిశుద్ధమైన ఆలోచనలతో నింపుకోవడం. ఆ ఆలోచనలే మార్గరెట్ కు వారసత్వంగా వచ్చాయి. మనం ఉన్న పరిసరాలు, మనం పెరిగిన వాతావరణం మనపై ప్రభావం చూపుతాయి అని చెప్పడమే కవి ఉద్దేశం.

ఒకసారి శ్యామ్యుల్ని కలుసుకోవడానికి స్నేహితుడు వాళ్ళ ఇంటికి వచ్చాడు. అక్కడ మార్గరెట్ ని చూసి, భారతీయులు ఎంతో ఉదాత్తమైన స్వభావం కలవారు, నీలాంటి ఆదర్శభావాలు గల వారికి అక్కడ గౌరవం లభిస్తుంది, నాలాగే నీకు భారతదేశంలోనే సేవచేసే అవకాశం వస్తుంది. దానిని వదులుకోకు అంటాడు.

తే.గీ. భారతీయు లుదాత్తసంభారమతులు
నిన్ను బోలినవారినే యెన్ను కొంద్రు
పిలుపు వచ్చును నీకు నావలెనె కాన
సిద్ధమై యుండు మటు సేవచేయ ననగ (వి.ని.ప్ర.7)

పై పద్యంలో ఆశావాది భారతీయులలోని స్వరూప స్వభావములను గురించి పేర్కొన్నారు. ఇది ఇలా ఉండగా కొద్దిరోజులలోనే శ్యాముల్ కు అనారోగ్య సమస్య ఎక్కువైంది. భార్యతో 'నా

స్నేహితుడు చెప్పిన మాటలు మర్చిపోవద్దు. అమ్మాయికి స్వేచ్ఛగా పెరిగే అవకాశం ఇవ్వ'మంటూ కన్నుమూశాడు. మేరిహెల్టన్ కష్టాలలో పడింది. తన తండ్రికి పాపను పెంచే బాధ్యతను అప్పగించింది. మేరీహెల్టన్ కు ముప్పైనాలుగు సంవత్సరాల వయసులో భర్త మరణించేసరికి తల్లిదండ్రుల దగ్గరకు చేరింది. ఆమె తండ్రి తన మనవరాలిని చదివించే బాధ్యత తను స్వీకరించాడు.

### 2.2.3. విద్యాభ్యాసము

మార్గరెట్ ను వసతిగృహం గల విద్యాలయంలో తన తాతగారు చేర్చారు. ఆమె చదువుతో పాటు, లలితకళలు, జీవశాస్త్రాలు అభ్యసించింది. తాతలోని సాత్విక లక్షణాలు వారసత్వంగా మార్గరెట్ కు వచ్చాయి.

తే.గీ. దైవచింతన, వినుతమౌ ధర్మగుణము,
సమరసతయు, ధైర్యంబు, విశ్వాసబుద్ధి
దీనజనపోషణమ్ము, నుద్దీప్తమైత్రి
సాత్త్వికత్వము తాతతో సంక్రమించె (వి.ని.ప్ర.17)

మార్గరెట్ సమయపాలన, అధ్యాపకులపై గౌరవం, నాయకత్వ లక్షణాలు, తనతోటి స్నేహితులతో ఉండే విధానం మంచి లక్షణాలు ఉండటం చేత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలైన లారెన్స్ ప్రేమను పొందింది. సంఘసేవలో ఉంటూ పాఠశాల తుది పరీక్ష నెగ్గి, భవిష్యత్తుని భారం అనుకోకుండా, పదిహేను సంవత్సరాలకే మార్గరెట్ బడిపంతులు అయ్యింది.

### 2.2.4. వృత్తినిర్వహణ

మార్గరెట్ తన వృత్తి నిర్వహణలో బోధనతో పిల్లల అభిమానము చూరగొంటూ, తోటి ఉద్యోగులను ప్రోత్సహిస్తూ ఉపాధ్యాయ వృత్తిలో మేటిగా రాణిస్తుండేది.

తే.గీ. అద్భుతంబైన బోధన ఆమె యాస్తి
పిల్ల లభిమానమును జూపి వెంటనంట
సాటి ఉద్యోగు లెల్ల ప్రోత్సాహ మిడగా
తృప్తి జెందె నుపాధ్యాయవృత్తియందు (వి.ని.ప్ర.25)

తాత, తండ్రుల వారసత్వంగా వచ్చిన దైవభక్తిచే స్థానిక చర్చితో సంబంధం ఉండటం వలన ప్రార్థనలు చేయటం, శిలువముందు క్రొవ్వొత్తులు వెలిగించేటప్పుడు ఒక దేవదూతలా కనిపించేది. ఆమె వైరాగ్యంతో తనజీవితాన్ని సన్యాసిగా దేవునికి సమర్పించుకోవాలనుకుంది. అందరూ నిరుత్సాహపరచడంతో అక్కడ ఉద్యోగం మాని రెక్స్ హామ్ పట్టణంలో బొగ్గుగని కార్మికుల పిల్లల పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా చేరింది.

ఉపాధ్యాయురాలిగా పనిచేస్తూ సాంఘిక సేవకార్యక్రమాల్లో పాల్గొంటూ, పోషకాహారం లేని బాలలను, గర్భిణీ స్త్రీలను, క్షయ రోగులను గుర్తించి అక్కడ ఉండే సమస్యలను సంబంధిత ప్రభుత్వ అధికారులకు తెలియజేసి, వారికి సహాయం చేసేలా కృషి చేసేది. ఇందులోని భావాన్ని ప్రకాశరావు గారు వర్ణించిన తీరు ఈ క్రింది సీస పద్యంలో చూడవచ్చు.

సీ. పోషకాహారమ్ము పొందజాలని చిన్ని
విసుగుల పాలిటి నీడయగుచు
గర్భిణిస్త్రీలకు కాలానురూపమౌ
పరిచర్య లొనరించు కరుణయగుచు
క్షయరోగదైన్యులు సాంత్వనమొందగా
వైద్యమ్ము గూర్చు సద్భావయగుచు
దుర్గంధ మోడెడి దూష్యప్రదేశాల
తిరిగి శుభ్రముచేయు దీక్షయగుచు

తే.గీ. ఇందరి సమస్యల పరిష్కరింపగోరి
ప్రభుతకు మహజరుల్ వేగ పంపుచుండె
మతవిభేదమ్ము లన్నిటిన్ మసియొనర్చి
మానవత్వ మహాభాష్యమై రహించె (వి.ని.ప్ర.31)

ఈ విధంగా క్రైస్తవులలోని అన్ని శాఖల వారితో ఎటువంటి భేదభావం లేకుండా సేవచేయడంతో స్థానిక చర్చి అధికారులకు ఈర్ష్య కలిగి ఆమెని కించపరిచే విధంగా మాట్లాడుతూ, నిరుత్సాహపరిచేవారు. మార్గరెట్ చర్చికారుల సంకుచిత మనస్తత్వంపై వ్యాసాలు రాసి వివధ

పత్రికలకు పంపించేది. క్రైస్తవ విధానాలకు భిన్నంగా నడుస్తుండటంలో భాగంగా మతాన్ని విడిచిపెట్టింది.

### 2.2.5. ప్రణయ వైఫల్యం

మార్గరెట్ చేసే నిస్వార్థ సేవా కార్యక్రమాలు, రచించే వివిధ వ్యాసాలు, అభిరుచులు, భావాలు, ఆలోచన తీరు నచ్చి వెల్షమను అనే ఇంజనీరు ఆమెతో స్నేహం చేసాడు. వీరి ఇద్దరి మధ్య ఉన్న స్నేహం ప్రేమగా రూపాంతరం చెందింది.

తే.గీ. ఆమె నిస్వార్థసేవల నరసినాడు
ఆమె రచనల నేర్పున కలరినాడు
ఆమె అభిరుచిసౌగంధ్య మలదినాడు
వెల్షమన్ ఇంజనీయరు వృత్తివాడు (వి.ని.ప్ర.35)

తే.గీ. ఇరుమనంబుల యేకత నెరిగె నతడు
మార్గరెట్ సైత మాతని మనసెరింగె
ప్రేమబంధ మొకటిగాన్ వివేక మొదవె
ప్రేమపక్షుల తలపుల రీతులివ్వి (వి.ని.ప్ర.36)

మార్గరెట్ వెల్షమను ప్రేమబంధాన్ని వివాహబంధంగా మార్చుకొందామనుకున్న సమయంలో వెల్షమను అనారోగ్యానికి గురయ్యాడు. మార్గరెట్ పరిచర్యలు చేస్తుండగానే వెల్షమన్ మరణించాడు. వెల్షమను మరణంతో మార్గరెట్ మనసు వికలమైపోయి మౌనరోధన అనుభవించింది. మార్గరెట్ లోని బాధాతప్త హృదయాన్ని ఆశావాది ప్రకాశరావు ఆవిష్కరించిన తీరు గమనించవచ్చు.

### 2.2.6. పాఠశాల స్థాపన

విషాదాన్ని తట్టుకోలేక మార్గరెట్ రెక్స్ హోమ్ నుండి బదిలీ చేయించుకుని చెస్టర్ చేరుకుంది. చెస్టర్ లో రస్కిన్ అనే పేరుతో సొంత పాఠశాల స్థాపించి తన స్వశక్తి మీద తాను నిలబడింది.

తే.గీ. కోరి పరిసరమ్ముల మార్పు చేరె పిదప

చెప్ట రచన బోధనముపై చిత్త ముంచి
రస్కి నను సొంత పాఠశాల నెలకొల్పె
ఒకరి మోచేతి క్రిందికి ఒదిగిపోక (వి.ని.ప్ర.40)

మార్గరెట్ పాఠశాల స్థాపించిన తర్వాత కేవలము బోధనకే పరిమితం కాకుండా ఔత్సాహికులైన విద్యావేత్తలకు ప్రయోగశాలలను ఏర్పరిచి సాహితీవేత్తల సంస్థలతో మంచి పరిచయాన్ని ఏర్పరచుకుంది.

తే.గీ. పార్లమెంటు సభ్యులు గూడ పాలుగొను స
సేము క్లబ్ మెందు సాహిత్యసేవ నుండె
దాని కార్యదర్శిత్వము తనను వలచె
ప్రజ్ఞగలవారి జేరు నే పదవు లైన (వి.ని.ప్ర.44)

'ససేమ్ క్లబ్' అనే సాహిత్య సంస్థకు కార్యదర్శిగా ఎంపికయ్యింది. దీనితో మంచి సాహితీ విమర్శకురాలిగా, విద్యావేత్తగా పేరు పొందింది. పై పద్యంలో నాలుగవ పాదంలో 'ప్రజ్ఞ గలవారి జేరునే పదవులైన' అన్న ప్రయోగంలో మార్గరెట్ విద్యాకౌశలాన్ని అభివ్యక్తీకరించారు.

పాఠశాల ఏర్పాటు చేసినప్పటినుంచి విద్య సంస్కరణలపై వ్యాసాలు రాస్తూ, సాహిత్య సేవలో ఉంటూ, మెల్లమెల్లగా గత విషాదాన్ని మరిచిపోతున్న సమయంలో మరొక వ్యక్తి తనకు సన్నిహితుడయ్యాడు. వారి ఇద్దరి మధ్య మంచి స్నేహం ఉండేది. స్నేహితుల ప్రోత్సాహంతో పెళ్ళికి సిద్దమయ్యారు. ముహూర్త సమయానికి అతను మరొక ఆమెను వివాహం చేసుకున్నాడు.

తే.గీ. చెలిమికాండ్ర ప్రోద్బలముతో సిద్దమైరి
మనువు కోరి ముహూర్తము గొనెడు లోపె
మరొకతె నతడు పెండ్లాడె మమత నుడికి
పొలతులే ప్రేమలో ఓడిపోవుచుండ్రు (వి.ని.ప్ర.46)

పైన పేర్కొన్న పద్యంలోని నాల్గవపాదంలో ప్రకాశరావు "పొలతులే ప్రేమలో ఓడిపోవుచుండ్రు" మార్గరెట్ ప్రేమలో ఓడిపోయి విఫలమైన విషయాన్ని అవిష్కరింపజేశాడు.

మార్గరెట్ కాలక్రమేణా అనేక బాధలతో విపరీతమైన అలజడికి లోనైంది. చివరికి గురువుల ఓదార్పుతో వైరాగ్యాన్ని పెంచుకుంది.

## 2.3. ద్వితీయాశ్వాసము

### 2.3.1. చికాగో సర్వమత సభలు – వివేకానందుడి ప్రసంగం

ఉ. సోదరులార! యన్న పిలు పున్నత సంస్కృతి కద్దమయ్యె ఆ
వేదన కర్ధమున్ గనిన విజ్ఞుల కన్నుల వెల్గులయ్యె, సం
వాదములన్ని బాసి ప్రియవాదము నిల్చెను సత్య మొక్కటై
భేదములేని సంస్కృతికి విత్తనముల్ మొలకెత్తె నచ్చటన్

చికాగో సర్వమత మహాసభలలో వివేకానందుడు ప్రసంగిస్తూ, సోదరులారా! అనే పిలుపునిస్తూ, భారతదేశ సంస్కృతి, వేదాలలోని విజ్ఞానాన్ని విదేశీయులకు వివరించారు. భారతదేశం సత్యమనే సంస్కృతికి విత్తనాలను మొలకెత్తిస్తుందని, మానవ మనుగడ గురించి, మానవుడే దైవ సమానుడనే విశ్వమానవతావాదాన్ని వివేకానందుడు తన బోధనలతో చాటి చెప్పాడు.

### 2.3.2. మార్గసన్ గృహగోష్ఠి

చికాగో సర్వమత మహాసభల తర్వాత వివేకానందుడిని ఇతర దేశాలనుండి అనేకమంది గృహ గోష్టులకు ఆహ్వానిస్తూ ఉండేవారు. మార్గసన్ అనే మహిళ కూడా తన ఇంటికి స్వామీజీని ఆహ్వానించింది.

తే.గీ. మార్గసను మాన్యమహిళ సన్మార్గగామి
స్వగృహగోష్ఠికై స్వామిని స్వాగతించె
జ్ఞానదాయకస్ఫూర్తి ప్రసంగధార
వినగ వచ్చి రలతిసంఖ్య వేడ్కమీర (వి.ని.ద్వి.10)

అది నవంబరు నెల కావడంతో చలి అధికంగా ఉంది. వెనకవైపు వెచ్చటి మంట వేశారు. అక్కడకు ప్రసంగాన్ని వినడానికి వచ్చిన వారంతా అర్ధచంద్రాకారంగా నేలపై కూర్చుని ఉన్నారు. అక్కడ ఉన్నవారంతా వివేకానందుడిని రూపు, అయన తేజస్సుని, పద్మాసనంలో కూర్చొన్న

స్వామీజీని చూసి రెప్పవాల్చకుండా చెవులు రిక్కించి ఆయన ప్రసంగాన్ని వినడానికి సిద్ధంగా ఉన్నారు. స్వామి ప్రసంగం పట్ల వారికున్న ఏకాగ్రత క్రింది పద్యాలలో చూడవచ్చు.

తే.గీ. అప్రమేయాస్యసందీప్తి నలరువాడు
సాధుదృష్టినేత్రద్వయి జార్చువాడు
కావివస్త్రాలు గట్టిన చేవవాడు
అమరె పద్మాసనంబున నచలమట్లు (వి.ని.ద్వి.12)

ఇంతలో మార్గరెట్ కూడా చిన్న పుస్తకాన్ని చేతిలో పట్టుకుని ప్రసంగానికి హాజరయ్యింది. ఇసాబెల్ మార్గసన్ స్వామీజీని ప్రసంగం మొదలుపెట్టమనగా స్వామి ప్రసంగం ఆరంభమయింది. వివేకానందుడు ప్రసంగం చేస్తుంటే ఆయన ముఖంలో దివ్యకాంతులు ప్రకాశిస్తున్నాయి. ఎటువంటి భీతి కనిపించడంలేదు. వేదాల సారాన్ని సద్గుణరీతిగా వివరిస్తున్న నరేంద్రుని చూసి మార్గరెట్ ఆశ్చర్యపోయింది.

ఉ. కాంచెను మార్గరెట్ విబుధ కాంతుల నీనెడు మోమువాని, నే
కొంచెము భీతి లేక తన గోష్ఠి నిరామయధార గాగ స
త్సంచిత వేదమూలముల సారము దెల్పుచు నున్నవాని, నా
యంచిత సద్గుణాకరుని హాయిని గొల్చు నరేంద్రనాథునిన్(వి.ని.ద్వి.18)

## 2.3.3. స్వామి ప్రసంగము

దైవం అనేవాడు ఎక్కడో లేడు, నరునకు సేవచేస్తే భగవంతునికి చేసినట్లే. నరుడే ఉన్నతుడు అని స్వామి చెప్పిన ప్రసంగాలు మార్గరెట్ మదిలో చెరగని ముద్రవేశాయి.

ఉ. "నరునకు సేవ యొనర్చెడి
నరుడే పరమోన్నతుండు నవ్వుచు నతడే
ధరయెల్ల గెల్చి రాగల
వరశక్తియుతుడగు నంచు పల్కెన్ ధృతితోన్ (వి.ని.ద్వి.19)

మనం చేసే సేవలకోసం దేవుడు కళ్ళల్లో ఒత్తులు వేసుకుని ఎదురుచూడడు. మన చుట్టూ నివసించే మానవులనే పరమాత్మగా గుర్తించి సేవలు చేయడమే నిజమైన భక్తి అని, తమలోని

దివ్యత్వాన్ని నిర్మలమైన మనసుతో వీక్షిస్తే ఆ చైతన్యానుభూతి మనలోనే కలుగుతుంది అన్న సత్యాన్ని వివేకానందుని ప్రసంగం వల్ల మార్గరెట్ గ్రహించింది.

### 2.3.4. మార్గరెట్ నిర్లిప్తత పునర్విమర్శ

మొదట్లో మార్గరెట్ వివేకానందుని ప్రసంగాన్ని విని అందులో గొప్పలేనట్లు భావించింది. తరువాత ఆయన మాటల లోతుని కనిపెట్టింది. వివేకానందుని ప్రసంగాలు విని ఆయనపై గౌరవంతో మార్గరెట్ ప్రతి ప్రసంగానికి తప్పకుండా వెళ్ళేది. శిష్యురాలుగా కుదురుకోవాలని ఎంతో ప్రయత్నించింది.

కం. మహిళా జాగృతి కొరకై
అహరమున్ కృషి యొనర్చు నంగన కొరకై
తహపాటు నొందు స్వామికి
స్పృహహయుత మార్గరెటు తోచె చిత్తము నందున్ (వి.ని.ద్వి.43)

వివేకానందుడు తన దేశ మహిళల్లో జాగృతి కలిగించగల వారికోసం ఎదురుచూస్తుండగా మార్గరెట్ ను సమర్థురాలుగా గుర్తించాడు. మార్గరెట్ భావాలు, వివేకానందుని ఆశయాలు ఒకటే అని భావించి, భారతీయ పద్ధతులలో పనులు చేయడం నేర్పించాడు. వేదసారం, పురాణాలను సులువుగా వివరించేవాడు.

### 2.3.5. వివేకానందుని సందేశాలు

ఒక సమావేశంలో దైవం ఒకడే సర్వాశ్రయుడని నమ్మే యువత ఉంటే, ప్రజాసేవకై నాతో రండి అని వివేకానందుడు అడగగా వెంటనే మారు ప్రశ్న వేయకుండా మార్గరెట్ ముందుకు వచ్చింది. తాను చూసిన క్రైస్తవ విజ్ఞానానికి భిన్నమైనదిగా, గొప్పగా వివేకానందుని బోధన ఉన్నట్లు గుర్తించింది. ఆ సాత్వికుడే తన గురువు అని భావించి వివేకానందుని అనుమతికోసం ఎదురుచూసింది.

కం. తా సల్పు సత్యశోధన
ధీసత్వు వివేకి చెంత దీరేదు నను వి
శ్వాసమ్ము దృఢ మగుటచే

నా సాత్వికుడే తన గురువని తలచె మదిన్ (వి.ని.ద్వి.68)

వివేకానందుడు తిరిగి లండనుకు వచ్చినప్పుడు మార్గరెట్ లో ఎన్నో మార్పులు చూశాడు. ఆమెలో అణుకువ, అహంకార శూన్యత కనిపించింది. ఒకనాడు ఈ దేశము ఎంతోగొప్పదైన, నేడు సమాజంలో అలుముకున్న అజ్ఞానాన్ని, వెలితిని, వెచ్చటి కన్నీటి ధారల మధ్య వినిపించాడు. ఆధ్యాత్మిక సంపదకు ఆలవాలమైన భారతావని నేడు పరివేదనలో ఉంది, రక్షించుకుందాం రండి అంటూ వివేకానందుడు పిలుపునిస్తూ దేశంలో స్వార్థం, అధికార వ్యామోహం, మత ద్వేషాలు, మానవతకు మచ్చ తెస్తున్నాయి. అవి సమసిపోయి సామరస్యాలు దేశాన వెల్లివిరియాలి అనే సందేశాన్ని ఇచ్చారు.

సకల మానవుల సంతోషం కోసం ఉద్యమ సదృశ్యంగాపనిచేసే శ్రేష్ఠులను సిద్ధం చేయాల్సివుంది అని అన్నాడు. ఆ మాటలు అర్థం చేసుకున్న మార్గరెట్ నేను మీతోపాటుగా పనిచేస్తాను అనుమతించండని అభ్యర్థించిన తీరు క్రింది పద్యంలో చూడవచ్చు.

ఆ.వె. సకలమానవాళి సంతోషమును బెంప
శ్రేష్ఠులైన మనుజసింహములను
సిద్ధపరుపవలయు స్నిగ్ధోద్యమస్ఫూర్తి
అనెడి పల్కు లామె కర్థమయ్యె (వి.ని.ద్వి.81)

వివేకానందుని సందేశాలు మేఘ గర్జనల వలె ఉంటాయి. ఉక్కునరాలు, ఇనుప కండరాలు కావాలని ప్రభోదించినారాయన. అలాగే ఒక కుక్క అయినా అన్నం లేకుండా పడి ఉంటె దానికి ఆహరం ఇవ్వమని చెప్పిన మానవతావాది. సకల మానవులు సంతోషంగా ఉండాలంటే నేటి యువకులు మానవులలో సింహాలలాగా ధైర్య శౌర్యాలతో తమను తాము సిద్ధపర్చుకోవాలి అన్న వివేకానందుని మాటల్లోని నిగూఢమైన తత్వాన్ని కవి ఇందు వ్యక్తపరుస్తున్నాడు. మార్గరెట్ అభ్యర్ధనను విని ఆమెను పరీక్షించడం కోసం తొందరపడవద్దు తగిన సమయం వచ్చేవరకు ఎదురుచూడమని స్థితప్రజ్ఞులైనవారు సమయం వచ్చేవరకు ఎదురుచూస్తారు అని ఆమెకు వివరించాడు. స్వామి మాటలు విని మార్గరెట్ భారతదేశంలో సేవ చేయడానికి నరేంద్రుని పిలుపుకోసం ఎదురుచూస్తుంది.

### 2.3.6. ఆహ్వానము

భారతదేశం నుండి వివేకానందుని పిలుపుకై ఎదురుచూస్తున్న మార్గరెట్ కు కలకత్తాలో అల్మోరా నుండి స్వామీజీ మార్గరెట్ కు లేఖ రాశాడు. ఈ లేఖలో రాసిన అనేక అంశాలను క్రింది పద్యాలలో చూడవచ్చు.

తే.గీ. విహగ మొకరెక్క నెరుగుట వీలుగాదు
స్త్రీల నుద్ధరింపక దేశవృద్ధి లేదు
వనితలు సమాజమున సగభాగ మన్న
సత్యమును విస్మరించుట సమ్మతంబె? (వి.ని.ద్వి.98)

పైన పేర్కొన్న పద్యాలలో వివేకానందుడు మగవారితో సమానంగా మగువలు కూడా అన్ని రంగాలలో ఎదగవలసిన అవసరాన్ని నొక్కి చెప్పాడు. మహిళల పట్ల చిన్నచూపు తగదు. దేశ భాగ్యోన్నతి లో స్త్రీలు కూడా భాగస్వాములే! అన్న వాస్తవాన్ని కవి మనోజ్ఞంగా పేర్కొనడం జరిగింది. నీవంటి ధైర్యవంతులవలనే జాతి జాగృతి అవుతుంది. నీవే ఈ బాధ్యత మోయాలి అని చెప్పిన మాటలు వినగానే గురువు కర్తవ్య నిర్దేశం చేశాడని మార్గరెట్ భావోద్వేగానికి లోనయ్యింది. ఆత్మీయ దేశబంధాలు తెంచుకుని భారతదేశానికి బయలుదేరింది.

## 2. 4. తృతీయాశ్వాసము

### 2.4.1. భారతదేశంలో మార్గరెట్

భారతదేశానికి ఒంటరిగా వచ్చిన మార్గరెట్ కు ఓడరేవులో తన గురువైన వివేకానందుడు స్వాగతం పలికాడు. భారతదేశ ప్రకృతిని తెలుసుకోవడం కోసం వివేకానందుడు మార్గరెట్ ని శారదామాత సన్నిధిలో ఉంచాడు. పసిపిల్లలు ఏవైనా భయంకర ధ్వనులు విన్నప్పుడు కండ్లు మూసికొని తల్లి ఒడిలో ఒదిగిపోతారు. కోడిపిల్లలు తమను గ్రద్ద ఎగరేసుకుపోవడానికి యత్నించినప్పుడు, ఆ పిల్లలన్ని ఒక్కసారిగా తల్లి కోడి రెక్కల కింద ఒదిగిపోవడం మనం చూస్తున్నాం. ఇందులో నివేదిత కూడా తనకు ఎన్ని ఆపదలు ఎదురైనప్పటికి తల్లి చాటున ఉండే పక్షి పిల్లలాగా శారదామాత దగ్గర నివాసముంది అని చెప్పడంలో ఎంతో లోకానుశీలమున్నది. మార్గరెట్ శారదా మాతకు సేవలు చేస్తూ మనస్సు పెట్టి మాత బోధనలు శ్రద్ధగా వినేది. రెండు నెలలు దాటాక స్వామి మార్గరెట్ కు బ్రహ్మచర్య దీక్ష ఇచ్చి నివేదిత అనే సార్థకమైన పేరు పెట్టారు. ఇక్కడ గల

ఎన్నెన్నో ప్రతికూల పరిస్థితుల మధ్య ఏటికెదురీదునట్లుగా నివేదిత మసలుకునేది. ఆమె కర్తవ్యమేమిటో, ఆమెయే తెలుసుకోవాలని, వివేకానందుడు ఆమె ఉనికియే తెలియనట్లు ఉండేవారు. ఈ ఉదాసీనత ఆమెకు భరింపరానిదయ్యింది.

తే.గీ. తెల్లవారి దమనకాండ దెలుప, కుటిల
నీతి యెట్టిదో వివరింప, నియతి దప్పి
ద్రోహ మెంత యొనర్చిరో తోడుచుండ
గురువుపై సహనమ్మును కోలుపోవు (వి.ని.తృ.19)

గురువు తెల్లవారి దమన కాండలను, కుటిలమైన నీతిని, ద్రోహ బుద్ధిని గురించి మాట్లాడితే నివేదిత ఓర్చుకునేది కాదు. అయిన సంశయ దృష్టితో గురువుని ఎన్నో ప్రశ్నలువేసి, చివరకు సత్యమెరిగి సమాధానపడేది.

### 2.4.2. వివేకానందుని శిష్యురాలైన పిదప నివేదిత

వివేకానందుని శిష్యురాలుగా నివేదిత మెడలో పవిత్రమైన రుద్రాక్షమాలను ధరించి, ధవళమైన పట్టు వస్త్రాలను ధరించి, చెక్కిన పాలరాయి శిల్పంలా, దివ్యకాంతులతో ఉన్నత ఆశయాలతో గొప్ప వ్యక్తిత్వం కలిగి ధ్యానముద్రలో ఉన్న ఉమాదేవిలాగా కనిపించేది అనడంలో కవి ఆమె పట్టుదలను, దీక్షను, త్యాగనిరతిని పాఠకులకు అందించే ప్రయత్నం చెస్తున్నాడు. అది క్రింది పద్యంలో గమనించవచ్చు.

సీ. మహితమౌ రుద్రక్షమాలను మెడ జుట్టి
ఎవ్వతె నిత్యంబు నివ్వటిల్లు
ధవళమౌ పట్టు వస్త్రంబులు ధరియించి
ఎవ్వతె చిరునవ్వు నెసగుచుండు
చెక్కిన క్షీరాశ్మ శిల్పతపస్వినా
సౌందర్య మెవ్వతె సరస నుండు
పొడవైన దేహాన మోము ప్రసన్నతన్
కాంతుల నెవ్వతె గ్రాలుచుండు

తే.గీ. ఆమెయే నివేదిత ఉన్నతాశయయుత
ప్రముఖుల ప్రభావిత మొనర్చు ప్రాజ్ఞురాలు
ఉన్నతంబగు వ్యక్తిత్వ మున్న చాన
ధ్యానముద్ర నుమాదేవి యనగ నుండు (వి.ని.తృ.25)

పై పద్యంలో వివేకానందుడికి శిష్యురాలయ్యాక సోదరినివేదిత రూపాన్ని వర్ణిస్తూ "మహితమౌ రుద్రక్షములను" అనే అపురూపమైన సీస పద్యం చెప్పుతూ అందులో పాలరాతిని 'క్షీరాశ్మ' అనడం ఒక సొగసైతే ఎత్తు గీతి ముగింపులో "ఉన్నతంబగు వ్యక్తిత్వ మున్న చాన" నివేదిత ఉన్నతమైన వ్యక్తిత్వాన్ని గూర్చి చెబుతూ ధ్యాన ముద్రలో ఉమాదేవిలాగా ఉంది అనడం ఇందులోని భావుకతకు పరసీమగా చెప్పడంలో కవి ప్రతిభా నైపుణ్యం ఇందులో వ్యక్తం అవుతుంది.

### 2.4.3. భారతదేశంలో నివేదిత

సీ. అతివేలమై యున్న అజ్ఞానమును గన్న
మిగుల జుగుప్సతో వగపు జెందు
అన్యాయవీక్షణ నాగ్రహంబును పూని
నిటలాలకాగ్నియై నింగి కెగురు
అభిఘాతి నెదిరించు టవసరంబైనచో
నేత్రారుణిమ దాల్చి నిల్చు ఠీవి
ప్రతిపాదనలు చేయు నుతసమయంబుల
కుండ బ్రద్దలుకొట్టకుండ విడదు

తే.గీ. ప్రబలదుర్మార్గవర్తన పాతిపెట్టు
ఇంచుకేని దాక్షిణ్యము నెంచబోదు
పల్వురకు మేలుగూర్చెడి పనులయందు
సత్వరంబె తత్కార్యోన్ముఖత్వమూను (వి.ని.తృ.26)

నివేదిత ఆనాటి సమాజంలోని అజ్ఞానాన్ని, అన్యాయాన్ని చూసి ఆగ్రహానికి లోనైనది. ఇందులో కవి నివేదిత కోపాన్ని వర్ణిస్తూ "నిటలాలకాగ్నియై నింగి కెగురు" అనడంలో ఆమె కోప తీవ్రతను గురించి ప్రస్తావిస్తున్నారు. నివేదిత ఆ కాలం నాటి దుర్మార్గావర్తనాన్ని పాతిపెట్టి ప్రజలకు

మేలు చేయడంకోసం తొందరగా పనులలో నిమగ్నమై కార్యోన్ముకత్వాన్ని సాధించడానికి పూనుకున్న విధానాన్ని కవి ప్రస్తావించారు.

## 2.4.4. భారతదేశంలో వివిధ ప్రాంతాలలో నివేదిత పర్యటన

భారతదేశ సంస్కృతిని, సంప్రదాయాలను, జీవన విధానాన్ని తెలియజేయడం కోసం వివేకానందుడు తన శిష్యురాలైన నివేదితను వెంటబెట్టుకుని వెళ్లి అనేక ప్రాంతాలను, వివిధ క్షేత్రాలను గురించి విపులంగా వాటి విశేషాలను వివరించారు. భారతదేశ సంస్కృతిని, సంప్రదాయాలను, జీవన విధానాన్ని తెలియజేయడం కోసం వివేకానందుడు తన శిష్యురాలైన నివేదితను వెంటబెట్టుకుని వెళ్లి అనేక ప్రాంతాలను, వివిధ క్షేత్రాలను గురించి విపులంగా వాటి విశేషాలను వివరించారు. భారతాత్మను అధ్యయనం చేయడానికి గురువుతో, తోటి స్నేహితులతో వివిధ క్షేత్రాలను దర్శించింది.

కం. ఉత్తరభారత యాత్రల
ఉత్తమవిద్యార్థి యనగ నొదుగుచు తనదౌ
చిత్తవికాసము నొందగ
హత్తెను పృథుభారతాత్మ నధ్యయనమునన్ (వి.ని.తృ.32)

ఆంగ్ల సంస్కృతిని అణచిపెట్టి భారతీయతకు అలవాటు పడటం ఆమెకు కత్తిమీద సామైంది. పంజాబులో శౌర్యధనుల దేశభక్తి గాఢత వినింది. కాశ్మీర ప్రకృతికి పరవశించింది. అవంతి బౌద్ధ చిహ్నాల ఆంతర్యం తెలుసుకుంది. వెరినాగు లో వివేకానందుడు తన ప్రణాళికను చెప్పాడు. అమర్ నాథ్ లో ఆమెను శివునికి సమర్పణ చేశాడు. గురువు ఆదర్శాలు లోకులకు తెలిపే బాధ్యత తీసుకుంది. గురువు నుండి బుద్ధుని బోధలు గాథలు విని తక్కిన శిష్యుల కంటే ఎక్కువగా నివేదిత స్పందించింది. జగదీశ్ చంద్రబోస్, రవీంద్రనాథ్ ఠాగూర్ మొదలగు వారితో గయా క్షేత్రాన్ని దర్శించి, బోధి వృక్షం నీడలో ధ్యానం చేసింది. ఊల్బెల్ లో బుద్ధుని శిష్యురాలైన సుజాత గృహాన్ని చూసి, తన మరణ సమయంలో బౌద్ధశాంతి మంత్రం వినాలని అభిలాష ప్రకటించింది.

## 2.4.5. సంస్కృతి రక్షణ

నివేదిత భారతదేశానికి వచ్చిన తొలినాళ్లలోనే రవీంద్రనాథ్ ఠాగూర్ తన ఇంటిలోని స్త్రీలకు విదేశీ చదువులు నేర్పించమని అడిగినప్పుడు నివేదిత చెప్పిన సమాధానం.

తే.గీ. తన గృహతరుణులకు బాధ్యత వహియించి
అన్యదేశవిద్యల నేర్పు మని నివేది
త నడిగె రవీంద్రు డాపని దాల్పదయ్యె
భారతీయసంస్కృతి పైని గౌరవమున (వి.ని.తృ.51)

నివేదిత పాశ్చాత్య ఆదర్శాలు విలువలను నేర్పించడం వలన ఏమి మంచి జరగగలదు? సరియైన విద్యాభ్యాసమంటే అంతర్గతంగా నిబిడీకృతమై ఉన్న శక్తిని వెలికితీయడమే అవుతుంది అని చెప్పడంతో నివేదితకు భారతదేశ సంస్కృతి పట్ల ఉన్న గౌరవాన్ని ప్రకాశరావుగారు ఈ పద్యంలో ఆవిష్కరింపజేశారు.

### 2.4.6. సుబ్రహ్మణ్య భారతికి చురక

భారతీయులంతా కలిసి ఒక సభ ఏర్పాటుచేసి ప్రసంగిస్తున్నారు. అందులో భాగంగా సుబ్రహ్మణ్య భారతి దేశభక్తి మీద చేసిన ప్రసంగాన్ని విని నివేదిత ఎంతో ఆనందించింది. కానీ సుబ్రహ్మణ్య భారతి ఆ సభకు తన భార్యను ఎందుకు తీసుకుని రాలేదు అని దానికి కారణమేమిటి అని ప్రశ్నించిన తీరును ఈ క్రింది పేర్కొన్న పద్యంలో గమనించవచ్చు.

తే.గీ. భారతీయా రొక సభలో తారసిల్లె
అతని దేశభక్తి కమిత హర్షమొందె
కాని అతడు భార్యతో కానరామి
కీ లలన యడిగె హేతువేమొ తెలియ (వి.ని.తృ.53)

నివేదిత అడిగిన ప్రశ్నకు సుబ్రహ్మణ్య భారతి సమాధానం.

తే.గీ. 'మా సమాజమందలి నియమాల మేర
భార్యలను గొని భర్తలు బయట రారు
వచ్చినన్ తప్పు పట్టు మా పరువుదీయు'
ననగ నా కవితో నామె అనియె నెట్లు (వి.ని.తృ.54)

ఆ కాలంలో భారతీయ సమాజంలో ఉండే నియమాలను అనుసరించి భార్యలు భర్తలతో బయటకు రారు అని వచ్చిన తప్పుపట్టి మా పరువు తీస్తారని చెప్పడంతో ఆ కాలంలో స్త్రీలకు స్వేచ్ఛ ఎంతమాత్రం లేదనే విషయం పై పద్యంలో ప్రస్ఫుటంగా గోచరమౌతుంది.

సుబ్రహ్మణ్య భారతి మాటలకు నివేదిత చెప్పిన సమాధానం

తే.గీ. మీరు మీ సతి వేర్వేరు కారు కాన
మీకు వలె సమానత్వము నీకయున్న
అన్నికార్యాల నొక్కటై అలరకున్న
విలువ కలుగునే మీ నేర్చు విద్యకింత (వి. ని.తృ.55)

తే.గీ. దేశమందున సగమైన స్త్రీల విలువ
తెలియకున్న స్వాతంత్ర్యము తెచ్చుటెట్లు?
సహజరీతి వికాసము సాగుటెట్లు?
వ్రాయు కైతకు ఫలమేమి పలుకు డనియె (వి.ని.తృ.56)

పైన పేర్కొన్న పద్యాలలో నివేదిత సుబ్రహ్మణ్య భారతితో మీరు మీ భార్య ఒక్కటే కదా మీరు ఆమెకు సమానత్వం కల్పించాలి, అలా కల్పించనప్పుడు మీరు నేర్చుకున్న విద్యకు విలువ ఉంటుందా! దేశంలో సగభాగమైన స్త్రీలకు విలువ లేకపోతే స్వతంత్రాన్ని ఎలా సాధిస్తారు, వికాసం ఎలా జరుగుతుంది. అలా జరగనప్పుడు మీరు రాసే రాతలకు విలువ ఉంటుందా? అని ప్రశ్నించింది. నివేదిత మాటలకు తన తప్పు తెలుసుకుని ఇకపై మీరు చెప్పిన విధంగా ఆచరిస్తాను. వర్గ రహిత సమాజంవైపు నడవడానికి భార్యతో కలిసి నేను పోరాడుతాను అని వెల్లడించాడు. తనలో అంతటి మార్పును తెచ్చిన నివేదితను తన గురువుగా భావించి స్వయంగా ఒక గ్రంథాన్ని రాసి ఆమెకు అంకితం ఇచ్చాడు.

### 2.4.7. అమరనాథ దర్శన కాంక్ష

అమరనాథ్ దర్శనార్దం వివేకానందుడు మరొక మారు బయలుదేరాడు. పహల్ గావ్ దగ్గర శిష్యులను ఆపి, నివేదితను మాత్రం వెంట తీసుకునిపోయాడు. ఆమెను సైతం గుహ వెలుపల ఆపి, ఒక్కడే లోపలికి వెళ్లి దేహానికి భస్మం పూసుకుని మంచు లింగము ముందు సాగిలపడ్డాడు.

తే.గీ. భవునిబోలి దేహమ్మున భస్మ మలది
గిరిగుహాంతరసీమకు త్వరిత మేగి
తుహినలింగము ముందర తోషమంది
స్వామి సాష్టాంగదండాన సాగిలబడె (వి.ని.తృ.60)

సజీవ శివ దర్శనం ముగించుకున్నాడా అన్నట్లుగా ఆయనలో అత్యున్నత జ్యోతిని చూసి తన జీవితం ధన్యం అయినట్లు తలచింది. భారతదేశ సేవ దీక్షా కంకణం కట్టుకొనింది. నివేదిత శిరస్సుపై చేయి ఉంచి గురువు దీవించాడు. గురువు తన బోధలకు గ్రంథరూపమిమ్మని చెప్పినట్లుగా ఆమెకు స్ఫురించింది.

### 2.4.8. పాఠశాల నిర్వాహణ

శారదామాత దీవెనలతో నివేదిత బాడుగ ఇంట్లో పాఠశాల ప్రారంభించింది. ఆనాటి కట్టుబాట్ల నడుమ నలిగినవారు బాలికలను బడికి పంపలేదు సరికదా చిన్నవయస్సులోనే పెండ్లైన వాళ్ళు చదువు పట్ల శ్రద్ద చూపలేదు.

ఆ.వె. నాటి కట్టుబాట్ల నడుమ నల్గినవారు
బాలికలను వెలికి పంపరైరి
పిన్నవయసులోన పెండ్లైనానవారలు
శ్రద్ధ చూపరైరి చదువు పట్ల (వి.ని.తృ.66)

నివేదిత సురక్షిత ప్రయాణ వసతి ఉన్నదని కొందరిని బడికి వచ్చేటట్లు చేసింది. వచ్చిన పిల్లల సున్నితమైన మనస్సుకు తగిన ఆటపాటలు, కథలు చెపూ పాఠాలు బోధించేది. ఆమె దీక్షా దక్షతలను గమనించిన తల్లిదండ్రులు పిల్లలను నిశ్చింతగా బడికి పంపుతుండేవారు. శిష్యుల భవిష్యత్తు భద్రతా దృష్ట్యా వారికి అల్లికలు, కుట్లు, ఆసనాలు, వ్యాయామాలు నేర్పేది. కొన్నాళ్ళకు తగిన దాతలు లేక బడి

నడపటం కష్టమైంది. తన దేశానికి వెళ్లి నిధులు సేకరించాలి అనుకుని ప్రయత్నం చేసి విరమించుకుంది. పుస్తకాలు వ్రాసి అమ్మి కొంత ధనం కూర్చి పాలు తాగడం కూడా మాని మిగిలిన డబ్బులతో రోగుల అవసరాలకు ఉపయోగించింది.

## 2.4.9.శారదామాత సందేశం

శారదామాత భారత స్త్రీల అభ్యున్నతి కోసం నివేదిత పడుతున్న ఆరాటాన్ని అభినందిస్తూ లేఖ రాసింది. ఇందులోని అంశాలను క్రింది పద్యంలలో చూడవచ్చు.

తే.గీ. స్వచ్ఛమౌ నీ విశాలసుస్వంతమునకు
మెచ్చి దేవుదేవుడు నీకు మేలు చేయు
భారతస్త్రీలకై నీవు పాటువడుట
నిల్చుగాత! సాకారమై నిఖిలజగతి (వి.ని.తృ.79)

నివేదిత పాఠశాల కోసం, తాను స్థాపించ దలచిన బాలికల ఆశ్రమం కోసం అమెరికాలో నిధులు సేకరణ చేస్తున్నప్పుడు, శారదామాత భారత స్త్రీల అభ్యున్నతి కోసం నివేదిత పడుతున్న ఆరాటాన్ని అభినందిస్తూ ఈ విధంగా లేఖ వ్రాశారు. నా ప్రేమపూర్వక ఆశీర్వాదాలను అందుకో! నా ప్రియమైన పుత్రీ! నీవు నాకు తరగని శాంతి కలగాలని దేవుని ప్రార్థించావని తెలిసి ఎంతో సంతోషించాను. నిత్యానందకరి అయిన జగజ్జనని స్వరూపానివే నీవు! నా దగ్గర ఉన్న నీ చిత్రపటాన్ని అప్పుడప్పుడూ నేను చూసినప్పుడు, నీవు నాతోనే ఉన్నావని నాకు అనిపిస్తుంది. నువ్వు ఏ సంవత్సరమూ లేక ఏ రోజు తిరిగి వస్తావో అని నేను ఎదురుచూస్తున్నాను.

నిష్కళంకంగా, హృదయపూర్వకంగా, నువ్వు నా కోసం చేసిన ప్రార్థనలు ఫలించు గాక! నేను భాగానే సంతోషంగా ఉన్నాను. నీవు చేసే ప్రయత్నాలన్నీ సఫలీకృతం అయ్యేలా దేవుడు నీకు సహాయం చేయాలనీ, నీవు ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలనీ, నేను కూడా ఆ దేవుడికి ప్రార్థన చేస్తున్నాను. నీవు భారతదేశంలో స్థాపించడానికి ప్రయత్నిస్తున్న 'బాలికల శరణాలయం' ఏర్పడేందుకు ఆ భగవంతుడు నిన్ను దీవించుగాక! ఆ బాలికల శరణాలయం అందరికీ నిజమైన ధర్మాన్ని బోధించి దాని ఉద్యమాన్ని సార్థకం చేయుగాక! నీకు నా హృదయపూర్వకమైన ఆశీర్వాదాలు అంటూ నివేదితకు లేఖ రాసింది. కొద్ది రోజుల తర్వాత నివేదిత మరల భారతదేశానికి వచ్చి తిరిగి విద్యాసేవ చేయడానికి పునరంకితం అయ్యింది. బడిలోని పై తరగతి పిల్లలకు శిక్షణ ఇచ్చి క్రింది

తరగతులవారికి పాఠాలు చెప్పించేది. మీరాదేవి భక్తిని, ఝాన్సీ రాణి ధైర్యాన్ని, సీత ఆదర్శ వర్తనాన్ని పిల్లలకు వివరించేది. నివేదిత అగ్ని బాధితులకు, క్షయ,ప్లేగు వ్యాధిగ్రస్తులకు సేవచేసేది.

### 2.4.10. నివేదిత ధైర్య ప్రతీక కార్యములు

ఒంటరిగా వెళ్ళే స్త్రీలను వేధించే పోకిరిల ఆటలను కట్టించింది. ఆంగ్లేయులు వాళ్ళుఉన్న రైలు బోగీలోనికి భారతీయులను అనుమతించకపోతే వాదించి, వాళ్ళు ఒప్పుకునేలా చేసింది. రామలీలోత్సవాలు జరుగుతున్న వేళల్లో దర్శనానికి వచ్చిన భక్తులతో దురుసుగా ప్రవర్తించే రక్షకభటుల్ని మందలించింది.

### 2.4.11. భారతవనితా దృష్టి

భారత స్త్రీలు వారి ఆదర్శ చరిత్రలను స్వామీజీ వలన తెలుసుకొని వారి గొప్పతనాన్ని అందరికి తెలియజేప్పేది. చిన్న వయస్సులో పెళ్లి చేసుకుని పసితనాన వితంతువులై ఉన్న బాలికలను ఎందరినో చూసింది. అత్తమామల అనురాగాన్ని అందుకుంటూ ఇంటికి పెద్దదిక్కై ఆదుకునే ఇంతుల తీరుతెన్నులను చూసి వారిని సమర్థించింది.

తే.గీ. బాల్యమందె వైవాహిక బంధమొంది
అత్తమామల అనురాగ మందుకొనుచు
అవల పెద్దదిక్కై యింటి నాదుకొనెడి
ఇంతి తీరుతెన్నుల సమర్థించె నామె (వి.ని.తృ.106)

### 2.4.12. వివేకానందుని చరమదశ

గురువు అనారోగ్యంతో ఉన్నాడని, ఆహారం తీసుకోవడం లేదని తెలిసి నివేదిత బేలూరు మఠం చేరింది. అంతటి అనారోగ్య స్థితిలో ఉన్నా కూడా స్వామీజీయే తనకు ఆహారం వడ్డించేవాడు. చేతులు కడిగి తువాలుతో తుడిచాడు. ఆమె వారింపగా క్రీస్తు శిష్యుల పాదాలు కడిగాడు కదా దానిముందు ఇదెంత! అన్నాడు.

తే.గీ. గురువు శిష్యుల మధ్య నేమరిక లేని

సేవ పరిపూరకంబుగా చెల్లు ననగ
"అది చివరిసారి" యనబోయి ఆగె, నామె
కదె నిజంబయ్యె నా గురునందు తుదకు (వి.ని.తృ.109)

ఇది అంతా చూసి "ఇది చివరిసారి" అనబోయి ఆగింది. చివరకు అదే నిజమైంది. నివేదిత తిరిగి వచ్చిన రెండు రోజులకే వివేకానందుడు కన్ను మూశాడన్న వార్త తెలిసి హుటాహుటిన అక్కడికి చేరింది. స్వామికి కాషాయ వస్త్రం కప్పి, కంఠసీమలో పూలమాల వేసింది. స్మశాన వాటికకి తీసుకుని వెళ్లి దహన కార్యాలు ముగించి వెళ్ళారు. తండ్రిగా, గురువుగా, దైవంగా, సోదరునిగా వివేకానందుని సేవించిన నివేదిత తన వివేకమంతా ఆయన కృపగా తలచింది. సేవను ఆధ్యాత్మిక సాధనగా మలచటం గురువుగారు చెప్పారు. ఆ సేవనే నివేదిత బహుముఖంగా ఆదర్శంగా విస్తరింజేసింది. కర్మయోగిని అయింది.

## 2.5. చతుర్థాశ్వాసము

### 2.5.1. అంతరంగావిష్కరణ

కం. "గురుతర బాధ్యత నాపై
గురుదేవుడు నిల్పినాడు గొంకక దానిన్
మరణమ్ము చెందు లోపల
నెరవేర్చితి నన్న తృప్తి నిల్పుము దేవా! (వి. ని.చ.3)

గురువుని కడసారి చూడలేకపోయిన లోట తీరేదికాదని, ఆయన చూపిన మార్గముతో దీక్షగా సాగటమే పరిష్కారమనుకున్నది నివేదిత. ప్రతిదినం ప్రార్ధనలో దేవా! గురుదేవుడు నాపై పెట్టిన బాధ్యత నెరవేర్చితిననే తృప్తి నేను కన్నుమూసేలోపుగా నాకు కల్గించమని వేడుకొనేది. త్వరలో మరణానికి చేరువలోనున్న ఒక స్నేహితురాలకి లేఖరాస్తూ పరలోకానికి వెళ్ళితే నీకు అక్కడ ఒక మహానుభావుడు కనిపిస్తాడు. నా పూజలన్నీ ఆయనకే సమర్పిస్తున్నా అని చెప్పమని కోరుకుంది.

### 2.5.2. గోపాలేర్ మా సేవలో

ఎనబైయ్యవయేట అనారోగ్యంలో వున్న గోలాలేర్ మా అఘోరామణికి పవిత్రమైన మనసుతో నివేదిత సేవలు చేసింది. చివరి రోజుల్లో మంచాన పడిఉన్న గోపాలేర్ మాపై ఆమె చూపిన ప్రేమ అపారమైనది.

ఆ.వె. రోగియైన తనకు రోయక పరిచర్య
చేయుటన్ పవిత్రచిత్త మరసి
ముదముతో నరేన్ సుపుత్రికా వర్ణించి
చివరి కామె నీడ చేరె మారి

అనారోగ్య కారణం చేత గోపాలేర్ మా చనిపోయినప్పుడు ఆమె పక్కనే ఉండి హిందూ సంప్రదాయ పద్ధతిలో దహన కార్యక్రమాలు చేయించింది.

### 2.5.3 జగదీశ్ చంద్రబోస్ సేవలో

నివేదిత జగదీశ్ చంద్రబోస్ చేసే విజ్ఞాన పరిశోధనలో సహకరించేది. బోస్ తెలివితేటలను గుర్తించి ప్రోత్సహించేది. ఇతరులు ఆయనశక్తిని గుర్తించక పోయిన అతని శ్రమను విజ్ఞాన పరిశోధన కోసం ఆయన పడే కృషిని గౌరవించేది.

తే.గీ బోసు విజ్ఞానరచనలు పూన్చుటందు
అతని పరిశోధనాలయ మతుకుటందు
మిగుల శ్రద్ధ నివేదిత మేళవించి
బోసు జంటకు విశ్వాసపూర్ణయయ్యె (వి.ని.చ.13)

జగదీశ్ చంద్రబోస్ పరిశోధనల పట్ల అతనికి గల శ్రద్ధను చూసి అందులో తనకు విశ్వసాన్ని కలిగించే విధంగా ప్రోత్సహించేది. అతనిలో ఆత్మ విశ్వాసాన్ని కలిగించి, పరిశోధనలకు అండగా నిలిచింది.

### 2.5.4. చిత్రలేఖన పరిశీలన

నివేదిత నందలాల్ బోస్ అనే చిత్రకారుడికి సూక్ష్మ గ్రాహమైన చిత్రకళలోని మెలకువలను తెలియజేసేది. ఆమె చేసిన విశ్లేషణకు నందలాల్ ఎంతో ఆశ్చర్యపడేవాడు.

తే.గీ. నందలాల్బోసు బెంగాల్ ప్రణమ్య చిత్ర
కారు డతని లేఖనముల తీరుగాంచి
ఆమె చేసిన విశ్లేషనాదుల విని
అబ్బురంపడి రలనాటి ఆద్యమతులు (వి.ని.చ.17)

నందలాల్ బోస్ అనే చిత్రకారుడికి అందులోని కళలలో ఉన్న సరికొత్త మెళకువలను వివరించింది. పాశ్చాత్య వేశధారలను, పాశ్చాత్యవిద్యలపై ఉన్న మక్కువను విడిచిపెట్టి జాతీయ కళలపై వాటి వైభవాన్ని, భారతదేశ ఖ్యాతిని, దేశ గొప్పదనాన్ని గురించి అధ్యయనం చేయమని నివేదిత ద్వారా కవి ప్రతి భారతీయుడికి విశదపరుస్తున్న తీరు క్రింద పద్యంలో చూడవచ్చు.

### 2.5.5. పాశ్చాత్య నిరసన

భారతీయులకు పాశ్చాత్య కళలపై ఉన్న వ్యామోహాన్ని నిరసించి భారతీయ కళలలోని భవితవ్యాన్ని, నైపుణ్యాన్ని, ఇక్కడి శిల్పకళా సౌందర్యాన్ని వారికి అర్థమయ్యే రీతిలో నివేదిత ఆయా కళలలోని మెళుకువలను తెలిపింది.

సీ. పాశ్చాత్యకళలపై వ్యామోహ ముండుట
భావ్యంబు గాదంచు పలికినామె
భారతీయకళల భవితవ్య మూహించి
కలల నెన్నింటినో కనియెనామె
జాతీయకళలచే జాగృతి నొందిన
ధరణియే శక్తిమంత మనెనామె
మీలోని నైపుణి మీరేల కనరని
గుండెకలచ వ్యథనుండు నామె

తే.గీ. మన అజంతా ఎల్లోరాల మనెడునట్టి
శిల్పకళల నధ్యయనము చేయుడనుచు
నాటి మేటి శిల్పుల హృది నాటుకొనగ
ఎన్నియో ప్రబోధాలు విన్పించె నామె (వి.ని.చ.19)

భారతదేశం కళలకు ఆలవాలమైనదని నివేదిత భారతీయ కళలలోని గొప్పతనాన్ని గ్రహించి, జాతీయ కళల్లో గల నైపుణ్యాన్ని తెలుసుకోకుండా పాశ్చాత్య కళలపై మక్కువ చూపించే వారికి ఇక్కడ అజంతా ఎల్లోరా శిల్పకళ వైభవాన్ని అర్థమయ్యే రీతిలో విశదపరిచింది. ఏవేవో రచనలతో పొద్దు గడపటం మాని దేశం మీ నుండి ఆశిస్తున్న రచనలు చేయండని కవులను హెచ్చరించింది. పాశ్చాత్య వేషధారణ వల్ల, పాశ్చాత్య విద్యవలన మన దశ అంతమయిందనీ, జాతీయ కళలు మరల పూర్వ వైభవాన్ని పొందినపుడు మన దేశ ఖ్యాతి నిత్య కాంతులతో విలసిల్లుతుందని నివేదిత ద్వారా కవి భారతీయులందరినీ మేలుకోలుపుతున్నాడు.

భారతీయతావినిర్మాణ కాంక్షయై శ్వేతజాతిపై ఆధారపడటం మానండి అని, జాతీయ భావాల సంఘములతో చేయి కలిపింది.

తే.గీ. శ్వేతజాతిపై యెన్నాళ్లు సిగ్గుమాలి
భారతీయులు ఆధారపడుచు నుందు
రన్నినాళ్ళు ప్రగతిశూన్య మనుచు దెలిపి
జాతిని రగుల్పజేసెడి నీతిపట్టె (వి.ని.చ.32)

నివేదిత రామకృష్ణ మిషన్ కు రాజీనామా చేసింది. గాంధీ, గోఖలే, అరవింద్ ఘోష్ లతో దేశహిత చర్చల్లో పాల్గొనేది. ప్రభుత్వ వికృత చర్యలని, కర్తవ్యాన్ని ఎప్పటికప్పుడు లేఖల ద్వారా పత్రికల ద్వారా ఖండించేది. రచనా వ్యాసంగంలో అమూల్య గ్రంథాలను రచించి బెంగాల్ ఉద్యమానికి చేయూతనిచ్చింది. దేశ సౌభాగ్యం, సంరక్షణ, కులాలకు మతాలకు అతీతమైనది. అందరం కలిసి శ్రమిస్తేనే దేశ పురోగతి సాధ్యమౌతుంది. ఇందులో దేశ ఐక్యత ఎంతో ముఖ్యం అని కవి నివేదిత నోట ఆవిష్కరింపజేసిన తీరు గమనించవచ్చు.

### 2.5.6. మాతకు నివేదిత వ్రాసిన అంతిమ లేఖ

శారదామాతకు నివేదిత చివరగా సుహ్రులేఖ వ్రాసింది. ఇందులో మాతను గురించిన అనేక విషయాలు ప్రస్తావించబడ్డాయి.

తే.గీ. ఆత్మహృదయ మావిష్కృతమయ్యె ననగ

శారదామాత కభివాద చందనముల
ఇదియె కడసారి లేఖంచు నెరుగకుండ
వ్రాసె నందలి విషయాల వరుస యిట్లు (వి.ని.చ.67)

నివేదిత శారదామాతకు ముందుగా నమస్కరిస్తూ లేఖ రాసింది. సారాబుల్ ఆరోగ్యం కుదుటపడాలని నివేదిత ఒక చర్చిలో మేరీ విగ్రహం ముందు ప్రార్థిస్తుంటే ఆమె ఆలోచనలో శారదాదేవి గుర్తుకువచ్చిందని, చిరునవ్వు చిందే ఆ ముఖంలో కరుణామృతం కురిపించే కన్నులతో చేతులకు కడియాలు ధరించి తనముందు ప్రత్యక్షమైన అనుభూతిని నివేదిత పొందింది. సృష్టిలో ఉన్న గొప్పదనమంతా నీలోనే ఉన్నాయి. అమ్మా! మీరు అంతటివారని నాకు తెలుసు. అందరి క్షేమాన్ని చూసుకునే తల్లివి నీవు. సారా ఆరోగ్యాన్ని కాపాడు. నీ శాంతి కవచాన్ని అందజేయి. మా పాలిటి ప్రేమజననీ నీ బిడ్డలమైన మాపై పూర్ణప్రజ్ఞను ప్రసాదించమని శారదామాతను తన లేఖలో వేడుకుంది.

## 2.5.7. క్షేత్రాల పునఃపర్యటన

నివేదిత క్షేత్రాల పునఃపర్యటనకు సిద్ధమైంది. కాశీ, హిమాలయాలు, కేదారేశ్వరం, బదరీ, తదితర ప్రాంతాలను సందర్శించింది.

కం. 'కేదారేశ్వర జై' యం
చా దారుల వచ్చు యాత్రికాళిన్ గనుచున్
'జై దివ్యధాత్రి భారతి
దేదీప్యవతీ!' యటంచు తెలచెన్ మదిలోన్ (వి.ని.చ.77)

పవిత్రమైన కాశీ క్షేత్రంలో మరణించాలని ఎందరో ఆశపడతారు. కొందరు సప్తమోక్షపురాలలో ఒకటైన హరిద్వార్ లో శరీర త్యాగం చేయాలని అనుకుంటారు. ఎవరెవరి ఆలోచనలకు తగ్గట్టు వారుంటారు. గుడికి పవిత్ర భావనతో భగవంతున్ని పూజించాలనే భక్తులను కులమతాలనే కుంటి సాకులు చూపించి అడ్డుకోవడం ధర్మ రక్షణ కాదని అక్కడి వారిని నిలదీసింది. తిరుగు ప్రయాణంలో ఛమోలి, కర్ణప్రయాగ, శ్రీ నగర్ మొదలైన ప్రదేశాలను వీక్షించింది. విదేశాల నుండి ఇక్కడికి వచ్చి భారతీయతను వదలలేక ఇక్కడి వారితో కలిసిపోయిన నివేదిత నిజంగా మాన్య మహిళ. నివేదిత చివరి గడియలు గుర్తుకుతెచ్చుకుని చివరిశ్వాసలోగా ముగించవలసిన కార్యాలపై దృష్టి పెట్టింది.

### 2.5.8. నివేదిత తుది దశ

నివేదితకు తీవ్రమైన ఆలోచనలలో వుండటం, భోజనాదులపై శ్రద్ధ పెట్టకపోవడంతో ఆరోగ్యం మరింత క్షీణించింది. విశ్రాంతి తీసుకోవడం కోసం బోస్ దంపతులుతో డార్జిలింగ్ వెళ్ళింది. అక్కడ రక్త విరేచనాలు అయ్యాయి. వైద్యం విఫలమైంది.

తే.గీ. క్లేశహారమని డార్జిలింగు వెడలె
సెలవులు గడుప బోస్ దంపతులను గూడి
అచట రక్తవిరేచనాలయ్యె మిగుల
వైద్యయత్నము లన్ని నిష్ఫలము లయ్యె (వి.ని.చ.87)

నివేదిత బౌద్ధ ప్రార్ధనా గీతం పాడుతూ మెల్లగా ధ్యానంలోకి జారుకుని, శాంతి మంత్రం పలుకుతూ తుది శ్వాస విడిచింది. స్మృతి ఫలకంపై ఆమె త్యాగం పేర్కొనబడింది. బిపిన్ చంద్రపాల్, విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ నివేదితను ప్రశంసిస్తూ సంతాపం తెలిపారు. భారత స్త్రీలకు ఆమె జీవితం ఆదర్శం కావాలన్న ఆకాంక్ష ప్రకటించారు.

తే.గీ. జ్ఞానులు మరణించి బ్రతుకంగల రనుటయు
త్యాగమూర్తుల విశ్వము దలచుననుట
కీ నివేదిత సాక్షమౌ నెల్లవేళ
భావియువతకు ప్రేరణాప్రభల నిడుచు (వి.ని.చ.107)

మహాపురుషులు, మహాకవులు, మహాజ్ఞానులు, నిష్కళంక, నిస్వార్థ దేశభక్తులు భౌతికంగా మనమధ్య లేకపోవచ్చునేమో కానీ వారు సూర్య చంద్రులు ఉన్నంతవరకూ బ్రతికే ఉంటారు. ఈ సందర్భంగా జాషువా గారు సెలవిచ్చునట్లు "సుకవి జీవించు ప్రజల నాలుకలయందు" అన్నది జగమెరిగిన సత్యం. పైన పేర్కొన్న పద్యంలో కవి నివేదిత భౌతికంగా లేకపోయినా ఆమె త్యాగం ప్రపంచ చరిత్ర సాక్షంగా ఉంటుందన్న విషయాన్ని ఇందులో వ్యక్తపరుస్తున్నారు.

# అధ్యాయము –3

# వివేక పునీత నివేదిత కావ్యం – సాహిత్యాంశాలు

## 3.0. నిర్వచనాలు

వివేక పునీత నివేదిత కావ్యావతారికలోని నిర్వచనాలు

ఆ.వె. ఆంధ్రపద్యకవిత ఆజన్మశుద్ధమై
శిల్పసదృశకళలు చెల్వుమీరి
ధారణానుకూల సారశైలీరమ్య
భావసదన మగుచు భద్రమిదును (వి.ని.అవ.23)

పైన పేర్కొన్న పద్యంలో ఆశావాది ప్రకాశరావు పద్యకవిత గొప్పతనాన్ని గురించి చెపుతూ పద్య కవికి ఉండవలసిన లక్షణాలను ప్రస్తావిస్తున్నాడు. తుమ్మల సీతారామమూర్తి చౌదరి తెలుగు పద్య వైశిష్ట్యాన్ని గూర్చి చెబుతూ "పద్యంబు సర్వకవితల కాద్యంబై" అనే కంద పద్యంలో పద్య లక్షణాలను పేర్కొన్నాడు. వాల్మీకి గీర్వాణ భాషకు ఆదికవి. ఆయన నోటినుండి మొట్టమొదటిగా వెలువడిన "మానిషాద! ప్రతిష్ఠాం త్వమ్" అనే శ్లోకం. అనగా సంస్కృత పద్యం. ఇది తంత్రీలయ సమన్వితం. సమాక్షర చతుష్పాద సమంచితం. ఆంధ్ర సాహిత్యానికి ఆదికవి నన్నయ. ఆయన పద్యం నాద మాధుర్య భరితం ఈ ఇరువురు ఆదికవులకు ముందు ఆయా భాషల్లో కవులై ఉండవచ్చు నాటి సామజిక స్థాయికి అనుగుణంగా తగిన గుర్తింపు పొంది ఉండవచ్చు. కానీ వారు రాసిన పద్యం ఇప్పటికీ సహృదయ పాఠకుల నాలుకలందు నర్తిస్తుందంటే అదే పద్యం గొప్పతనం. అందుకే పద్యం సర్వకవితలకు .ఆద్యంగా గుర్తింపు పొందింది.

పద్యానికున్న రెండవ గుణం గానబద్ధత. గానానికి లొంగని వారంటూ ఉంటారా? నాదం రసానుగుణమైన అక్షరాల కూర్పువల్ల ఏర్పడుతుంది. అందుకే "సంగీతమపి సాహిత్యం సరస్వత్యాహ స్తనద్వయం" అనే వాక్యంలో సంగీత సాహిత్యాలు సరస్వతీ దేవి స్తన ద్వయాలలోని మధు క్షీర దారాల్ని కురిపిస్తాయనే విశ్వాసం గల కవులు గానానికి కట్టుబడటంలో ఆశ్చర్యం లేదు.

మధురగానంతో ఆలపిస్తే పశుపక్షాదులు సైతం చెవులు రిక్కించి గాన మాధుర్యాన్ని ఆలకిస్తాయి. ఇక భావ గుణంతో ఆలపిస్తే శిరసూపని రసజ్ఞుడు ఉంటాడా? పద్యానికున్న మూడవ గుణం శ్రుతిహితం. ఇక్కడ శ్రుతులు అనగా వేదాలు అనే అర్థం స్ఫురిస్తుంది. వేదాలు అధ్యయనం చేసే పండితులు ఎంత శ్రుతిహితంగా ఆలపిస్తారో, అదే విధంగా పద్యంలో దాగి ఉన్న మధుర శబ్ద శ్రయాన్ని గ్రహించి పాఠకుడు ఆనంద పారవశ్యాన్ని పొందుతాడు. ఇక నాల్గవ గుణం హృద్యత. పైన చెప్పిన గుణాలు సమపాళ్ళలో కలిసినప్పుడు అంతర్లీనంగా, అనుసూత్యంగా వెలువడే గుణమే హృద్యత. పద్యానికున్న ఐదవ గుణం నియతం. కట్టుబాటు, స్థిరం అని ఈ మాటకు అర్థం.

ఏ భావమైనా తొలుత మాటల్లో, ఆపై పాటగా, ఆ తర్వాత పద్యంగా వెలువడుతుంది. అంటే సాధారణ స్థితి నుండి అసాధారణ స్థితికి ఎదగడం. ఈ విధమైన ప్రగతికి సహజ ధర్మం. ఇదేవిధంగా పద్యానికి ఉండవలసిన ఆరవ గుణం అనవద్యత. అనగా నింద్యం కాని గుణం. లోపం లేని తనం. ఈ లక్షణం వలన సుసంపన్నమైన కావ్యాలు శాశ్వతంగా నిలుస్తాయి. ప్రాచీన పద్య కావ్యాలన్నీ ఈ కోవకు చెందినవే. కాబట్టి పద్య విద్య అపరిహార్యంగా సాధింపదగినది అనవద్యత. ఇక పద్యానికి ఉన్న చివరి గుణం ధారణానుకూల్యత. ధారణ అంటే ఒకటి రెండు మార్లు వెంటే చాలు మళ్ళీ అప్పజెప్పడానికి వీలవుతుంది. ఒక్కొక్కమారు కావ్యమంతా కాకపోయినా కొన్ని పద్యాలు, అట్లే పద్యమంతా కాకపోయినా కొన్ని పంక్తులు, పదబంధాలు, ధారణలో నిలుస్తాయి. అంతెందుకు కావ్యాలకు కావ్యాలే కంటస్థం చేసి ధారణని నిలిపినవారున్నారు. ఈ విషయంలో పద్యానికే పైచేయి. మిగిలిన ఏ కవిత ప్రక్రియ పద్యమంత అవలీలగా ధారణకు దిగిరాదు.(తెలుగు పద్య కవితా ప్రస్థానం – డా. ఆశావాది ప్రకాశరావు. పుట: 15,16). ఈ విధంగా పద్యం శిల్ప సదృశమై, కళాత్మకమై, ధారణానుకూలమై, రమ్యమైన భావాలతో ప్రకాశిస్తుంది అని చెప్పడమే కవి ఉద్దేశం.

ఆశావాది ప్రకాశరావు పద్యం వైశిష్ట్యాన్ని గురించి ఒకానొక అవధానంలో ఇలా చెప్పారు "పద్యము కవితావాణికి పాద్యము" అనే పద్య పాదంలో ఆంధ్ర సాహిత్యంలో పద్యం ప్రాచీనమైనదని, హృద్యమైనదని, రసరమ్యమైన పదాలతో భావుకత కలిగినదని పద్యాన్ని బ్రతికించుకుని భావితరాలకు అందించే బాధ్యత ప్రతి తెలుగువాడికి ఉంది. అనే విషయాన్ని ఇందులో ప్రస్తావిస్తున్నాడు. ఆ బాధ్యతను స్వీకరించి కాపాడుతున్న ఆధునికుల్లో విశ్వనాథ, జాషువా, దాశరథి, జంధ్యాల పాపయ్యశాస్త్రి, బోయి భీమన్న, నండూరి రామకృష్ణమాచార్యులు, సి.వి. సుబ్బన్న శతావధాని, బేతవోలు రామబ్రహ్మం, రాళ్లబండి కవితాప్రసాద్ మొదలగు వారున్నారు. ఈ కోవలో నిత్యం శ్రమిస్తున్న డా. ఆశావాది ప్రకాశరావు ప్రత్యేకంగా కనిపిస్తారు. వారు కేవలం పద్య ప్రచారానికే

జీవితాన్ని అంకితం చేశారంటే అతిశయోక్తి కాదేమో! అందుకే 'తెలుగునాట వేయిసంవత్సరాలపంటయైన తెలుగు పద్యాన్ని సజీవంగా ఉంచటంలో మీరు చేస్తున్న కృషి అభినందనీయమైంది' అని ఆస్థాన కవి డా. దాశరథి కృష్ణమాచార్యులు వారు ఆశావాదిని ఆశీర్వదించారు. (ఆశావాది సాహితీ స్వర్ణోత్సవ సమగ్ర సంచిక – హిరణ్మయి. పుట:74)

కం. కాలమ్మనుకూలింపక
వేళకు పని ముగియ దెంత వేగిరపడినన్
కాలోచితమౌ కార్యము
కాలమె రూపొందజేయు కమనీయముగా (వి.ని.అవ.24)

ఆశావాది ఈ పద్యంలో కలమును గూర్చి ప్రస్తావిస్తూ చెప్పిన విధానాన్ని మనం గమనించవచ్చు. కాలం అనుకూలించకపోతే మనమెంత తొందరపడినా అనుకున్న పనులు నెరవేరవు. కాలము దానికి తగిన కార్యాన్ని అదే నిర్ణయిస్తుంది. అని చెప్పడంలో కవి నిగూఢమైన అధ్యాత్మ భావనను తెలియజేస్తున్నాడు. అదేమిటంటే భగవద్గీతలో శ్రీ కృష్ణుడు చెప్పిన "కర్మణ్యే వాదికారస్తే మాఫలేషు కధాచనా" అన్న గీత శ్లోకంలో నువ్వు పనిచేయి ఫలితం నిన్ను వెతుక్కుంటూ వస్తుంది. అన్న గీతా సత్యాన్ని పై పద్య పాదంలోని **"కాలోచితమౌ కార్యము కాలమె రూపొందజేయు కమనీయముగా"** అనేనిర్వచనంలో కవి **'కాలము'** దాని విశిష్టతను చెబుతున్నాడన్న విషయం అవగతమవుతుంది. ఎందుకంటే ఆశావాది సహజంగా ఆధ్యాత్మ భావన గల వ్యక్తి గనక ఇందులో సారాంశాన్ని ఇక్కడ ప్రస్తావిస్తున్నాడన్నట్లు ఉంది.

వివేక పునీత నివేదిత పద్యకావ్యంలోని ప్రథమాశ్వాసం లో పేర్కొనబడిన నిర్వచనాలు

కం. యువకుల ఆదర్శంబుల
కవరోధము గాక పెద్ద లాప్యాయముతోన్
భువిహితమార్గంబులలో
నవమోమున నడుపు టదియె నాగరకతయౌ (వి.ని.ప్ర.20)

పైన పేర్కొన్న పద్యంలోని చివరిపాదంలో **"నవమోమున నడుపు టదియె నాగరకతయౌ"** అనే నిర్వచనంలో నిజమైన నాగరికత ఏది? అనే ప్రశ్న పాఠక లోకానికి కలిగే విధంగా ఆశావాది ప్రకాశరావు కావ్య సృష్టి చేశారు.

ద్వితీయాశ్వాసములోని నిర్వచనాలు

కం. "నరునకు సేవ యొనర్చెడి
నరుడే పరమోన్నతుండు నవ్వుచు నతడే
ధరయెల్ల గెల్చి రాగల
వరశక్తియుతుడగు నంచు పల్కెన్ ధృతితోన్ (వి.ని.ద్వి.19)

పై పద్యంలో మొదటి రెండు పాదాలు నిర్వచనంగా చెప్పబడింది. **"నరునకు సేవ యొనర్చెడి, నరుడే పరమోన్నతుండు నవ్వుచు నతడే"** ఈ నిర్వచనంలో నరునకు సేవచేయడం నరుడే పరమోన్నతుడు గా భావించడంలో కవి 'ఎవడు పరమోన్నతుడు' అనే ప్రశ్నకు సమాధానంగా వివేకానందుడు చెప్పిన వాక్యం 'మానవ సేవయే మాధవ సేవ' అన్న మాటలోని అంతరార్థాన్ని కవి సందర్భానుసారంగా, అందులోని నిగూఢతను సహృదయులైన పాఠకుల ముందుంచాడు.

తృతీయాశ్వాసములో పేర్కొనబడిన నిర్వచనాలు

తే.గీ. దేహమునకు మనస్సు కతీత మగుచు
నలరు నస్తిత్వమేదియో అదియె ఆత్మ
యనుచు సాకారపూజల నపహసించు
స్వామి, పరమహంసగురుచే సాంత్వనుడగు (వి.ని.తృ.23)

పై పద్యంలోని మొదటి రెండుపాదాలలో నిర్వచనంగా చెప్పబడింది. **"దేహమునకు మనస్సు కతీత మగుచు నలరు నస్తిత్వమేదియో అదియె ఆత్మ"** ఈ నిర్వచనంలో కవి దేహము, మనస్సుకు అతీతముగా ఉండే అస్తిత్వాన్నే ఆత్మగా చెప్పడంలో ఔచిత్యం లేకపోలేదు. వేమన శతకంలో "ఆత్మశుద్ధిలేని ఆచారమదియేల" అన్న పద్యంలో ఆత్మ అనేది పరిశుద్ధంగా లేకపోతే ప్రయోజనం

లేదు. పాత్ర పరిశుభ్రంగా లేనప్పుడు అందులోని కూర రుచించనట్టు మనస్సు పవిత్రంగా లేకుండా అట్టి పూజలకు ఎటువంటి విలువ ఉండదు అన్న సత్యాన్ని కవి ఈ నిర్వచనం ద్వారా తెలియజేస్తున్నాడు.

చతుర్థాశ్వాసము లో చెప్పబడిన నిర్వచనాలు

చం. గురువు సదాశయమ్ముల నిగూఢత గాఢత పట్టుకోవలెన్
గురిగొని వాటి నిల్పుకొరకున్ నిరతిశ్రమ సల్పగావలెన్
గురు గురుభక్తి రూపమిదె కోవిద సమ్మతమార్గ మియ్యదే
ఉరుగుణశిష్యు లీ నడత నుందురు మిన్నగ నన్నివేళలన్ (వి.ని.చ.108)

పైన పేర్కొన్న పద్య నిర్వచనంలో గురువు ఆశయములు, గురువులో దాగున్న నిగూఢ తత్వాన్ని, నిరంతరశ్రమని, సన్మార్గాన్ని శిష్యుడు అన్నివేళలా గుర్తించాలనే విషయాన్ని తెలియజేస్తుంది. భారతదేశంలో తల్లి, తండ్రి తర్వాత గురువుకే గొప్ప స్థానం ఉంది. అందుకే ఉపనిషత్తులలో 'ఆచార్య దేవోభవ' అన్న వేద వాక్కు ద్వారా గురువు గొప్పతనం తెలుస్తుంది. పై పద్యంలోని నాలుగో పాదంలో 'ఉరుగుణశిష్యు లీ నడత నుందురు మిన్నగ నన్నివేళలన్' అని అనడంలో గురుశిష్యుల మద్య ఉండే వాత్సల్యాన్ని, సన్మార్గవర్తనాన్ని కవి ఇందులో ప్రస్తావిస్తున్నాడు.

చం. ముదితలు సంఘసంస్కృతికి ముందుకు దూకిననాడె వెల్గు న
త్యుదిత మహోదయంబు, ప్రణయోర్మిక లెల్లెడ పొంగిపారు, నే
ర్పు దనరు శక్తియుక్తులను పూనుచు, నీచత నట్టె ద్రుంచుచున్
బెదరక సాగిపోవు టది విజ్ఞత దాన జయంబు గల్గెడిన్ (వి.ని.చ.109)

పైన పేర్కొన్న పద్యంలోని మొదటి పాదంలో **"ముదితలు సంఘసంస్కృతికి ముందుకు దూకిననాడె వెల్గు న"** అనే నిర్వచనంలో ఆశావాది స్త్రీల అభ్యుదయాన్ని వెల్లడిస్తున్నాడు. దేశ సంస్కృతిలో స్త్రీలు ముందు సాగినాడే ఆ దేశం గొప్పగా రాణించబడుతుంది. మహిళలు అణచివేతకు, దౌర్జన్యాలకు, బలైనప్పుడు ఆ దేశ పురోగతి క్రమంగా క్షీణిస్తుంది. వారిలోని ప్రకాశవంతమైన మహోదయాన్ని ప్రోత్సహిస్తూ దేశ అభివృద్ధిలో వారికి భాగం కల్పించినప్పుడు దేశం పురోగాభివృద్ధి

భాట పడుతుంది. ఎక్కడైతే స్త్రీల అభ్యున్నతి జరుగుతుందో ఆ దేశం మహోత్కృష్టమైన చైతన్యాన్ని పొందుతుంది.

## 3.1. అనుకరణలు

వివేక పునీత నివేదిత కావ్యంలోని అవతారిక పద్యాలకు అనుకరణలు.

సీ. ఏ తల్లి నామంబు హృదయపీఠి జపింప
జిహ్వాగ్రమున కైత చిందియాడు
ఏ తల్లి రూపంబు దృక్పర్వముగ జూడ
పటువర్ణనస్ఫూర్తి పరిఢవిల్లు
ఏ తల్లి గుణరాజి నేప్రొద్దు దలచిన
శబ్దవైచిత్ర్యంబు సంభవించు
ఏ తల్లి వరివస్య నెల్లవేళల జేయ
రసమయానంద సామ్రాజ్య మబ్బు

తే.గీ. ఆ యనుగుతల్లి, శ్రితసముదాయకల్ప
వల్లి, మామక హృత్పద్మ భర్మపీఠి
నిందు వేడుక కొలువిచ్చి నెగడుగాత!
సాహితీసభాజయదాత్రి చారుగాత్రి (వి.ని.అవ.3)

కవి వివేక పునీత నివేదిత అవతారికలో భాగంగా పైన పేర్కొన్న పద్యాలలో శారదాదేవిని హృద్యమైన పద్య ప్రసూనాలతో పూజిస్తున్నాడు. భారతిని నుతించి ఆమె కృపా కటాక్షాలను అర్థించిన కవులు తప్ప ఇంత విస్తృతంగా శారదామాత గుణాలను గానం చేసిన కవులు అరుదు. మన పురాణ పురుషులకు, దేవీ దేవతలకు తన చిత్రాల ద్వారా మూర్తిమత్వం కల్పించి ప్రాణప్రతిష్ఠ చేసిన ప్రఖ్యాత భారతీయ చిత్రకారుడు రాజా రవివర్మ కుంచె నుండి ఆవిర్భవించిన సరస్వతీ మూర్తిని ఆశావాది మనకు సాక్షాత్కరింపజేసిన తీరు హృద్యాతి హృద్యమై ఏ మహాశిల్పియో తనలో ప్రవేశించి రూపు కట్టించినట్లుగా ఉంది.

ఆశావాది ప్రకాశరావు వివేక పునీత నివేదిత అవతారికలో భాగంగా పైన పేర్కొన్న పద్యాలలో శారదాదేవి గుణగణాలను గూర్చి ప్రశంసిస్తూ చెప్పిన పద్యం. దీనికి అనుకరణ పద్యంగా పోతన భాగవతంలోని రుక్మిణీ కల్యాణ ఘట్టంలోని పద్యాన్ని అనుకరిస్తూ చెప్పడంలో ఆంతర్యం లేకపోలేదు. శ్రీ కృష్ణుని గుణ గణాలను క్రింది పద్యంలో వర్ణిస్తూ చెప్పడం జరిగింది.

సీ. ఏనీగుణముల కర్ణేంద్రియంబులు సోక
దేహతాపంబులు దీరిపోవు
నేనీశుభాకార మీక్షింప గన్నుల
కఖిలార్థలాభంబు గలుగుచుండు
నేనీచరణసేవ లేప్రొద్దు జేసిన
భువనోన్నతత్వంబు బొందగలుగు
నేనీలసన్నామ మేప్రొద్దు భక్తితో
దడవిన బంధసంతతులు వాయు

తే.గీ. నట్టి నీయందు నాచిత్త మనవరతము
నచ్చియున్నది నీయాన నానలేదు
కరుణజూడుము కంసారి! ఖలవిదారి!
శ్రీయుతాకార! మానినీ చిత్తచోర! (రు.క.26)

ఓ కృష్ణా! కంసవిరోధీ నీవు దుష్ట శిక్షకుడవు. స్త్రీ చిత్త చోరుడవు. శుభ ప్రదంబైన నీ గుణాలను విన్నంత మాత్రాన దేహబాధలన్ని మటుమాయం అయిపోతాయి. నీ మంగళ రూపాన్ని చూసినంత మాత్రాన సకల కార్యాలు సిద్ధిస్తాయి. నీ పాద సేవ చేస్తే చాలు సుఖ సౌఖ్యాలు కలుగుతాయి. నీ పేరు తలచుకుంటే సంసార భాధలు పటాపంచలు అయిపోతాయి. నా మనస్సు నీకు అర్పిస్తున్నాను నన్ను దయతో అనుగ్రహించు అని రుక్మిణీ దేవి శ్రీ కృష్ణుని గుణ గణాలను గూర్చి చెప్పే సందర్భంలోని పద్యాన్ని ఆశావాది ప్రకాశరావు శారదాదేవి గుణ గణాలకు అనుకరణ పద్యంగా చెప్పడం విశేషం.

అవతారికలోని మరొక పద్యం

ఆ.వె. ఒంటివాడ నిప్పు దునికి సాహిత్యమ్ము
తొల్లి కలదు సృజన తొలగె నేడు

అక్షరాత్ములైన నందరు నావారె
సుజనపతము తవిలి చొక్కుచుందు (వి.ని.అవ.18)

పైన పేర్కొన్న అవతారిక పద్యం ప్రకాశరావు పోతన భాగవతము వామనావతార ఘట్టంలో వామనుడు బలిచక్రవర్తిని దానమడుగే సందర్భంలో రాక్షస రాజా! నీవు నాకు ఏవేవో ఇవ్వాలని కుతూహలపడుతున్నావు. నేను ఒంటరివాడిని నాకు సొమ్ములు, భూములు అక్కరలేదు. మూడు అడుగుల నేల మాత్రమే ఇవ్వు దానితో తృప్తి పడి బ్రహ్మానందం పొందుతాను. అన్న భావాన్ని పై పద్యానికి అనుకరణ పద్యంగా చెబుతూ ఆశావాది నేను ఒంటరివాడిని వయోపరిమితి కారణంగా జ్ఞానం కొంచం సన్నగిల్లింది. అని ఇందులో "అక్షరాత్ములైన నందరు నావారె" అనడంలో ఈర్ష్య, అసూయాది రాగ ద్వేషాలకు తావియ్యకుండా అందరిని ప్రేమించేవారని, గౌరవించేవారని తన వ్యక్తిత్వాన్ని సుందరంగా చెప్పారు.

ఆ.వె. ఒంటివాడ నాకు నొకటి రెండడుగుల
మేరయిమ్ము సొమ్ము మేర యొల్ల
గోర్కిదీర బ్రహ్మకూకటి ముట్టెద
దానకుతుక సాంద్ర! దానవేంద్ర! (భాగ.అ.566)

అవతారికలో పేర్కొన్న మరొక పద్యం

కం. ఉదయంబున భారతమున్,
పదునౌ రామాయణంబు మధ్యాహ్నమునన్,
మదినిల్పి సంధ్యవేళల
చదివెద రిట భాగవతము, శ్రద్ధాన్వితులై (వి.ని.అవ.33)

కవి తన జీవన గమనంలో ఉదయాన్నే భారతాన్ని, మద్యాహ్న సమయంలో రామాయణాన్ని, సంధ్యా సమయంలో భాగవతాన్ని చదువుతూ ఉంటానని చెప్పడంలో కవి తన రోజూవారి దినచర్యను కవికి ఆధ్యాత్మిక గ్రంథాల పట్ల తనకున్న భక్తి భావనను శ్రద్దని ఈ పద్యం ద్వారా తెలియపరుస్తున్నారు. పైన పేర్కొన్న పద్యానికి అనుకరణ పద్యంగా కవి మూలసంస్కృతంలోని **"పాత్రర్ధ్యాత ప్రసంగేన"** అనే శ్లోకాన్ని అనుకరణగా చెప్పారు.

వివేక పునీత నివేదిత కావ్యం ద్వితీయాశ్వాసములోని పద్యాలకు అనుకరణ పద్యాలు క్రింద పేర్కొనబడినవి.

ఉ. కాంచెను మార్గరెట్ విబుధ కాంతుల నీనెడు మోమువాని, నే
కొంచెము భీతి లేక తన గోష్ఠి నిరామయధార గాగ స
త్పంచిత వేదమూలముల సారము దెల్పుచు నున్నవాని, నా
యంచిత సుద్గుణాకరుని హాయిని గొల్పు నరేంద్రనాథునిన్ (వి.ని.ద్వి.18)

విదేశాల్లోని ఒక గృహ గోష్ఠిలో వివేకానందున్ని చూసిన నివేదిత ఆయన ముఖంలోని దివ్య కాంతులను, కొంచం కూడా భీతిలేకుండా వేదాల సారాన్ని విదేశాలలో విపులంగా వర్ణిస్తున్న ఆయన ధైర్యాన్ని, సుగుణ రాశిని చూసి ఆనందాన్ని పొందింది. ఆయన బోధనలు విని అనిర్వచనీయమైన ఆనందాన్ని పొందింది.

పైన చెప్పబడిన పద్యానికి అనుకరణ పద్యంగా శ్రీ కృష్ణదేవరాయలు రచించిన ఆముక్తమాల్యదలోని మాల దాసరి కథలో దాసరి దారి పక్కన వెళుతూ అక్కడ ఒక పెద్ద మఱ్ఱి చెట్టును చూసాడు. అది రెండు కోసుల వెడల్పుతో అనేక శాఖోపశాఖలతో ఉన్న ఆ వృక్షం ఇక్కడ బ్రహ్మరాక్షసుడు ఉన్నాడు ఈ మార్గంలో రావద్దు అనే సైగలు చేస్తుందా అన్నట్లు మఱ్ఱి ఊడలు గాలికి అటూ ఇటూ ఊగుతున్నాయి. ఇందులోని భావనను ఆశావాది పై పద్యానికి అనుకరణ పద్యంగా చెప్పడం విశేషం.

శా. కాంచెన్ వైష్ణవుడర్ధ యోజన జటాఘూటోత్థ శాఖోపశా
ఖాంచజ్ఝాట చరన్మరుద్రయ దవీయః ప్రేషితోద్యచ్ఛదో
దంచ త్కీటకృత వ్రణచ్ఛలన లిప్యాపాదితాధ్వన్యని
స్సంచారాత్త మహాఫలోపమ ఫలస్ఫాయద్వటక్ష్మాజమున్ (ఆ.షష్ఠ.15)

ద్వితీయాశ్వాసములో మరో అనుకరణ పద్యం

కం. విను తానెవ్వరు చెప్పిన
విను నంతన వేగపడక వివరించు నెదన్
కను కల్ల నిజస్థితులన్

ఘనమతి మార్గరెటు సార్వకాలీనముగా (వి.ని.ద్వి.63)

నివేదిత ఎవరైనా ఏదైనా విషయాన్ని గురించి ప్రస్తావించినప్పుడు దాన్ని శ్రద్ధగా విని తొందర పడకుండా నిదానంగా అలోచించి దానికి అనుకూలంగా స్పందిచే విధానాన్ని విశదపరుస్తున్నాడు. అనగా తొందరపడి నిర్ణయాలు తీసుకోవడం మంచిది కాదు. బాగా అలోచించి ముందడుగు వేయాలి లేకపోతే అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది అని కవి పాఠకులకు తెలియజేస్తున్నాడు.

పైన పేర్కొన్న పద్యానికి అనుకరణ పద్యంగా బద్దెన రాసిన సుమతీశతకంలోనిది. ముందు ఎదుటివారు చెప్పే విషయాలను బాగా అలోచించి నిజానిజాలు గ్రహించి నిర్ణయం తీసుకున్నప్పుడే మనిషి మహోన్నతుడవుతాడు అన్న సందర్భానికి తగినట్టుగా ఆశావాది అనుకరణ పద్యంగా ప్రయోగించడం జరిగింది.

కం. వినదగు నెవ్వరు చెప్పిన
విని నంతనె వేగపడక వివరింపదగున్
గని కల్ల నిజము దెలిసిన
మనుజుడె పో, నీతిపరుడు మహిలో సుమతీ! (సు.100)

ద్వితీయాశ్వాసములోని వేరొక అనుకరణ పద్యం

ఆ.వె. చదువు గల్గెనేని సంస్కార మొదవును
సంస్కృతి యెనగూర్చు సన్నుతులను
నుతుల వలన గలుగు హితమితధనమును
ధన మొసంగు విద్య, తగిన నీడ (వి.ని.ద్వి.76)

విదేశాలలోని ఒక ప్రసంగంలో వివేకానందుడు మాట్లాడుతూ దేశంలో స్వార్థం, అధికార వ్యామోహం, మతద్వేశాలు మానవతకు మచ్చ తెస్తున్నాయి. అవి సమసిపోయి శాంతి సామరస్యాలు దేశంలో వెల్లివిరియాలి అంటే చదువువల్లె సాధ్యం అవుతుంది, విద్య వల్లే సంస్కారం వస్తుంది. అప్పుడే సంకృతిలోని గొప్పదనాన్ని తెలుసుకోవడానికి తన స్వశక్తిపై నిలబడి బ్రతకడానికి అవసరమైన సంపదకు విద్య తగిన మార్గాన్ని చూపుతుంది. అని చెప్పడంలో కవి విద్య వలన కలిగే ప్రయోజనాన్ని నేటి తరం యువతరానికి వివేకానందుని మాటల్లో సారాంశాన్ని ఈ పద్యం ద్వారా కవి

వివరిస్తున్నాడు. పైన పేర్కొన్న పద్యానికి అనుకరణ పద్యంగా ఆశావాది ప్రకాశరావు భర్తృహరి సుభాషితాలలోని విద్య గొప్పతనాన్ని దానివలన కలిగే సంపదను గౌరవాన్ని ధర్మ నిష్టను సందర్భోచితంగా చెప్పడం కవి ప్రతిభకు నిదర్శనంగా చెప్పవచ్చు.

ఆ.వె. విద్య యొసగును వినయంబు వినయమునను
బడయు బాత్రత; పాత్రత వలన ధనము
ధనము వలనను ధర్మంబు దాని వలన
నైహికాముష్మిక సుఖంబు లందు నరుడు (భర్తృ.సు.)

తృతీయాశ్వాసము లోని పద్యానికి అనుకరణ

కం. ఏదియు తనంతతానుగ
నీ దరికిన్ రాదు కాన నీవే యటకున్
మోదముతో నేగి జయము
సాధింపు మనిన నిజగురుసత్యము జతగాన్ (వి.ని.తృ.97)

పైన పేర్కొన్న పద్యానికి అనుకరణగా ఆశావాది ప్రకాశరావు ఏదీ తనంత తానై నీ దరికిరాదు అనే పై పద్యంలో నివేదిత కాలానుగుణంగా పొందిన దుఃఖ భావాన్ని వెలుగు నీడలు సినిమాలోని **'కలకానిది విలువైనది'** అనే పాటను కవి సందర్భానుసారంగా అందులోని నిగూఢమైన భావాన్ని ప్రస్తుత కావ్యంలో తృతీయాశ్వాసములోని పై పద్యంలో ఆవిష్కరించిన తీరు ప్రశంసనీయమైనది.

పల్లవి: కలకానిది.. విలువైనది.. బ్రతుకు
కన్నీటి ధారలలోనే బలి చేయకు

చరణం1: గాలి వీచి పువ్వుల తీగ నేల వాలిపోగా
జాలి వీడి అటులే దానీ వదలివైతువా
చేరదీసి నీరు పోసి చిగురించనీయవా

చరణం 2: అలముకున్న చీకటిలోనే అలమటించనేలా
కలతలకే లొంగిపోయి కలవరించనేల
సాహసమను జ్యోతిని చేకొని సాగిపో

చరణం 3: అగాధమౌ జలనిధిలోనా ఆణిముత్యమున్నటులే
శోకాల మరుగున దాగి సుఖమున్నదిలే
ఏదీ తనంత తానై నీ దరికి రాదు
శోధించి సాధించాలి
అదియే ధీరగుణం

పైన పేర్కొన్న పాటను పద్యానికి అనుకరణగా చెప్పడంలో నివేదిత విధి వంచితురాలై ప్రాణ ప్రదంగా తనను ప్రేమించిన వెల్షుమన్ అనారోగ్యానికి గురై, చనిపోవడం వల్ల అణగారిపోయి నిస్తేజంతో జీవితం గడుపుతూ కష్టాలలో క్రుంగిపోయి ఉన్నప్పుడు ఏదీ తనంతతానై నీ దరికిరాదు తనంతతానె శోధించి సాధించడం ధీరగుణం అనే ఆశావాద దృక్పథాన్ని పై పాట ద్వారా కవి తెలియజేస్తున్నాడు.

చతుర్థాశ్వాసములోని పద్యాలకు అనుకరణ పద్యాలు కింద పేర్కొనడం జరిగింది.

కం. పలికెడిది భారతీయత
పలికించునది గురుదేవు వరదీవన నే
పలికిన లోకహితంబని
పలికెను గ్రంథాలు పెక్కు భావార్థములన్ (వి.ని.చ.44)

నివేదిత నోటి నుండి వచ్చె ప్రతి మాట భారతీయతను గురించే ఉంటుంది. ఆ పలుకులు తనలో రావడానికి కారణం వివేకానందుని దీవెనగా చెప్పుకుంది. ఆమె పలికిన ప్రతి పలుకు లోకానికి మేలు చేసేదిగా అనేక గ్రంథాల సారాంశాన్ని వివరిస్తుంది అని చెప్పడంలో కవి నివేదితకు సర్వస్వం తన గురువే అన్న సత్యాన్ని ఇక్కడ మనం గుర్తించాలి.

పై పద్యానికి అనుకరణ పద్యంగా పోతన భాగవతంలోని అవతారిక పద్యాన్ని చెప్పడంలో ఆంతర్యం ఉంది. పోతన భాగవత రచనకు శ్రీరామ చంద్రుడు. ఆ స్వామి అనుగ్రహం వల్లనే ప్రతి పద్యం హృద్యంగా ఉంది అని చెప్పుకున్నాడు. అంటే పోతన తన రచనా వైదుష్యం మొత్తం శ్రీరాముని కృప వల్లనే కలిగినది అని చెప్పడం జరిగింది. ఈ పద్యాన్ని ఆశావాది తన కావ్యంలో అనుకరణగా చెప్పడానికి కారణం ఏమనగా నివేదిత తనలోని జ్ఞానం, తన సర్వస్వం తన గురుదేవుడైన వివేకానందుని ఆశీర్వాదం వల్ల వచ్చిందని చెప్పుకున్న సందర్భానికి తగినట్టుగా కవి పద్య అనుకరణ ప్రయోగం చేశాడు.

కం. పలికెడిది భాగవతమట!
పలికించెడివాడు రామభద్రుండట! నే
బలికిన భవహరమగునట
పలికెద వేరొండు గాథ పలుకగ నేలా? (పో.భాగ.అవ.18)

చతుర్థాశ్వాసములోని మరొక పద్యానికి అనుకరణ పద్యం

కం. కొందరు ధనము నొసంగిరి,
కొందరు సమయమ్ము నిడిరి, కొందరు తనువున్
కొందలమందక యిచ్చిరి
డెందము దేశప్రజల కిడిన దీమేయౌ (వి.ని.చ.101)

పై పద్యంలో దేశ సేవకోసం కొందరు ధనాన్ని, కొందరు సమయాన్ని, కొంతమంది తమ తనువుని అర్పించారు. కానీ నివేదిత తనను తానుగా ఈ దేశ సేవకు తన హృదయాన్నే అర్పించింది అని చెప్పడంలో నివేదిత భారత దేశ సేవకు ఆత్మ నివేదన చేసింది. పై పద్యానికి అనుకరణ పద్యంగా పోతన భాగవత అవతారికలోని పద్యంలో తెలుగు భాష విశిష్టతను గురించి చెప్తూ కొందరు తెలుగంటే ఇష్టపడతారు, కొందరు సంస్కృతం అంటే చెవికోసుకుంటారు, మరి కొందరు తెలుగు సంస్కృతాన్ని సమానంగా అభిమానిస్తారు. నేను నా గ్రంథాన్ని అందరూ ఆనందించి మెచ్చుకునే విధంగా రచన సాగిస్తాను అని చెప్పిన పద్యాన్ని సందర్భానుసారంగా పై పద్యానికి అనుకరణ పద్యంగా చెప్పడంలో కవి నేర్పు ఇక్కడ ప్రస్ఫుటంగా కనిపిస్తుంది.

కం. కొందరికి దెనుగు గుణమగు
గొందరికి సంస్కృతంబు గుణమగు రెండున్
గొందరికి గుణములకు నే
నందరి మెప్పింతు గృతుల నయ్యెయ్యెడలన్ (పో.భాగ.అవ.20)

## 3.2. అలంకారాలు

"సౌందర్యమలంకారః" (విమర్శ, కళాతత్త్వశాస్త్రాలు. పుట: 127) అని అలంకారిక నిర్వచనం. రసధ్వనుల్ని అలంకరిస్తాయి కాబట్టి అలంకారాలు అయినాయి. వివేక పునీత నివేదిత కావ్యంలో శబ్ద, అర్థ అలంకారాలు కనిపిస్తున్నాయి.

### 3.2.1. శబ్దాలంకారాలు

శబ్దాన్ని ఆశ్రయించుకుని విన్నవెంటనే చెవులకు ఇంపుగా ఉండి శ్రోతల్ని, పాఠకుల్ని ఆకట్టుకొనేవి శబ్దాలంకారాలు.

#### 3.2.1.1. లాటాను ప్రాస

అర్థభేదం లేక తాత్పర్య భేదము కలుగునట్లు ఒకపదం రెండుసార్లు ప్రయోగింపబడిన అది లాటానుప్రాస అలంకారం.

తే.గీ. ప్రత్యణువు నందు నెలకున్న ప్రభువు గూర్చి
ప్రకృతిగానమ్ము చేయు నా రాగములను
వినెడువారి భాగ్యమె భాగ్య మనరె బుధులు
దాని విని సముద్యమతీవు ధన్యవగుము (వి.ని.తృ.80)

పై పద్యంలో మూడవ పాదంలోని "వినెడు వారి భాగ్యమె భాగ్యమున" అను పాదములో భాగ్యమె భాగ్యమన అనే పదాలు అర్థం భేదం లేకుండా తాత్పర్య భేదముతో వెంట వెంటనే రావడం వలన ఇది లాటాను ప్రాసాలంకారం.

### 3.2.2. అర్థాలంకారాలు.

అర్థాన్ని ఆశ్రయించుకుని ఉండే అలంకారాలు అర్థాలంకారాలు.

### 3.2.2.1. స్వభావోక్తి అలంకారం

జాతి గుణాదులందున్న స్వభావాన్ని వర్ణించడం స్వభావోక్తి అలంకారం.

సీ. అవధానరచనా మహాశక్తి కల్పించు
జపమాల నొకకేల చక్కబట్టి
మధురమంజుల వచోమంజరుల వెలార్చు
కీరమ్ము నొకకేల గీలుకొల్పి
సద్యశః చంద్రికా సౌరభ్యమును జల్లు
కల్హార మొకకేల కలయబూని
విషయవిజ్ఞానమ్ము వివరింప జాలెడు
పుస్తక మొకకేల కుస్తరించి

తే.గీ. క్షీరనీరమ్ములను వేరుచేయగల్గు
హంసవాహన మెక్కి అత్యలఘుదీప్తి
వల్లకీతంత్రికలు మీటు వనజపాణి
వాణి అజురాణి నాయాత్మ వరలుగాత ! (వి.ని.అవ.3)

పైన పేర్కొన్న పద్యంలో కవి శారదాదేవి రూప లావణ్యాన్ని వర్ణిస్తూ ఆమెలో దాగి ఉన్న అద్యాత్మతత్వాన్ని అందులోని నిగూఢమైన విజ్ఞానాన్ని తెలియజేస్తున్నాడు. ఇందులో ఎత్తుగీతిగా చెప్పిన పద్యంలో "క్షీరనీరమ్ములను వేరుచేయగల్గు" అనే పద్య పాదంలో హంస ఏ విధంగానైతే పాలను, నీళ్ళను వేరు చేయగల్గుతుందో మానవుడు కూడా తనలో దాగిఉన్న మంచి, చెడు విభాగాలను వేరుచేసి అందులో పాలవంటి మంచి గుణాన్ని అలవర్చుకున్నప్పుడే మనిషి విజ్ఞానవంతుడు అవుతాడు అనే అంతరార్థాన్ని కవి ఈ పద్యం ద్వారా వివరిస్తూ పై పద్యంలో శారదాదేవి గుణగణాలను చెప్పడం వలన ఇది స్వభావోక్తి అలంకారం అయ్యింది.

### 3.2.2.2. రూపకాలంకారం

ఉపమాన ఉపమేయాలకు అభేదం చెప్పుట లేదా ఉపమేయమునందు ఉపమాన ధర్మమును ఆరోపించుట రూపకాలంకారం.

శా.	సీవీ సుబ్బన్న మద్గురున్ దలతు ప్రస్ఫీతాచ్ఛ వాగ్ధారకై
భావౌన్నత్యమునన్ వధానజలధిన్ భాసించు లక్ష్మీప్రియున్
ధీవైశద్యమునన్ ప్రభాకరుగతిన్ దీపించు విద్యానిధిన్
ప్రావీణ్యంబున శిష్యవత్సముల సంరక్షించు గోపాలకున్ (వి.ని.అవ.6)

పై పద్యంలో నాలుగు పాదాలలో వరుసగా మొదటి పాదంలో 'వాగ్ధారకై', రెండవ పాదంలో 'వధాన జలధి', మూడవ పాదంలో 'విద్యానిధి', నాల్గవ పాదంలో 'శిష్యవత్సము', మొదలగు వాటిలో ఉపమాన ఉపమేయాలకు అభేదము చెప్పుట వలన ఇది సంపూర్ణ రూపకాలంకారం అయింది.

ఆ.వె.	భారతీయమహిళ ఆరతిపల్లెము
పట్టి త్రిప్పినంత ప్రభలు నిండు
దేశ మనెడి దివ్యదేవాలయంబున
ననుచు తన తలంపు వినిచె ప్రజకు (వి.ని.చ.49)

పై పద్యములోని మూడవ పాదంలో 'దేశమనెడి దివ్యదేవాలయంబు' అను పద్య పాదంలో ఉపమాన ఉపమేయాలకు అభేదము చెప్పబడినది కావున ఇది రూపకాలంకారం.

### 3.2.2.3. అర్థాంతరన్యాసాలంకారం

సామాన్యాన్ని విశేషంచేతగాని, విశేషాన్ని సామాన్యం చేతకాని సమర్థిచి చెప్పడం అర్థాంతరన్యాసాలంకారం.

తే.గీ.	'ప్రబలవిశ్వాస మున్నచో వసుధ యెల్ల
నీదు పాదాల చెంతనే నిల్చు'నంటి
వైన సామర్థ్యమేదియు లేని నాకు
కేవలము నమ్మక మ్మెట్లు గెలుపు నిచ్చు (వి.ని.అవ.13)

పై రెండు పద్య పాదాలలో పేర్కొన్నవిధంగా **"ప్రబల విశ్వాసమున్నచో వసుధయెల్ల నీదు పాదాల చెంతనే నిల్చు"** ఇందులో ప్రబల విశ్వాసముంటే వసుధ నీ పాదాల చెంతకు వచ్చి నిల్చుంటుంది అని సామాన్యాన్ని విశేషం చేత చెప్పడం వలన ఇది అర్థాంతరన్యాసాలంకారం.

తే.గీ. పార్లమెంటు సభ్యులు గూడ పాలుగొను స
సేము క్లబ్ మెందు సాహిత్యసేవ నుండె
దాని కార్యదర్శిత్వము తనను వలచె
ప్రజ్ఞగలవారి జేరు నే పదవు లైన (వి.ని.ప్ర.44)

పై పద్యంలో నాలగవ పాదంలో "ప్రజ్ఞగలవారి జేరునే పదవులైన" అను వాక్యంలో సామాన్య వాక్యమైన ప్రజ్ఞను విశేషమైన వాక్యమైన పదవితో సమర్థించి చెప్పడం వలన ఇది అర్థాంతరన్యాసాలంకారం.

తే.గీ. చెలిమికాంద్ర ప్రోద్బలముతో సిద్ధమైరి
మనువు కోరి ముహూర్తము గొనెదు లోపె
మరొకతె నతడు పెండ్లాడె మమత నుడికి
పొలతులే ప్రేమలో ఓడిపోవుచుంద్రు (వి.ని.ప్ర.46)

పై పద్యంలోని నాలుగవ పాదంలో 'పొలతులే ప్రేమలో ఓడిపోవుచుంద్రు' వాక్యంతో పొలతులు అనే సామాన్య వాక్యాన్ని ప్రేమ అనే విశేష వాక్యంతో సమర్థించి చెప్పడం వలన ఇది అర్థాంతరన్యాసాలంకారం.

### 3.2.2.4. ఉపమాలంకారం

ఉపమాన ఉపమేయాలకు చక్కని పోలిక చెప్పినచో అది ఉపమాలంకారం.

తే.గీ. ఎల్లలే లేని ప్రేమ సంధిల్లజేసి
పిల్లలకు చందమామను పిలిచి జనని
ముద్ద తినిపించు విధమున మురిపెమార
బడిని గల బాలలకు విద్య బరపుచుండె (వి.ని.తృ.69)

పై పద్యంలో ఎల్లలే లేని ప్రేమ అను ఉపమేయం చందమామ అనే ఉపమానంతో పోల్చి చెప్పుట వలన ఇది ఉపమాలంకారం.

తే.గీ. భారతీయశక్తుల సమాహరమనగ
సృష్టికర్తనా నురు దయన్ చిందునొకట

తతభయంకరాగ్నిజ్వాలయుత యనంగ

వేరొకట లయహారిణీవిధము మసలు (వి.ని.తృ.101)

పై పద్యం చివరి రెండు పాదాలలోని భయంకారాగ్ని ఉపమేయం లయహారిణీ అనే ఉపమానంతో పోల్చి చెప్పుట వలన ఇది ఉపమాలంకారం.

## 3.3. నిఘంటు సహాయక పదాలు

వివేక పునీత నివేదిత కావ్యంలోని అవతారికలో నిఘంటు సహాయక పదాలు

(8) వ్యాహారము = చమత్కార భాషణం

(36) అధ్యేషణమతులు = తనకిష్టమైన కార్యములందు సత్కార పూర్వకముగా గురువులను పెద్దలను అనుసరించువారు.

ప్రథమాశ్వాసంలో పేర్కొనబడిన నిఘంటు సహాయక పదాలు.

(46) పొలతి = స్త్రీ

ద్వితీయాశ్వాసములో నిఘంటు సహాయక పదాలు

(17) వావాదు = సంభాషణ

(30) నెనరు = ప్రేమ

(33) వలమురి = శంఖం

(40) భీష్మ = తిరుగులేని

(46) నొగి = చక్కగా

(52) గవేషణ = అన్వేషణ

(53) శాక్యతపసి = బుద్ధుడు

(78) ఔదల = శిరస్సు

తృతీయాశ్వాసములోని నిఘంటు సహాయక పదాలు.

(5) గాడి = గురి

(9) ఆఖ్య = పేరు

(21) పరికల్పన = ఏర్పాటు

(25) క్షీరాశ్మము = పాలరాయి

(25) చాన = స్త్రీ

(49) అనద = దిక్కులేనిది

(61) ఉవిద = స్త్రీ

(63) కుస్తరించు = కుర్చు

(65) మనికి = ఇల్లు

(92) విత్తము = ధనం

(94) రుజ = వ్యాధి

(111) అశని = పిడుగు

చతుర్థాశ్వాసములోని నిఘంటు సహాయక పదాలు:

(6) మామక = నా

(18) దిస్సమొల = వస్త్రాలు లేని

(18) వీచోపు = విసనకర్ర

(22) విపర్యయము = అడ్డగించుట

(27) పార్శ్వము = వైపు

(45) ప్రేయము = ఇష్టము

(48) కతన = కారణం చేత

(64) అభినిష్క్రమణ = మరణం

(69) మురుగులు = చేతి కడియాలు

(70) నీరవము = నిశ్శబ్దం

(73) పొత్తిలి = ఒడి

(75) కోశము = ధనం

(78) గణ ప్రదక్షిణ = గుడి చుట్టూ తిరుగుట

(79) ఏటి కోళ్ళు = దండాలు

(86) ఎడతెరపి = విశ్రాంతి

(87) హారకము = తొలగించునది

(98) అధ్వము = మార్గము

## 3.4. ఛందస్సు

వివేక పునీత నివేదిత కావ్యంలో కింది ఛందోరీతులు కన్పిస్తున్నాయి.

### 3.4.1. సీసం

ఆరు ఇంద్రగణాలపై రెండు సూర్యగణాలు నాలుగు అంతకంటే ఎక్కువ పాదాలు కలది సీసం. సీస పద్యానికి తేటగీతి కాని ఆటవెలది కానీ చేరుస్తారు. సీసం వల్ల కవి వర్ణన వస్తువును విపులంగా చిత్రీకరించడానికి అవకాశం ఎక్కువ. తేటగీతిలో ప్రాస నియమం లేదు. యతి ప్రాసయతి ఉపయోగించవచ్చు తేటగీతిలో క్లిష్టత లేకుండా భావాన్ని వ్యక్తీకరించడానికి అనువైనది ఈ ఛందం.

వివేక పునీత నివేదిత కావ్యంలో వర్ణించిన పద్యాన్ని కింది సీస పద్యంలో చూడండి.

సీ. పాశ్చాత్యకళలపై వ్యామోహ ముండుట
భావ్యంబు గాదంచు పలికెనామె
భారతీయకళల భవితవ్య మూహించి
కలల నెన్నింటినో కనియెనామె
జాతీయకళలచే జాగృతి నొందిన
ధరణియే శక్తిమంత మనెనామె
మీలోని నైపుని మీరేల కనరని
గుండెకలచ వ్యథనుండు నామె

తే.గీ. మన అజంత ఎల్లోరాల మనెదునట్టి
శిల్పకళల నధ్యయనము చేయుడనుచు
నాటి మేటి శిల్పుల హృది నాటుకొనగా
ఎన్నియో ప్రబోధాలు విన్పించె నామె (వి.ని.చ.19)

పై సీస పద్యంలో కవి పాశ్చాత్య కళలపై ఉన్న వ్యామోహాన్ని నిరసిస్తూ, భారతీయ కళలలోని నైపుణ్యాన్ని భారతీయ ప్రాచీన సంస్కృతిలోని కళా వైభవాన్ని ఇందులో వివరిస్తున్నాడు. భారతదేశానికి అపూర్వమైన చరిత్ర ఉంది. జాతీయ కళలపై ఉన్న భవితవ్యాన్ని మరిచి ఇతర దేశాల కళలపై మక్కువ చూపడం మంచిది కాదని, మనలోని ప్రతిభను గుర్తించి ఆ దిశగా ముందుకు వెళితే

మన కళలకు అంతర్జాతీయ ఖ్యాతి కలుగుతుంది అనే విషయాన్ని కవి సీస పద్యంలో ప్రతి భారతీయుని హెచ్చరిస్తున్నాడు. ఇందులో ఎత్తుగీతిగా చెప్పిన పద్యంలో మన దేశంలోని అజంతా ఎల్లోరాల గుహలలోని శిల్పకళావైభవాన్ని అధ్యయనం చేసి తరవాతి తరాలకు మన కళలలోని గొప్పతనాన్ని చాటి చెప్పండి అనే సందేశాన్ని తెలియజేస్తున్నాడు.

### 3.4.2. ఆటవెలది

ఆటవెలది తెలుగు ఛందస్సులో ఒక జాతి పద్యం. ఇందులో మూడు సూర్యగణాలు రెండు ఇంద్రగణాలు ఉంటాయి. రెండు నాలుగు పాదాలలో వరుసగా ఐదు సూర్యగణాలు ఉంటాయి.

ఆ.వె. గుడిని చేరి యేటికోళ్లిడ తపియించు
భక్తు నడ్డుకొనుట భావ్యమగునె?
కులము మతము లనెడి కుంటిసాకులు చూపి
ధర్మరక్షణ కగు దారు లివియె ? (వి.ని.చ.79)

పై పద్యంలో కవి నివేదిత క్షేత్రపర్యటనలో భాగంగా కాళీ, బదరీ, శ్రీ నగర్ మొదలగు ప్రదేశాలను వీక్షిస్తున్నప్పుడు ఒక గుడిలో కులమతాల కుంటి సాకులు చూపించే భక్తులను దర్శనానికి అనుమతించలేదు. అప్పుడు నివేదిత భగవంతుడు కులమతాలకు అతీతుడు అని ఆయనను చేరుకోవడానికి ఈ అడ్డుగోడలు అవసరం లేదని అనంత చైతన్య మూర్తి అయిన భగవంతున్ని దర్శనానికి ఇటువంటి ఆంక్షలు పెట్టడం సరైన పద్ధతి కాదని హెచ్చరించింది. ధర్మ రక్షణ అంటే మానవునిలోనే పరమాత్మను వీక్షించడమే నిజమైన ధర్మ రక్షణ అని ఆటవెలది పద్యంలో అందంగా వివరించాడు.

### 3.4.3. కందం

తెలుగు పద్యాలలో అత్యంత అందమైన పద్యం కందం. ఇందులోని గణాలన్నీ నాలుగు మాత్రలు కావడం వలన, ఈ పద్యం నడక సులువుగా పట్టుబడుతుంది.

కం. తా సల్పు సత్యశోధన
దీసత్త్వ వివేకి చెంత దీరేడు నను వి
శ్వాసమ్ము దృఢ మగుటచే

నా సాత్త్వికుడే తన గురువని తలచె మదిన్ (వి.ని.ద్వి.68)

కందం రాసిన వాడే కవి పందిని కొట్టినవాడే బంటు అన్న మాట ఆశావాది విషయంలో ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. పై కంద పద్యంలో నివేదిత వివేకానందుని బోధనలు విని అధ్యాయం చేసి ఆయనను గురువుగా స్వీకరించిన సందర్భంలోని భావుకతను ఆవిష్కరించిన తీరు ప్రశంసనీయమైనది.

### 3.4.4. ఉత్పలమాల

ఉత్పలమాల పద్యం వృత్త పద్యం. ఇందులో నాలుగు పాదాలుంటాయి. యతి, ప్రాస, గణ నియమములతో పద్యం నడక ముందుకు సాగుతుంది.

ఉ. భారతగర్భరత్నము లపారము పొందక గోరి కొందరున్
భారతభూము లిచ్చు పలు పంటల లాభము గోరి కొందరున్
భారత సంస్కృతీ ప్రభవ పారము ముట్టగ గోరి కొందరున్
బారులుదీరి రందున శుభంకర మోక్షము గోరి రెందరో (వి.ని.చ.105)

ఆశావాది ప్రకాశరావు వివేక పునీత పద్య కావ్యంలో నాలుగువందల ముప్పైరెండు పద్యాలలో కేవలం పదకొండు మాత్రమే వృత్తాలు అందులో పేర్కొన్న ఉత్పలమాల పద్యాలు ఐదు మాత్రమే. ఆశ్చర్యం ఏమిటంటే ఆశావాది ఎంచుకున్న కావ్యేతి వృత్తం ప్రఖ్యాతం కనుక పాఠకులకు సులభంగా అర్థం కావాలనే సదుద్దేశంతో తన సహజ శైలికి భిన్నంగా అతి సరళ శైలిలో పద్యాలు రాశారు కానీ కావ్యంలో శబ్ద నాద వినోదబరితమైన పద్యాలు అక్కడక్కడా చెప్పడం వలన కావ్య నిర్మాణ ప్రయోజనానికి సార్ధకత చేకూరుతుంది. అందులో భాగంగానే పై ఉత్పలమాల పద్యంలో భారతదేశ విశిష్టతను రసరమ్యంగా చిత్రీకరించిన తీరు ప్రశంసనీయమైనది.

### 3.4.5. చంపకమాల

చంపకమాల పద్యం కూడా వృత్త పద్యమే. ఇందులో నాలుగు పాదాలతో నియమిత గణాలు ఉంటాయి. యతి, ప్రాస నియమం ఉంటుంది.

చం. ముదితలు సంఘసంస్కృతికి ముందుకు దూకిననాడె వెల్గు న
త్యుదిత మహోదయంబు, ప్రణయోర్మిక లెల్లెడ పొంగిపారు, నే

ర్పు దనరు శక్తియుక్తులను పూనుచు, నీచత నట్టె ద్రుంచుచున్
బెదరక సాగిపోవు టది విజ్ఞత దాన జయంబు గల్గెడిన్ (వి.ని.చ.109)

చంపకమాల అనగా చంపక పూల దండ అనే వ్యవహారం ఉంది. కవి పై పద్యంలో స్త్రీ అభ్యుదయాన్ని వర్ణించే సందర్భంలో ఈ వృత్త పద్యాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఇందులోని పదాలకు కవి కొత్త నడకను నేర్పుతున్నాడా అన్నట్లు పద విన్యాసం జరిగింది. ఇందులోని ప్రతి పదం కవిలోని అఖండ ప్రజ్ఞను ఆవిష్కరిస్తుంది. ఆధునిక యుగంలో పద్యానికి ఆయువు తీరిందనే కొంతమంది విమర్శకుల ప్రశ్నలకు సమాధానంగా ఆధునిక కథా వస్తువుని కేంద్రంగా చేసుకుని ప్రాచీన సాంప్రదాయానికి నిలువుటద్దంలా నిలిచినా పద్యాన్ని శిఖరస్థాయికి చేర్చాడు.

### 3.4.6. శార్దూలం

శార్దూలం కూడా వృత్త పద్యానికి చెందినది. ఇందులో నియమిత గణాలతో, యతి, ప్రాస నియమములతో పద్యము గాంభీర్యముగా ఉంటుంది.

శా. శ్రీ రమ్యంబగు దైవసృష్టి కనుచున్ స్మేరాస్య సందీప్తతన్
ధారాపాతముగా చెలంగు తలపుల్ దర్పంబునన్ పట్టుచున్
స్ఫారోదారకవిత్వ మల్లెడు కవివ్యాహారసంపత్తి తాన్
పారంపర్యవిభూతి నిచ్చి మునుపన్ ప్రార్థింతు శుద్ధుండనై (వి.ని.అవ.8.)

పైన పేర్కొన్న శార్దూల పద్యంలో కవి తనలో ధారాపాతముగా వచ్చె ఆలోచనలకు, కవిత శక్తికి, విజ్ఞానానికి కారణం తనకంటే ముందు రచనలు చేసిన ప్రాచీన, ఆధునిక కవుల రచనలు అధ్యయనం చేయడం వల్ల అందులోని అంశాలను అవగతం చేసుకోవడం వల్ల తన కాలానుగుణంగా తన కవిత్వ నిర్మాణంలో కొత్త శైలిలో చెప్పడం జరిగింది. అందులో భావాన్ని కవి శార్దూల పద్యంలో అర్థ గాంభీర్యంగా చెప్పడం కవి ప్రతిభా విశేషానికి తార్కాణంగా చెప్పవచ్చు.

### 3.4.7. మత్తేభం

మత్తేభం అనగా మదించిన ఏనుగు నడక అని అర్థం. పదానికి తగ్గట్టుగానే ఈ పద్యం నిగూఢమైన భావాన్ని వ్యక్తీకరించే విధంగా ఉంది. ఇది వృత్త పద్యం. ఇందులో నాలుగు పాదాలుంటాయి. యతి ప్రాస నియమాలతో, నియమిత అక్షరాలతో ఉంటుంది.

మ. నను మేల్పాదున బెట్టి దోహదములన్ గావించి నీర్వోసి పూ
చిన కన్గొంచు ప్రమోదమంది విమలాశీర్వాదముల్ గూర్చు ప్రా
జ్ఞునకున్ కోసి శరీర మిచ్చినను హెచ్చుంగాదు మత్పద్య గు
చ్ఛనికాయంబున రామకృష్ణ కవితాచార్యున్ ప్రశంసించెదన్ (వి.ని.అవ.5)

పై పద్యం ఆశావాది ప్రకాశరావు తన కవితా గురువైన నండూరి రామకృష్ణమాచార్యులను ను గూర్చి ప్రశంసిస్తూ చెప్పిన పద్యం ఇది గురుభక్తి పతాకగా నిలుస్తుంది. ఆశావాది మత్తేభ వృత్తంలో చేసిన పద విన్యాసం మత్తేభానికి ఘీంకారం కాకుండా మంజుస్వనాలందించిన వైనం. ఆశావాది ఏ వృత్తాన్నైనా ఇలాగే నడిపిస్తారు అనేదానికి నిదర్శనంగా చెప్పవచ్చు.

## 3.5. పద్య నిర్మాణ శైలి

సీ. సమయపాలనలోన సత్యభాషనయందు
ఎడమీని శ్రద్ధ పాటించు టరసి
అనితరభక్తిని అధ్యాపకులయందు
గొంకక శుద్ధమై గూర్చు టరసి
నాయకత్వపు లక్షణమ్ముల గొని యందు
సూతియౌ నొదుపుల జూపు టరసి
సమవయస్కులతోడి సాహచర్యమునందు
నిండుమనస్సుతో నిల్చు టరసి (వి.ని.ప్ర.18)

పై పద్యంలో కవి మార్గరెట్ విద్యాభ్యాస విధానాన్ని వర్ణించే సందర్భంలోనిది. ఇందులో సీస పద్యానికి ఉండవలసిన నడకతో పాటు 'అంత్య సమపద ప్రాస' మొక అలంకారంగా కనిపించడం కవి రచనా శైలికి అద్దం పడుతున్నది.

# అధ్యాయము – 4

# వివేకపునీత నివేదిత కావ్యం – సామాజికాంశాలు

సంఘజీవనంలో భాగస్వామి అయిన కవిగాని, రచయిత గానీ, సామాజిక ప్రయోజనాల కోసం సామజికస్పృహతో వ్రాసినప్పుడే ఆయా రచనలు గానీ, కవిత్వం గానీ సార్థకమవుతాయి, ప్రయోజనకారి అవుతాయి. కవి 'ద్రష్ట' కావాలి. తన చుట్టూ ఉన్న సంఘాన్ని, జనజీవనాన్ని నిశితంగా అన్ని కోణాలనుండి  నిరంతరం సూక్ష్మేక్షికతో పరిశీలిస్తూ ఉండాలి. "కావ్యం యశసేః అర్థకృతే శివేతరక్షతయే సద్యః పరనిర్వృతయే, కాంతాసమ్మిత తయోపదేశాయుజే" అని కావ్య ప్రయోజనాలను పేర్కొన్నారు. శివేతరక్షతి అనగా అమంగళ పరిహరమని అర్థం. అంటే సమాజానికి ఏదీ శ్రేయస్కరం కాదో దానిని సాహిత్యం చెప్పరాదని అలంకారికులు నిర్దేశించారు. 'విశ్వశ్రేయః కావ్యమ్' అన్నారు. సమస్త విశ్వంలోని సర్వమానవ హితాన్ని అభిలశించడంతో పాటు అందుకు మార్గనిర్దేశనం చేయడం కూడా కావ్య పరమార్థం.

మనిషి జీవితాన్ని అతని ఆలోచనా విధానాన్ని అతని చుట్టూ ఉన్న సంఘం, దాని పోకడలు ప్రభావితం చేస్తాయి. సంఘజీవి కావడం వల్ల అతడు సంఘంచే, సంఘజీవితంచే ప్రభావితుడు కావడం అనివార్యం. ఎదుగుతున్న కొద్ది తన కుటుంబసభ్యులు, చుట్టూ ఉన్న మనుష్యులు, సంఘవ్యవస్థ అతని ఆలోచనలను ఆక్రమించుకుని వాటిపై బలమైన ముద్రవేస్తాయి. అతనికొక దృక్పథాన్ని ఏర్పరుస్తాయి. కవులూ, రచయితలూ కూడా ఇందుకతీతంగా సాహిత్యసృష్టి చేయజాలరానవచ్చును, ఒకవేళ ఇతివృత్తం ఆత్మాశ్రయమైతే దాని ప్రయోజనం పరిమితం. వస్త్వాశ్రయమైతే సంఘ జీవితమంతా రచనల్లో అన్ని కోణాల్లో సమగ్రంగా ప్రతిబింబిస్తుంది. అయితే నిబద్ధుడైన కవి సాంఘిక సమస్యల చిత్రనతోనే సరిపెట్టుకోడు, పరిశ్కారాలనూ ప్రతిపాదిస్తాడు.(ఆశావాది కవితాంతరంగం – డా. యన్. శాంతమ్మ. పుట:45,46). ఈ అధ్యయనంలో ఆశావాది ప్రకాశరావు వివేకపునీత నివేదిత కావ్యంలోని సామాజికాంశాలను గురించి ప్రస్తావించడం జరిగింది.

## 4.1. తొలిదశలో నివేదిత ఇబ్బందులు

భారతదేశానికి వచ్చిన తొలి రోజుల్లో నివేదిత అనేక ఇబ్బందులను ఎదుర్కోవలసి వచ్చింది. ఇక్కడి భౌగోళిక పరిస్థితులు విదేశీ భౌగోళిక పరిస్థితులు వేరుకావడం చేత మొదట్లో ఇబ్బంది పడింది.

నివేదిత వచ్చిన కొత్తలోనే ఎన్నో మూఢవిశ్వాసాలు, కుల, మత జాడ్యాలతో మలినమైపోయిన తీరును చూసింది. దానికి తోడు ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడినా పట్టుదలతో నిలబడింది.

సీ. తెల్లవా రనినంత పెల్లు నసహ్యత
లత్యపోహలవెల్లి అలము టొకట
భౌగోలికమ్ముగా భరియింప లేనట్టి
వేడిమి తనువును పీల్చు టొకట
మూఢవిశ్వాసాల ముసుగుల దొంతరల్
ప్రగతినిరోధమై వరలు టొకట
కొదందరిన్ బలివెట్టి కుందుగూర్చెదునట్టి
కులతత్త్వజాడ్యాల కులుకు లొకట

తే.గీ. వసతుల కొరత ఆర్థికబాధ లొకట
ఇన్ని ప్రతికూలముల మధ్య నెంతొ నవసి
ఏటి కెదురీదు చందాన నేగుచుండె
పట్టుదలతో నివేదిత దిట్టకాన (వి.ని.తృ.14)

పైన పేర్కొన్న పద్యంలో కవి ఆనాటి సమాజంలోని మూఢవిశ్వాసాలను, కులమత వ్యవస్థలోని అసమానతలను ఇందులో వివరించారు. నివేదిత భారతదేశానికి వచ్చిన కొత్తలో ఇక్కడి వాతావరణానికి అలవాటు పడటానికి కొంత సమయం పట్టింది. ఆ కాలంనాటి ప్రజలలో మూఢవిశ్వాసాలు బలంగా నాటుకుని ఉన్నాయి. కవి పై సీస పద్యంలో చివరి పాదంలో "కులతత్త్వజాడ్యాల కులుకు లొకట" వాక్యంలో అప్పటి ప్రజలలోని కులమతాల కుళ్ళును గురించి వివరిస్తున్నారు. నివేదిత తను ఉండటానికి తగిన నివాసం లేక ఇబ్బంది పడుతూ ఆర్థికపరమైన ఇబ్బందులతో ప్రతికూల పరిస్థితుల మధ్య ఏటికెదురీదునట్లు ఉన్న పట్టుదలతో సమస్యలను ఎదుర్కొని నిలువగలిగింది.

## 4.2. నివేదిత విజయాలు

జీవితంలో ఏదీ కూడా తనంతతానుగా మన దగ్గరకు చేరదు. మనమే దానిని జయించి సాధించాలి. అది చిన్న పనినా లేక పెద్ద పనినా అనే ఆలోచనలను వదిలి అంకితభావంతో కృషి చేయాలనే సమాజహిత బాధ్యతను కవి నివేదిత ద్వారా పాఠకులకు తెలియజేస్తున్నాడు.

కం. ఏదియు తనంతతానుగా
నీ దరికిన్ రాదు కాన నీవే యటకున్
మోదముతో నేకి జయము
సాధింపు మనిన నిజగురుసత్యము జతగాన్ (వి.ని.తృ.97)

మనం చేసే పని చిన్నదా పెద్దా అనే ఆలోచనలు పక్కనపెట్టి అంకిత భావంతో శ్రమించినప్పుడే ఆ పరిస్థితులే మనలను గోపా వ్యక్తులుగా తీర్చిదిద్దుతాయి అన్న సత్యం ఇందులో నివేదిత ద్వారా కవి వ్యక్తం చేస్తున్నాడు.

## 4.3. దేశభక్తుల సేవలో నివేదిత

భారతదేశ సేవకు అంకితమై పనిచేసిన గోపాలేర్ మా అనారోగ్యంతో బాధపడుతుంటే నివేదిత దగ్గరుండి అనేక సేవలు చేసింది.

తే.గీ. చివరి రోజుల మంచాన చేరియుండు
రామకృష్ణహంసము భక్తురాంద్ర ముఖ్య,
వృద్ధయౌ అఘోరమణికి ప్రేమతోడ
స్వీయగృహమున పరిచర్య చేయుచుండె (వి.ని.చ.11)

గోపాలేర్ మా రామకృష్ణ పరమహంస శిష్యురాలు ఆమె తన జతలోని విరాగులతోకలిసి అక్కడి ప్రజల నివసించే ప్రాంతాలలో వీధులను శుభ్రంచేసి అందులోని విలువను వారికి అర్థమయ్యే విధంగా వివరించేది. తను రామకృష్ణ మఠంలో సేవచేయడమే కైలసమని నమ్మి ఎటువంటి భావాలకు లోనుకాకుండా కరుణతో అందరికి సేవచేసేది. చివరిరోజుల్లో మంచానపడి ఉన్న గోపాలేర్ మాకు ప్రేమతో తన గృహంలోనే ఆమెకు నివేదిత అనేక సేవలు చేసింది. అనారోగ్యంతో చనిపోయిన గోపాలేర్ మా కు నివేదిత హిందూ సంప్రదాయానుసారంగా అంత్యక్రియలు

జరిపించింది. ఇందులో నివేదిత చేసిన సేవను చూస్తే మహాకవి గురజాడ అప్పారావు దేశభక్తి గేయంలో చెప్పిన మాటలు గుర్తుకు వస్తున్నాయి. స్వంత లాభం కొంత మానుకు, పొరుగువాడికి తోడుపడవోయ్! అనే మాటలోని విశ్వ మానవతా వాదాన్ని కవి నివేదిత ద్వారా నేటి సమాజాన్ని జాగృతి చేస్తున్నాడనిపిస్తుంది.

తే.గీ. బోసు విజ్ఞానరచనలు పూన్చుటందు
అతని పరిశోధనాలయ మతుకుటందు
మిగుల శ్రద్ధ నివేదిత మేళవించి
బోసు జంటకు విశ్వాసపూర్ణయయ్యె (వి.ని.చ.13)

జగదీశ్ చంద్రబోస్ చేసే విజ్ఞాన పరిశోధనలకు తనవంతు సహకారం అందించింది. నివేదిత బోస్ కు తన పరిశోధన పట్ల శ్రద్ధను కల్పించి అందులో తనకు విశ్వాసాన్ని కలిగించేది. బోస్ లోని ప్రజ్ఞను గుర్తించి ఆ దిశగా ఆయనను ప్రోత్సహించేది. ఇతరులు అతనిలోని శక్తిని గుర్తించక అవమానిస్తుంటే వాటిని పట్టించుకోకుండా ముందుకు వెళ్ళినప్పుడే మనం అనుకున్న ధ్యేయాన్ని సాధించగలం అన్న ఆత్మవిశ్వాసాన్ని కలిగించేది.

## 4.4. రవీంద్రనాథ్ ఠాగూర్ సన్నిది

చం. అతడు రవీంద్రనాథకవి ఆద్యరసజ్ఞుడు వేషభాషలన్
స్తుతియుత కంఠనాదు, దురు సూనృతవర్తనుడా, నివేదితా
సతి ఘన దేశభక్తిని సంచిత హైందవబద్ధ బుద్ధికిన్
మతి పరితోషమందినతమస్తకు డౌచు ప్రశంస సల్పెడిన్ (వి.ని.చ.16)

రవీంద్రనాథ్ ఠాగూర్ రసజ్ఞుడైన కవి. ఆయన వేషధారణ, భాషాసౌందర్య నిర్మాణ ప్రయోగం సహజ సుందరంగా ఉంటుంది. ప్రతి మాట స్తుతిహితంగా మాట్లాడే నేర్పుగలవాడు. అటువంటి రవీంద్రుడు నివేదితలోని దేశభక్తిని, దేశంకోసం ఆమె పడుతున్న ఆరాటాన్ని, స్త్రీ అభ్యున్నతి కోసం పాఠశాలను స్థాపించి వారికి వృత్తి విద్యలో భాగంగా కుట్లు అల్లికలు నేర్పించి వారి జీవితాన్ని అభ్యున్నతి వైపు నడిపించిన నివేదితలోని త్యాగశీలగుణాన్ని గమనించాడు. వేదాలలోను, ఉపనిషత్తులలోను, ప్రాచీన సామాజిక సాంప్రదాయాలలోను సంచితమైన శక్తినంతా ఆమెలో

వీక్షించాడు. హైందవ ధర్మం అంటే నివేదితకు ఎనలేని గౌరవం. భారతీయ మౌలిక ఏకాత్మత పరిజ్ఞానం అపారమైనదని ఆమెలోని సత్యదృష్టిని రవీంద్రుడు ప్రశంసించాడు.

### 4.5. స్త్రీ పురుష సమైక్యతా సందేశం

నివేదిత జాతీయ సమైక్యతలోని మేలిమిని గుర్తుచేస్తూ, స్త్రీ పురుషులు భేదభావం లేకుండా మెలగండి అని ప్రభోదించింది.

తే.గీ. స్త్రీలు పురుషులు వేర్వేరు తెగలు కారు
ఒకరు లేనిదే మరియొక రుండబోరు
తత్త్వ మొక్కటె పార్శ్వాల దరుల వేరు
అర్ధనారీశ్వరత్వమ్ము కర్థ మిదియె (వి.ని.చ.27)

స్త్రీ, పురుషులు ఇద్దరూ పోటీ పడుతూ ఉండకుండా ఇద్దరూ ఒకరికొకరు తోడుగా జీవించి, శాంతి ప్రేమలతో ఉండాలని అదే నిజమైన విలువ అని నివేదిత పాత్ర ద్వారా ఆశావాది స్త్రీ పురుష సమైక్యతా సందేశాన్ని క్రింది పద్యాలలో విశదపరుస్తున్నారు.

### 4.6. భారతీయతా వినిర్మాణ కాంక్ష

భారతీయత వినిర్మాణ కాంక్షయై శ్వేతజాతిపై ఆధారపడటం మానండి అని జాతీయ భావాలు గల సంఘాలతో నివేదిత చేయి కలిపి ముందుకుసాగింది.

తే.గీ. శ్వేతజాతిపై యెన్నాళ్ళు సిగ్గుమాలి
భారతీయులు ఆధారపడుచు నుందు
రన్నినాళ్ళు ప్రగతిశూన్య మనుచు దెలిపి
జాతిని రగుల్పజేసెడి నీతిపట్టె (వి.ని.చ.32)

భారతజాతి పునర్నిర్మాణమే తను చేయవలసిన కార్యమని నివేదిత అంటూ ఉండేది. స్వామీజీ మహాసమాధి పొందాక, అయన ఆలోచనలను అనుసరిస్తూ, దేశభక్తిని భారతీయుల హృదయాలలో జాగృతం చేయాలన్నది ప్రథమ కర్తవ్యంగా భావించేది. దేశానికి కావాల్సిన దృఢమైన శరీరం, ధృడమైన మనస్సు కలిగిన వీరులని వక్కానించింది. పరాయి పాలకుల అడుగులకు మడుగులొత్తే

చదువులు తోటి భారతీయులను గాయపరుస్తాయని చెప్పింది. దీరోదాత్తమైన దేశభక్తులు మాత్రమే జాతి సౌభాగ్యాన్ని రక్షించగలరని ఉద్బోధించింది.

తే.గీ. గాంధీజీ సరోజినిదేవి సింధుమతుల
బిపినుచంద్రపాల్ గోఖలే వినుతమతుల
ఆ రవీంద్రారవిందాది ఆద్యమతుల
శ్రీ సురేంద్రనాథబెనర్జి స్నిగ్ధయశుల
సంఘగత రాజకీయ దేశహితచర్చ
మునిగితేలుచునుండె సంజనిత నిష్ఠ (వి.ని.చ.40)

నివేదిత భారతీయ వినిర్మాణ కాంక్ష కోసం రామకృష్ణ మిషన్ కు రాజీనామ చేసి గాంధీ, గోఖలే, అరవింద్ ఘోష్ మొదలైన నాయకులతో దేశహిత చర్చల్లో పాల్గొంటూ వారితో పాటు ముందుకు సాగేది. బ్రిటీషు ప్రభుత్వం వికృతమైన చర్యలను గూర్చి నివేదిత బ్రిటను పత్రికలలో రాసేది. భారతీయుల గురించి అనేక గ్రంథాలలో వివరించింది. అదే సమయంలో బెంగాల్ ఉద్యమం జరుగుతుంది. ఆ ఉద్యమానికి నివేదిక చేయూతగా నిలిచింది.

ఆ.వె స్వామి కలలుకన్న భారతదేశంబు
రూపుదిద్దుకొనగ రేపు మాపు
శ్రమల కోర్చుకొనుచు స్పష్టరూపం బీయ
కార్యశీల యయ్యె శౌర్యదీప్తి (వి.ని.చ.50)

నివేదిత స్వామి కలలు గన్న భారతదేశం కోసం శ్రమలు జరుపుకుంటూ కార్యశీలతను సాధించే శౌర్య దీప్తిగా రూపుదిద్దుకుంది. నివేదిత విద్యావ్యవస్థలో, సాహిత్యంలో, విజ్ఞాన శాస్త్రాలలో విప్లవాత్మకమైన మార్పులకోసం, జానపద కళల జాతీయ చైతన్య ముద్రలు పాతుకుని భావి భారతదేశ సౌభాగ్యం కోసం వాడ వాడలా ప్రసంగాలు చేసేది.

## 4.7. జాతీయ స్వాతంత్రోద్యమం

నివేదిత భారత స్వాతంత్రోద్యమంలో పాల్గొని దేశంకోసం అనేక రచనలు చేసింది. పత్రికలలో వ్యాసాలు రాసింది. ఆమె రాసిన ప్రతి శబ్దము ఆమెలోని కొత్త కళలను వ్యక్తీకరిస్తున్నాయి.

వివేకానందుని పిలుపుమేర నివేదిత భారతదేశానికి వచ్చి, ఎంతో ఆనందంతో దేశసేవకు అంకితమైంది.

కం. భారతదేశాహ్వానము
వారక మన్నించి యిందు పాదము మోపెన్
భారత సంతానంబై
భారత సమ్మోహనశక్తి పంచెన్ దిశలన్ (వి.ని.చ.54)

బెంగాల్ వరదల కారణంగా అక్కడి ప్రజలు ఇబ్బంది పడుతున్న సమయంలో నివేదిత వారికి అండదండగా నిలిచి, గంగా నది ప్రవాహంలో చిక్కుకుపోయిన ఎంతోమంది ప్రజలను అవతలి గట్టుకు చేర్చింది.

కం. బెంగాలు వరదలందున
కంగారైనట్టి ప్రజల కడగండ్లన్ వే
గంగా మాన్చెన్ సాయపు
లంగరు నెత్తి తుదిగట్టులన్ చేర్చె కృపన్ (వి.ని.చ.56)

దేశ ప్రజలందరి పట్ల సోదరసోదరి సమానమైన భావంతో ఉండి, వారి సాంఘిక సంక్షేమానికి నిత్యం కృషి చేసేది. ఎవరైనా విజ్ఞానవేత్తలు తనకోసం వస్తే వారికి అనేక వైజ్ఞానిక విషయాలను, రాజనీతిజ్ఞులు ఎవరైనా వస్తే వారి సందేహాల నివృత్తి చేసేది. చిత్రకారులు, కవులు మొదలైన వారు వచ్చినప్పుడు తనకు తెలిసిన ఎన్నో విషయాలను వారితో పంచుకునేది. ఇందులో ఆశావాది ప్రకాశరావు నివేదితకు సమాజం పట్ల, దేశం పట్ల వైజ్ఞానిక విషయాల పట్ల తనకున్న గౌరవాన్ని, తనలోని విజ్ఞాన భాండాగారాన్ని, నిస్వార్థపరతత్వాన్ని పాఠకులకు పరిచయం చేస్తున్నారు

సీ. ఎదుటున్న జీవుల నెరిగిన చాలును
దేశీయబాధ్యత తెలిసినట్లె
మాతృభూమ్యర్చన మానక యుండిన
సకలసురల పూజ సలిపినట్లె
కలనైన స్వేచ్ఛనే పలవరించుచు నున్న

స్వాతంత్ర్యసాధన సాగినట్లె
నైతికతను మేధ నతికించి నిల్పిన
నారోగ్యభావన నతికినట్లె

తీ.గీ. అనుచు నాటి ఉద్యమకారు లందుకొనక
డచ్ రిపబ్లిక్ చరిత్రజాడలను దెల్ప
విశద మొనరించె ఐరిషువిప్లవాంశ
అమెరికా నీగ్రొపోరాట మారాయ జెప్పె (వి.ని.చ.60)

దేశం మీద ప్రేమ, సాటి జీవులపై దయ, స్వాతంత్ర్య అభిలాష ఎప్పటికి ఉండవలసిన లక్షణాలను ఆశావాది ప్రకాశరావు ఈ క్రింది పద్యంలో చెప్పిన తీరు ఆయన కవితా వైభవానికి నిదర్శనంగా నిలిచింది. సోదరి నివేదిత భారతదేశ అభ్యున్నతికి అంకితభావంతో చేసిన సేవను, భారతీయుల పట్ల ఆమెకున్న గౌరవాన్ని, సహృదయతను ఆశావాది ప్రకాశరావు ఇందులో చక్కగా వివరించారు.

ఉ. భారతగర్భరత్నము లపారము పొందక గోరి కొందరున్
భారతభూము లిచ్చు పలు పంటల లాభము గోరి కొందరున్
భారత సంస్కృతీ ప్రభవ పారము ముట్టగ గోరి కొందరున్
బారులుదీరి రందున శుభంకర మోక్షము గోరి రెందరో. (వి.ని.చ.105)

భారతదేశంలోని సంపదకోసం కొందరు, ఇక్కడ పంటల లాభాన్ని ఆశించి, భారతీయ సంస్కృతిని మెచ్చి, ఇలా ఎందరో వారి వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఇక్కడకు వచ్చారు. కాని తన జీవితాన్ని అంకితం చేసి భారతదేశ అభివృద్ధికి తాను భాగస్వామిగా నిలబడిన గొప్ప మానవతా మూర్తి సోదరి నివేదిత.

# I. ముగింపు

వివేక పునీత నివేదిత కావ్యం పరంగా **"ఆశావాది ప్రకాశరావు – వివేక పునీత నివేదిత సాహిత్య అనుశీలన"** అనే పరిశోధనలోని ప్రధాన అంశాలను క్రింద వివరించాను.

**మొదటి అధ్యాయం: ఆశావాది ప్రకాశరావు జీవిత చిత్రణ**

ఈ అధ్యాయంలో ఆశావాది ప్రకాశరావు జీవిత విశేషాలు, అంకితం పొందిన గ్రంథాల గురించి. ఆయన రచనలు, పొందిన సన్మానాలు, బిరుదులు మొదలగు అనేక ప్రధాన అంశాలను ఈ అధ్యాయంలో పేర్కొన్నాడు.

**రెండవ అధ్యాయం: వివేక పునీత నివేదిత ఇతివృత్తం**

ఈ అధ్యాయంలోని కృతిప్రదానంలో ఆశావాది ప్రకాశరావు పద్యకావ్యం వివేక పునీత నివేదితను గౌతరాజు హనుమంతరావుకి అంకితమిచ్చారు. అంతేకాకుండా అవతారికలో తనకిష్టమైన దైవ ప్రార్థనలో విష్ణుమూర్తి, శారదా దేవిని గురించి, తన కవితా గురువులైన నందూరి రామకృష్ణమాచార్యులు, అవధాన గురువు సి.వి. సుబ్బన్న శతావధానిని ప్రశంసిస్తూ చెప్పిన పద్యాలు ఉన్నాయి. వివేక పునీత నివేదిత పద్యకావ్యంలో కవి తన రచనకు ఎన్నుకున్న ఒక విదేశీ మహిళైన మార్గరెట్ భారతదేశంలోని వనితలకు ఆదర్శ మహిళగా నిలిచి, ఇక్కడి స్త్రీల కోసం పాఠశాలను ఏర్పాటు చేయడం, వివేకానందుని అంతిమ దశ, భారత స్వాతంత్ర్యం కోసం పోరాడటం, నివేదిత చివరి దశ మొదలైన అనేక అంశాలు ఈ అధ్యాయంలో చర్చించడం జరిగింది.

**మూడవ అధ్యాయం: వివేక పునీత నివేదిత కావ్యం — సాహిత్యాంశాలు**

ఈ అధ్యాయంలో వివేక పునీత నివేదిత కావ్యం సాహిత్యంలో భాగంగా ఇందులోని పద్యాల నిర్వచనాలను, ఆశావాది ప్రకాశరావు వివిధ కవులను అనుకరించి రాసిన పద్యాలు, అలంకారాలలో శబ్ద, అర్థాలంకారాలను, నిఘంటు సహాయక పదాలను, ఛందస్సులో ఉత్పల, చంపక, శార్దూల, మత్తేభ వృత్త పద్యాలు, ఆటవెలది, తేటగీతి, సీసం ఉపజాతి పద్యాలు, కందము అనే జాతి పద్యాలతో ఉన్న అంశాలు ఇందులో పేర్కొనబడ్డాయి.

**నాలుగవ అధ్యాయం: వివేక పునీత నివేదిత కావ్యం – సామాజికాంశాలు.**

ఈ అధ్యాయంలో సామాజికాంశాలలో భాగంగా భారతదేశంలో సంస్కృతి పరిరక్షణ, భారతీయ వినిర్మాణకాంక్ష, భారతస్వాతంత్రోద్యమం కోసం నివేదిత చేసిన సేవ, సాంఘిక, సాంస్కృతిక కార్యక్రమాలను గురించి వివరిస్తూ చెప్పాను.

ఆశావాది ప్రకాశరావు వివేక పునీత నివేదిత పద్య కావ్యంలో మొత్తం 432 పద్యాలు రాశారు. ఇందులో వృత్త పద్యాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వకుండా తేటగీతి, ఆటవెలది, కందం, సీసం మొదలైన పద్యాలతో సరళ సుందరంగా రాయడం జరిగింది. ఇందులో ఎక్కువ వర్ణనల మీద కానీ, అలంకారప్రయోగం మీద గానీ దృష్టి సారించకుండా నిలకడగా కథాగమనం సాగించడం ఆశావాది ప్రతిభకు నిదర్శనంగా చెప్పవచ్చు.

## II. ఉపయుక్త గ్రంథసూచి


1. అనిల్ కుమార్, బోలుగద్దె. (సంపా). **ఆశావాది వాఙ్మయసూచిక**. అమడగుంట్ల: శ్రీ లలితాంబిక ప్రచురణ, 2017.
2. ఏకంబరాచార్యులు, రాపాక. (సంపా). **హిరణ్మయి**. హైదరాబాదు: శ్రీ మురళీకృష్ణ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్, 2019.
3. కృష్ణమూర్తి, భద్రిరాజు. (సంపా). **తెలుగుభాషా చరిత్ర**. హైదరాబాదు: పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ, 2006.
4. కోటేశ్వరరావు, తుమ్మపూడి. **ఆముక్తమాల్యద సౌందర్యలహరి వ్యాఖ్యానం**. హైదరాబాదు: మలయకూట పబ్లికేషన్స్, 2001.
5. జయప్రకాష్, ఎస్. **పరిశోధన విధానం**. హైదరాబాదు: శ్రీ కళాంజలీ గ్రాఫిక్స్, 2003.
6. నటరాజన్, అమిరపు. చిరంజీవి, చందలూరి.(అను). **సోదరి నివేదిత**. గుంటూరు: రామకృష్ణ శారదామిషన్, 2016.
7. నాగయ్య, జి. **తెలుగు కావ్యావతారికలు**. మద్రాసు: ఫ్రీడమ్ ప్రెస్, 1968.
8. పాపయ్యశాస్త్రి, జంధ్యాల. (ప్ర.సం.పా). **పోతన భాగవతము**. తిరుపతి: తిరుమల తిరుపతి దేవస్థానములు, 2010.
9. ప్రకాశరావు, ఆశావాది. **తెలుగు పద్యకవితా ప్రస్థానం**. హైదరాబాదు: నాలుగవ తెలుగు మహాసభల ప్రచురణ, 2012.
10. రామచంద్రుడు, మంకాల. **ఆశావాది ప్రకాశరావు సాహిత్యానుశీలనం**. షాద్ నగర్: శ్రీ కళామంజరి ప్రచురణలు, 2008.
11. రాజశేఖరరావు, బేతపూడి. **లలితాసందర్భము**. అమడగుంట్ల: శ్రీలలితాంబిక ప్రచురణలు, 2013.
12. రంగాస్వామి గౌడ్, ఆర్. (సంపా). **ఆశావాది గ్రంథావలోకనం**. కర్నూలు: సుగుణాలయ ప్రచురణలు, 2008.
13. రెడ్డి, జి.ఎన్. **తెలుగు పర్యాయపద నిఘంటువు**. హైదరాబాదు: విశాలాంధ్ర ప్రచురణలు, 2002.

14. వెంకటేశ్వర్లు, వీపూరి. **డా. ఆశావాది రామకథాకలశము పదప్రయోగ కౌశలము**. పెనుకొండ: ఆశావాది సాహితీ కుటుంబము, 2019.

15. శాంతమ్మ, నూకల. **ఆశావాది కవితాంతరంగం**. కర్నూలు: జిల్లా రచయితల సంఘము, 2008.

16. శ్రీరామ చంద్రుడు, పుల్లెల. 1999. **అలంకార శాస్త్రం – ఆధునిక సాహిత్యం**. హైదరాబాదు: సంస్కృత భాషా ప్రచార సమితి ప్రచురణలు, 1999.

17. శేషాచలం, **రాష్ట్రసేవిక సోదరి నివేదిత**. హైదరాబాదు: నవయుగ భారతి ప్రచురణలు, 2017.

18. సత్యనారాయణశెట్టి, పోలెపల్లి. **లోకలీలావలోకనం**. పెనుకొండ: ఆశావాది సాహితీ కుటుంబము, 2016.

19. సత్యనారాయణ, మల్లాది. **రుక్మిణీ కళ్యాణం**. రాజమండ్రి: గొల్లపూడి వీరాస్వామి సన్ ఆధ్యాత్మిక గ్రంథ ప్రచురణలు, 1926.

20. సీతారామాచార్యులు, బహుజనపల్లి. **శబ్దరత్నాకరం**. విజయవాడ: శ్రీ వేంకటేశ్వర బుక్ డిపో, 2012.

21. సుప్రసన్నాచార్య, కోవెల. **తెలుగు ఛందఃపదకోశము.** హైదరాబాదు: తెలుగు అకాడమి, 2012.

22. సుబ్బరాయ, మహాకాళి. **శబ్దార్థ చంద్రిక.** చెన్నపురి: వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, 1942.

23. సుబ్రహ్మణ్యం, పి.యస్. **ఆధునిక భాషాశాస్త్ర సిద్ధంతాలు**. హైదరాబాదు : పొట్టి శ్రీ రాములు తెలుగు యూనివర్సిటి, 2004.

24. సూర్యనారాయణ శాస్త్రి, సన్నిధానం. **కావ్యాలంకార సంగ్రహం**, హైదరాబాదు: ఎమెస్కో బుక్స్, 2013.

25. హుస్సేన్ సాహెబ్, పింజర. (సంపా). **ప్రకాశదీపనం**. పెనుకొండ: ఆశావాది సాహితీ కుటుంబం, 2017.


# III. అనుబంధం1




2012 లో ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక మండలి వారి "కళారత్న(హంస)2011" పురస్కారాన్ని ముఖ్యమంత్రి శ్రీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, పర్యాటక సాంస్కృతిక శాఖామాత్యులు శ్రీ వట్టి వసంత కుమార్ ల చే స్వీకరిస్తున్న ఆశావాది ప్రకాశరావు.



2013 లో జాషువా 118వ  జయంతి సందర్భంగా తెలుగు అకాడమి అనుబంధ సంస్థ, పద్మభూషణ్ డా. గుఱ్ఱం జాషువా పరిశోధనా పీఠం నుండి జాషువా పద్య కవితా పురస్కారం (లక్ష రూపాయల నగదు) ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి దామోదర రాజనరసింహ గారిచే పొందుతున్న ఆశావాది ప్రకాశరావు.



స్వర్ణ సాహితీ సమితి
సింగరాయకొండ - ప్రకాశం జిల్లా

స్వర్గీయ శ్రీ స్వర్ణ నరసింహం - శ్రీమతి సుబ్బమ్మ గార్ల స్మారక
**ఉత్తమ కావ్యరచనా పురస్కార సభ**

తేది. 27-12-2020, ఆదివారం
సమయం : ఉదయం గం॥ 10:00 ల నుండి
స్థలం: A.R.C. & G.V.R. ప్రభుత్వ జూనియర్ కళాశాల, సింగరాయకొండ.

సభా కార్యక్రమ వివరాలు

సభాధ్యక్షులు : డా॥ స్వర్ణ వెంకటేశ్వరరావు గారు
వ్యవస్థాపకులు, స్వర్ణసాహితీ సమితి, సింగరాయకొండ.

ప్రధాన వక్తలు : సరస్వతీపుత్ర, పంచ సహస్రావధాన స్థాపనాచార్య మరియు మాజీ డైరక్టర్ టి.టి.డి. అన్నమాచార్య ప్రాజెక్టు, తిరుమల.
డా॥ మేడసాని మోహన్ గారు, తిరుపతి.

అతిథులు & న్యాయనిర్ణేతలు : కళారత్న డా॥ భూసురపల్లి వేంకటేశ్వర్లు గారు,
ప్రముఖ కవి, సాహితీవేత్త, గుంటూరు.
డా॥ నాగభైరవ ఆదినారాయణ గారు,
అధ్యక్షులు నాగభైరవ సాహిత్య పీఠం మరియు సాహితీ విమర్శకులు, ఒంగోలు.
డా॥ గుడ్లూరు వేంకటేశ్వరరావు గారు,
ప్రముఖ పద్యకవి, కందుకూరు.

సభా పరిచయం : శ్రీ తన్నీరు బాలాజీ గారు,
మహతీ సేవాసంస్థ, కందుకూరు.

పద్య కావ్యరచనా పురస్కార గ్రహీతలు

ఉత్తమ పద్యకావ్యం "వివేక పునీత నివేదిత"
రచన : అవధాన స్రవంతి, కళారత్న డా॥ ఆశావాది ప్రకాశరావు గారు,
పెనుగొండ, అనంతపురం జిల్లా.
(రూ. 10,116/- లు నగదు మరియు జ్ఞాపిక, ఘనసత్కారము)
ప్రత్యేక బహుమతి పొందిన పద్య కావ్యం (రూ. 5,116/- నగదు, జ్ఞాపిక, ఘనసత్కారము)
"శ్రీ కృష్ణదేవరాయ విజయ ప్రబంధం" (ద్వితీయ భాగం)
రచన : సాహితీ వాచస్పతి, ఉపన్యాసచతురానన
మాన్య శ్రీ మొవ్వ వృషాద్రిపతి, రేపల్లె, గుంటూరు జిల్లా.

ప్రోత్సాహక బహుమతులు

(రూ. 1,116/- చొప్పున నగదు మరియు సన్మానము)

1. "పృథ్వీ రాజీయము" శ్రీ కలువకొలను సూర్యనారయణ, గుంటూరు
2. "జీవనయాత్ర" శ్రీహరి వేంకటసత్యనారయణ మూర్తి, నందిగామ, కృష్ణాజిల్లా.
3. "సూక్తి సుధ" శ్రీ గుండ్ల రాజు, సిద్ది పేట, తెలంగాణ.
4. "మహాత్మా మరలిరమ్ము" డా॥ తొగుట సురేష్ బాబు గారు, డోన్, కర్నూలు జిల్లా.

వందన సమర్పణ :
శ్రీ స్వర్ణ సుబ్బారావు
ఉపాధ్యాయుడు, వంటవనం.

"అందరూ ఆహ్వానితులే"

విందు : మధ్యాహ్నం గం॥ 12:00 లకు

: ఆహ్వానించువారు :
డా॥ స్వర్ణ వెంకటేశ్వరరావు
స్వర్ణ సాహితీసమితి.
సింగరాయకొండ, ప్రకాశం జిల్లా. చరవాణి : 9705168974

ఆశావాది వివేక పునీత నివేదిత పద్యకావ్యానికి స్వర్ణ సాహితీ సంస్థచే ఉత్తమ పద్య కావ్య పురస్కారం (27-12-2020)



9.11.2021. ఢిల్లీలో రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ చేతుల మీదుగా పద్మశ్రీ అందుకుంటున్న ఆశావాది ప్రకాశరావు.

# IV. అనుబంధం 2




దేశీయమైన విలువలతో రచనలు రావాలి!

గాయపడ్డ జాతికి మందు

22 | జాగృతి | 08 ఫిబ్రవరి, 2021

08 ఫిబ్రవరి, 2021 | జాగృతి | 23



ముఖాముఖీ

నా రచనలకు ఉన్నదని తెలిసింది, చాలా సంతోషం అన్నాను. పొరపాటున కూడా వేరే అభిప్రాయాలతో వచ్చిన రచనలు చూడరాదన్న మనస్తత్వం పెరిగింది. తమ రచనలకే ప్రాచుర్యం ఉండాలనీ, అవే అందరి నోళ్లలోను ఉండాలనీ కోరుకునే మనస్తత్వం ఎక్కువయింది.

**ఇప్పటికీ మీరు పద్యకవిగా ఉన్నారు. ఇంకా కొందరు కవులు పద్య కవిత్వం రాస్తున్నారు. వచన కవిత్వంతో చెప్పలేనిది పద్యంతో చెప్పగలమా?**

పద్యం మనదైన ప్రక్రియ. పద్యంతో కలిగే ప్రయోజనం తక్కువదేమీ కాదు. పద్యాలు పిల్లలకు బాగా వల్లించాలి. పద్యం ధారణతో ముడిపడి

గాయపడ్డ జాతికి మందు...

*'జపము గాయత్రితోడనే సాగునిచట*
*కలుషముల్ గంగ గ్రోలగ తొలగునిచట*
*తలపు గోమాత సేవలో వెలగునిచట*
*చదువు గీతాధ్యయనమున నొదవునిచట.'* అని రాశారాయన.

అంతేకాదు, తన కల్పనలోని భారతమాతను వివేకానందుని దృష్టికోణం నుంచి ఆశావాది ఈ విధంగా దర్శించారు. ఇది కూడా ఎంతో రమణీయంగా ఉంది.

*'సర్వమత సామరస్యము చాటు తల్లి*
*భిన్నతల నేకతను గూర్చుచున్న సాధ్వి*
*యవనికే శీర్షమాణిక్యమైన ధాత్రి*
*ఉన్నదాన తృప్తిగను నలవన్న సురభి.'*

భారతమాత సేవలో తాను సైతం తరించేందుకు మీ కార్యకర్తలగణంలో చేర్చుకోమంటూ మార్గరెట్ వేడుకోలుకు చాలాకాలం తర్వాత అనుమతి లభించింది. ఆమె భారతదేశం చేరింది. ఆ సమయంలో రామకృష్ణ పరమహంస సతీమణి శారదా

– జాగృతి డెస్క్

24 | జాగృతి | 08 ఫిబ్రవరి, 2021

08-02-2021 జాగృతి వారపత్రిక లో ఆశావాది ప్రకాశరావు పై వచ్చిన వ్యాసం.